ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 145 పేజీలు: 8+16 వెల: 6.50

ఢిల్లీ హైకోర్టు స్టేపై సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్ 5లో

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై సర్కార్ ఫోకస్ 7లో

# రంగంలోకి సిబిఐ



## నీట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు, బీహార్ కేంద్రంపైనే నిఘా

## లీకేజితో పాటు గ్రేస్ మార్కులపైనా విచారణ

## 15 మందిని అరెస్టుచేసిన బీహార్ పోలీసులు

## దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు

**న్యూఢిల్లీ,జూన్ 23:** నీట్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు, వెల్లువెత్తుతున్న నిరసనలపై కేంద్రం కూడా స్పందిం చింది. ఈ మొత్తం వ్యవహారంపై >>2


పాట్నాలో నీట్ నిందితులను అరెస్టుచేసి తరలిస్తున్న పోలీసులు

### రీ ఎగ్జామ్‌కు సగం మంది గైర్హాజర్

**న్యూఢిల్లీ, జూన్ 23:** సుప్రీం కోర్టు ఉత్తరువలతో 1563 మంది విద్యార్థులకు మళ్లీ ఆదివారం నిర్వహించిన పరీక్షకు కేవలం 48శాతం మంది మాత్రమే హాజరయినట్లు నిర్వహణ సంస్థ నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. >>2

# నేటి నుంచి పార్లమెంటు



## స్పీకర్ ఎంపికకోసం కసరత్తు వేగిరం

## 26న కేబినెట్.. ఎంపిలతో ప్రమాణం

## ప్రొటెం స్పీకర్‌గా మెహతాబ్

**న్యూఢిల్లీ,జూన్ 23:** ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి పాలనపగ్గాలు చేపట్టిన తర్వాత కేంద్రంలోని ఎన్డీయే పాలకపక్షం తొలిసారి సమావేశం అవుతోంది. 18వ పార్లమెంటు సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభిస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రొటెమ్ స్పీకర్‌గా భర్తృహరి మెహతాబ్‌చేత ప్రమాణం చేయిస్తారు. ఇక జూన్ 26వ తేదీన లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. ప్రొటెం స్పీకర్‌గా ఎంపికయిన మెహతాబ్ సోమ, మంగళవారాల్లో లోక్‌సభ సభ్యులచేత ప్రమాణ స్వీకారంచేయించనున్నారు. తొలిరోజు ప్రధానిమోడీ కేంద్ర మంత్రులు ఎపిమంత్రులు సహా 280 మంది ఎంపిలతో ప్రమాణ స్వీకారం జరుగుతుంది. రెండోరోజు తెలంగాణ సహా మిగిలిన ఎంపిలుప్రమాణ స్వీకారంచేస్తారు. ఇక జూన్ 26వ తేదీ లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఉటుంది. ఏకాభిప్రాయంతో స్పీకర్ ఎన్నికకోసం ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. ఓంబిర్లాకే మళ్లీ స్పీకర్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉందనిప్రచారంజరుగుతోంది. డిప్యూటి స్పీకర్‌పదవి తమకే ఇవ్వాలని విపక్ష కూటమి కోరుతున్నట్లు సమాచారం. సాంప్రదాయంగాఅయితే ప్రతిపక్షానికి లేదంటే మిత్రపక్షాలకు డిప్యూటీ స్పీకర్‌పదవి ఇస్తారు. 2014లో అన్నా డిఎంకెకు డిప్యూటి స్పీకర్‌పదవిని >>2

### ఢిల్లీకి సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్23:** పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమవారం, >>2




### విద్యా కమిషన్ చైర్మన్‌గా కోదండరామ్!

#### ఆరుగురు సభ్యులతో కమిషన్

#### వారంలో ఉత్తర్వులు వెలువడే అవకాశం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పారు. రాష్ట్రంలోని విద్యారంగం సమస్యలను పరిష్కరించడం కోసం విద్యా కమిషన్‌ను ఏర్పాటు >>2

# 'చేతి'లోకి 'కారు'?



## బిఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా కాంగ్రెస్

## మరో 20 మందిని చేర్చుకునే యత్నాలు

## స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలకు వ్యూహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** రాష్ట్రంలో బిఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకునే దిశగా రాష్ట్ర కాంగ్రెస్ ముందుకు వెళ్తోంది. బిఆర్ఎస్ నేత,మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో ఇంకా చేరికలు కొనసాగుతాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బిఆర్ఎస్ నుంచి మరో 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు గానూ 64 కాంగ్రెస్ దక్కించుకుని అధికార పగ్గాలు చేపట్టింది. బిఆర్ఎస్ 39స్థానాలతో ప్రతిపక్షంగా నిలిచింది. బిజెపి 8, ఎంఐఎం7,సిపిఐ ఒకటి లెక్కన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌పార్టీ ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో కాంగ్రెస్ బలం 65కు చేరింది. ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు కాంగ్రెస్ కండువా కపుకున్నారు. ఇప్పుడు తాజాగా బాన్సువాడఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 34కు తగ్గింది. ఇంకా ఉప్పల్ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని తాజాగా కలవడం చర్చనీయాంశంగా మారింది. అదీగాక కొద్ది రోజుల ముందు సచివాలయానికి వచ్చి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశమయ్యారు. దీంతో ఆయన కూడా త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో బిఆర్ఎస్‌లో 33 మంది ఎమ్మెల్యేలు ఉంటారు. కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం కావాలంటే ఇంకా 20 మంది ఎమ్మెల్యేలు కావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరే అంశంపై ముమ్మర ప్రయత్నాలు చేయాలని ఢిల్లీ పెద్దలు సూచించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరికలు జరగడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడంలో జాప్యం చేసినట్లయితే చేజారిపోయే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని పెంచుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకోవాలని పిసిసి ప్లాన్ చేస్తుంది. ఇదే విషయాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి చేరికలకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నట్లు సమాచారం. 20 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సానుకూలతను వ్యక్తం చేస్తున్నట్లు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. అదే జరిగితే బిఆర్ఎస్‌లో ఆ పార్టీ అధినేత కెసిఆర్, ఆయన కుమారుడు కెటిఆర్,అల్లుడు హరీశ్‌రావు లాంటి ముగ్గురు నలుగురు మినహా అందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటారని ఆయన జోస్యం చెప్పారు. ఇదే >>2

### కాంగ్రెస్‌లోకి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


ఆదివారం సంజయ్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్23:** భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)కు మరో షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడిన కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు రోజులు గడవక ముందే మరో ఎమ్మెల్యే >>2

### రాజ్యసభలో బిఆర్ఎస్ డిప్యూటీ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్23:** రాజ్యసభలో బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. పార్టీ విప్‌గా ఎంపీ దీవకొండ దామోదర్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆదివారం రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు కెసిఆర్ లేఖ రాశారు. కాగా, ఇటీవల బిఆర్ఎస్ అధినేత రాజ్యసభలో ఫ్లోర్‌లీడర్‌గా కెఆర్ సురేష్‌రెడ్డిని నియమించారు. పార్లమెంటరీ పార్టీ,రాజ్యసభ పక్షనేతగా ఉన్న కె.కేశవరావు స్థానంలో సురేష్‌రెడ్డిని నియమించారు. కేశవరావు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఆయన స్థానంలో సురేష్‌రెడ్డిని పార్టీ పక్షనేతగా కెసిఆర్ ప్రకటించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు,లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే.

# నేటి నుంచి 'జూడా'ల సమ్మె



## ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో ఔట్‌పేషంట్ సర్వీసులకు బ్రేక్

**హైదరాబాద్, జూన్ 23 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం జూనియర్ డాక్టర్లు విధించిన డెడ్‌లైన్‌పై స్పందించకపోవడంతో నేటి నుంచి సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజుల నుంచి జూనియన్ డాక్టర్లు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్, తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్‌జి.సాయిశ్రీహర్ష, ఐజక్ న్యూటన్ మాట్లాడుతూ 'అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతినెల నిర్దిష్టమైన తేదీకి స్టైఫండ్ ఇవ్వాలని, ఎప్పటి నుంచో కోరుతున్నామని, కానీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉస్మానియా ఆసుపత్రి భవనం మూసి వేసి నాలుగేళ్ళు అయిందని, పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రిని మార్చారని, విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్‌ల శాంతం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు. సకాలంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని, కాకతీయ మెడికల్ కళాశాలలో రోడ్ల నిర్మానం, వైద్యులకు కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టాలని, సూపర్‌స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు సవరించిన రూ.1.25లక్షల గౌరవ వేతనం చెల్లించాలని, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా సమస్యల పరిష్కారం, తగిన మౌళిక సదుపాయాల కల్పకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి కొత్త భవనానికి యూజీ ప్రాస్పెక్టస్‌కు 'నీట్'లో 15శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు 15శాతం కోటా >>2

# జులై 2న విస్త'రణం'!


## ఒకేసారి మరో ఆరుగురికి చోటు

## ఎఐసిసి, పిసిసి స్థాయిలో కసరత్తు

## బోధన్ ఎమ్మెల్యేకు హోంశాఖ?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జూలై2న జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఆరుగురు మంత్రులను నియమించేందుకు ఎఐసిసి,పిసిసి స్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. గత ఏడాది డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు 11 మందికి మాత్రమే మంత్రివర్గంలో చోటు కల్పించారు. మరో ఆరుగురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉన్నప్పటికీ రేవంత్‌రెడ్డి ఆచితూచి ఆ స్థానాలను భర్తీ చేసేందుకు వేచి చూసే ధోరణిలో ముందుకు సాగారు. ఎఐసిసి ఇచ్చే మార్గదర్శకాలను అనుసరించి ముందుకు వెళ్లాలని ఆయన యోచిస్తున్నట్లు సమాచారం. కీలకమైన హోం శాఖ, విద్యా శాఖ,మున్సిపల్,మైనారిటీ,కార్మిక శాఖలు సిఎం వద్దనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల నియమావళి ముగియడంతో పాలనపై సిఎం రేవంత్ దృష్టి సారించారు. అయితే జూలై 2వ వారంలో అసెంబ్లీ బడ్జెటన సమావేశాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈలోగానే పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆయన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే అధిష్ఠానం వద్ద కూడా మంత్రివర్గ కూర్పుపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆరుగురు మంత్రులను విస్తరణలో భర్తీ చేయాల్సి ఉంది. మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేల సంఖ్య మాత్రం చాలా పెద్దగానే ఉంది. కానీ 6 మంత్రి పదవుల్లో రెండు రెడ్డీ సామాజిక వర్గానికి, రెండు బీసీలకు, ఒకటి లంబాడీకి,మరొకటి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు పిసిసి వర్గాలు చెడబుతున్నాయి. కీలకమైన హోం శాఖను బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డికి ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బిఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన కుమారుడుతో కలిసి రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కండువా కప్పుకుని కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మంత్రివర్గంలో చోటు కల్పిస్తే సుదర్శన్‌రెడ్డికి అవకాశం లభించే పరిస్థితి ఉండదని అంటున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి ఒక్కరు కూడా మంత్రివర్గంలో లేరు. ఆ జిల్లా కోటాలో వారిద్దరిలో ఎవరికో ఒకరికిమంత్రివర్గంలో చాన్స్ ఉండనుంది. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్ అయినప్పటికీ, అదే జిల్లా నుంచి మరొకరని మంత్రివర్గంలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సీనియర్‌నేత అయిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే ఉమ్మడి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మంత్రి పదవి కోసం వేచి చూస్తున్నారు. పొరుగునే ఉన్న నల్లగొండ జిల్లాలో ఇప్పటికే >>7

# జీతాలకు డబ్బుల్లేవు!



## ఒకటో తారీకు వస్తోందంటే కెఆర్ఎంబి, జిఆర్ఎంబిలో భయం.. భయం

## నిధుల కోసం రెండు ప్రభుత్వాలకు లేఖ రాసిన జిఆర్ఎంబి

**హైదరాబాద్,జూన్ 23,ప్రనభాతవార్త:** "అమ్మో ఒకటో తారీఖు.." అంటూ కృష్ణా,గోదావరి నది యాజమాన్య బోర్డులు గుండెలు బాదుకుంటున్నాయి. ఉద్యోగులకు సిబ్బందికి జూన్ నెల జీతాలు ఇవ్వడానికి ఖజానా చిల్లిగవ్వలేక గోదావరి నది యాజమాన్యబోర్డు గల్లపెట్టను తడుముకుంటుంది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణరాష్ట్రాలకు జిఆర్ఎంబి ఉద్యోగులకు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జూన్ నెల జీతాలు చెల్లించలేమని నిధులు కేటాంచాలని శుక్రవారం లేఖ రాసి నట్లు తెలిసింది. గోదావరి యాజమాన్య బోర్డు 2024-25 బడ్జెట్‌లో 13కోట్ల,13లక్షల 50వేల రూపాయలతో అంచానబడ్జెట్ ప్రవేశపెట్టింది. అంచనా బడ్జెట్‌లోని మొత్తాన్ని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చెరి సగం చొప్పున 6,56,75,000 చొప్పున భరించాల్సి ఉంటుంది. గత బకాయిలు కేంద్రం సమకూర్చిన నిధులు కలుపుకొని మొత్తంగా జిఆర్ఎంబికి రెండు రాష్ట్రాలు 20,27,15,740 రూపాయలు సమకూర్చాల్సివుంది. ఇందులో తెలంగాణ ప్రభుత్వం వాటా రూ.7,80,24,764లు చెల్లించాల్సి వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌వాటా 12,46,90976 రూపాయలు జిఆర్ఎంబి కి ఇవ్వాల్సి ఉంది. 2024 ఏప్రిల్1 నాటికి జిఆర్ఎంబి వద్ద ఒక కోటి 86లక్షల 34వేల 260 రూపాయలు మాత్రమే నిధుల ఉండటంతో ఏప్రిల్,మే నెల జీతభత్యాలు పోను ఇతర ఖర్చులు వెల్లదీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ 1,40,15,976 గతంలో చెలించాల్సిన నిధులు చెల్లించపోవడంతో ఆ బకాయి కూడా ఉంది. జిఆర్ఎంబి వద్ద తెలంగాకు సంబంధించిన నిధులు 3,26,50236 రూపాయలు అధనంగా చెల్లించడంతో ఇప్పటి వరకు గోదావరి నది యాజమాన్య బోర్డు రోజువారి ఖర్చులు నెట్టుకొంటు వచ్చింది. అయితే ఇక ఆ నిధులు కూడా కర్పూరంలా కరిగిపోవడంతో ఇక జూన్ జీతాలు చెల్లించలేక చేతులు ఎత్తే పరిస్థితి దాపురించింది. గోదావరి యాజమాన్య బోర్డులో మొత్తం 58 మంది >>2

# ఇక 'వన మహోత్సవం'

## 'హరితహారం' పేరు మార్చిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. మొక్కలు పెంచే ఈ కార్యక్రమాన్ని ఇక నుంచి 'వన మహోత్సవం' పేరుతో నిర్వహించాలని నిర్ణయించింది. బిఆర్ఎసన ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమాన్ని 'తెలంగాణ హరితహారం' పేరుతో నిర్వహించేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో పేరు మార్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వన మహోత్సవం పేరుతోనే పచ్చదనం పెంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. 1950లో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో తాజా కార్యక్రమానికి 'వజ్రోత్సవ వన మహోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పేరు పెట్టింది. తెలంగాణ వ్యాప్తంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని రేవంత్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా,రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ,స్టీరింగ్ కమిటీలను కొత్తగా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా సమన్వయ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో 10 మంది సభ్యులు ఉంటారు. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీకి అటవీ పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మరో 8 మంది ఉన్నతాధికారులు సభ్యులుగా ఉండనున్నారు.



శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఢిల్లీలో నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి నడ్డా

# జీతాలకు డబ్బుల్లేవు!

>> ఉద్యోగులు పనిచేస్తారు ఇందులో 22 మంది వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు గోదావరి యాజమాన్యం బోర్డు నెలకు 55లక్షల వరకు వ్యయం చేస్తేకాని వారి కార్యాలయం పనిచేస్తుంది. జీఆర్ఎంబి ఆర్థికపరిస్థితి దినదినగండంలా మారుతుండంతో అందులో పనిచే ఉద్యోగులు కూడా ఉద్యోగసంతృప్తిని కోల్పోయి అనిశ్చితికి గురవుతున్నారు. జీఆర్ఎంబి కావొచ్చు కెఆర్ఎంబి కావొచ్చు ఇందులో ముగ్గురు సిబ్బంది నుంచి డిప్యూటైన ఉద్యోగులు ప్రధాన అధికారులుగా ఉండివారి కింద ఇంజనీర్లు ఇతర సాంకేతిక సిబ్బంది,మినిస్టీరియల్‌స్టాఫ్ ఏపి, తెలంగాణ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి పనిచేస్తారు. ఇరురాష్ట్రాల నుంచి వెరసిన ఉద్యోగులు నదియాజమాన్య బోర్డుల్లో ఉంటారు. జీతంపై ఆధారపడే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఇళ్ళ పొయిలో నుంచి కూడా పిల్లి నిద్రలేవడానికి వీలవుతుంది. జీఆర్ఎంబి ఉద్యోగులు కేవలం జీతభత్యాలు మాత్రమే తీసుకుంటున్నారు. మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు అలవెన్సులు, ఇతర అర్థికపరమైన ఇతర ఉద్యోగుల వలే తీసుకోవడానికి కూడా ప్రస్తుతం ఉన్న బడ్జెట్ వారికి సహకరించడంలేదు. జూన్ నెల మరో ఎనిమిదిరోజుల్లో ముగిసిపోతుండటంతో జీతాలు చెల్లించడానికి గోదావరి యాజమాన్య బోర్డు దిక్కులు చూడాల్సినపరిస్థితి నెలకొంది. ఇరు రాష్ట్రాలు నిధుల జారీ విషయంలో మాత్రం ఉలుకు పలుకు లేని విధంగా ఉదాసీనంగా ఉంటున్నాయి. మరోవైపు కృష్ణా నది యాజమాన్యం పరిస్థితి కూడా నానాటికీ తీసికట్టు నాగం బొట్టుగా మారుతోన్నది.జూలై జీతాలు చెలించే పరిస్థితి కూడా లేదు ఆగస్టు నుంచి అక్కడి ఉద్యోగులు జీతాలు లేక "సాపాటు ఎటులేదప్ పాటైనా పాడు బ్రదర్ " అంటూ తమ గోడు ఇరు రాష్ట్రాల దగ్గర విన్నవించుకోవాల్సిన పరిస్థితి తలెత్తనున్నది. 2024-25 సంవత్సరానికిగాను 23.17కోట్ల రూపాయలతో అంచనా బడ్జెట్ కెఆర్ఎంబి ఆమోదించింది. ఉద్యోగుల జీతాలు,వేతనాలు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు టెలిమెట్రిక్ కేంద్రాల ఏర్పాటు ఇతర నిర్వహణ ఖర్చుల కోసం బడ్జెట్‌ను ఘనంగా వండివార్చి "పిట్టకు పెట్టి" ఎదిరి చూసినట్లు కృష్ణానది యాజమాన్యం చూస్తున్నది కానీ తెలంగాణ ప్రభుత్వం,ఏపి ప్రభుత్వం కానీ అంటీ ముట్టని ధోరణిలోనే అటువైపు కన్నెత్తి చూడటంలేదు.కృష్ణా నది యాజమాన్య బోర్డుకు నెలకు సుమారు రూ. 65 నుంచి రూ. 80లక్షల వరకు స్థిరంద వ్యయాలు ఉంటాయి. జీతభత్యాలు అధికంగా నిధులు ఖర్చుచేయాల్సి వుంటుంది. జీఆర్ఎంబిలో ప్రభుత్వవాహనాలు ఉండటంతో అక్కడ ఖర్చులు తక్కువ ఇక్కడ అన్ని అద్దెవాహనాలు ఉన్నాయి. మరోవైపు కృష్ణానదికి ఒక వైపు ఏపి మరోవైపు తెలంగాణ ఒడ్డు వుండటంతో కృష్ణానది యాజమాన్య బోర్డు కత్తిమీద విన్యాసాలు చేస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి. 2014 -15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు కృష్ణా యాజమాన్య బోర్డు ఇప్పటి వరకు రూ.47.97లక్ష కోట్లు ఖర్చు చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.28.26కోట్లు తెలంగాణ రూ.19.71కోట్లు ఇచ్చినట్లు కెఆర్ఎంబి పద్దుల పుస్తకాలు వెల్లడిస్తున్న గణాంకాలు. 2023-24 సంవత్సరానికి తెలంగాణ ఏలాంటి నిధులు విడుదల చేయలేదు. కానీ అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మాత్రం 6.70కోట్ల రూపాయలు కెఆర్ఎంబికి విడుదల చేసింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య జల వివాదాలు నివారణకు తొమ్మిద చోట్ల టెలిమెట్రి స్టేషన్‌లు అత్యవసరం అని వాటి ఏర్పాటు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని కెఆర్ఎంబి సూచనలు కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ కూడా సీరియస్‌గా తీసుకున్నా ఇక్కడ కెఆర్ఎంబి వద్ద ఇంధనం లేకపోవడంతో ఆ ప్రతిపాదనలుకూడా అటుకెక్కించాల్సిన పరిస్థితి నెలకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంకు ఏపి తన వాటా కింద 11కోట్లు తెలంగాణ బకాయిలతో కలుపుకొని 19.64కోట్ల రూపాయలు ఇవ్వాలని కృష్ణానది యాజమాన్యం ప్రతిపాదించినా ఇరురాష్ట్రాలు మాత్రం ఉదాసీనంగానే ఉంటున్నాయి.

# విద్యా కమిషన్ ఛైర్మన్‌గా కోదండరామ్!

>> చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఈ విద్యా కమిషన్ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతోపాటు.. విద్య పూర్తి కాగానే ఉపాధి అవకాశాలపై కూడా దృష్టి పెట్టనున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వారం, 10 రోజుల్లో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రొఫెసర్ కోదండరామ్‌ను విద్యా కమిషన్ చైర్మన్‌గా నియమించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.
కమిషన్‌లో ఆరుగురు సభ్యులను నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్‌లో విద్యారంగ నిపుణులకి చోటు కల్పించనున్నారు. అలాగే ప్రైవేటు విద్యారంగంలో ఉన్న వారికి కూడా అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన తరువాత విద్యా కమిషన్ ఛైర్మన్ మూడు సంవత్సరాల పాటు పదవికాలం ఉండేలా ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్ ప్రధానంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయనుంది. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు ఉన్న సమస్యలపై దృష్టి పెట్టనుంది. విద్యార్థుల ఫీజులు, విద్యార్థులకి యాజమాన్యాలు కల్పిస్తున్న సౌకర్యాలు.. అలాగే విద్యా సంస్థల్లో కల్పిస్తున్న మౌలిక వసతులపై దృష్టి పెట్టనుంది.
ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సిలబస్‌లో చేయాల్సిన మార్పులను కూడా విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం.. వాటి వలన కలగనున్న ఉపయోగం తదితర వాటిని ప్రభుత్వానికి విద్యా కమిషన్ వివరించనుంది. విద్యా కమిషన్ ఏర్పాటు అనంతరం యూనివర్సిటీల్లో నియామకాలను భర్తీ చేయడంతోపాటు స్కూల్ స్థాయి నుంచి డిగ్రీ వరకు నియామకాల ప్రక్రియ ఆలస్యం కాకుండా ఉండేలాగా చూసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:23/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 106648
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
01449 24579 29557 46171 50735
61864 72345 73085 83856 87090
4th Prize Rs.200/-
0779 0818 1664 1919 1987 2926 3974
4591 5487 5507
5th Prize Rs.100/-
1227 1375 1546 2210 3288 6065 7139
7949 9919 9985
6th Prize Rs.50/-
0059 0988 2662 3855 5826 7978 9321
0102 1178 2675 4040 5963 8031 9411
0134 1246 2952 4165 5984 8091 9491
0315 1510 2988 4236 6056 8240 9500
0394 1513 3000 4316 6099 8253 9589
0439 1669 3082 4516 6119 8298 9636
0503 1707 3088 4562 6153 8325 9802
0515 1818 3120 4612 6201 8365 9978
0672 1823 3195 4750 6654 8615 9991
0778 2005 3426 5065 6774 8752 9994
0849 2072 3476 5218 6891 8753
0857 2320 3520 5267 6968 8810
0867 2411 3529 5317 7165 8921
0885 2476 3587 5338 7597 8963
0968 2616 3664 5396 7889 8974

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 836113
2nd Prize Rs.7000/- 73777
3rd Prize Rs.3500/-
04693 25875 30716 32212 41929
42015 46119 90154 95470 98694
4th Prize Rs.200/-
0480 0521 0885 2488 3487 4026 5126
6945 9889 9917
5th Prize Rs.100/-
0216 2296 5077 5849 6066 6767 7843
7884 8098 9275
6th Prize Rs.50/-
0010 1169 2894 4379 5424 7868 9314
0171 1286 2947 4557 5436 7887 9320
0193 1673 3034 4600 5794 7919 9357
0331 1691 3362 4610 5991 8000 9441
0483 1706 3364 4704 6149 8207 9478
0496 1850 3387 4900 6705 8412 9536
0525 1878 3471 4917 6760 8615 9690
0617 1896 3582 4943 7028 8638 9691
0699 1974 3609 4971 7107 8725 9731
0797 2154 3630 5009 7163 8830 9843
0919 2177 3840 5051 7257 8991
0978 2484 3888 5082 7583 9131
0987 2489 4030 5257 7780 9135
1077 2662 4054 5290 7805 9145
1088 2828 4266 5303 7819 9301

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:23/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 372761
2nd Prize Rs.7000/- 91342
3rd Prize Rs.3500/-
00004 37722 49646 60152 61112
75247 80422 86296 87580 92004
4th Prize Rs.200/-
2755 4399 4738 5403 6050 6611 7966
8031 8238 9214
5th Prize Rs.100/-
1632 2470 2704 3845 4324 6878 6966
8676 8776 9795
6th Prize Rs.50/-
0023 1076 3213 4173 6184 7773 9032
0069 1125 3223 4411 6358 7837 9381
0103 1299 3229 4558 6400 7980 9537
0126 1317 3299 4562 6529 7996 9731
0200 1407 3301 4641 6556 8108 9904
0217 1457 3379 4878 6596 8221 9906
0280 1537 3381 5114 6621 8543 9923
0404 2178 3462 5414 6804 8564 9950
0620 2310 3489 5502 6854 8637 9973
0686 2353 3618 5563 6901 8691 9991
0747 2434 3657 5610 6962 8710
0787 2567 3717 5736 7368 8733
0853 2725 3754 5888 7394 8739
0928 2920 3810 6019 7693 8753
1026 3111 3877 6058 7746 8757

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 123190
2nd Prize Rs.7000/- 80120
3rd Prize Rs.3500/-
01897 18021 28206 32355 32554
62967 63426 64978 73206 89976
4th Prize Rs.200/-
0134 0728 0905 3882 5066 5430 5766
6251 7966 9753
5th Prize Rs.100/-
0654 0918 2114 3131 3566 4011 7097
7913 8776 8902
6th Prize Rs.50/-
0128 1586 2697 4029 6528 7749 8882
0160 1652 2710 4415 6542 7894 9044
0333 1662 2801 4660 6620 7939 9176
0423 1718 2847 4668 6675 7972 9247
0558 1819 3061 4765 6844 8135 9358
0608 1849 3106 4861 6847 8144 9360
0689 1874 3111 5118 7060 8163 9501
0756 1970 3129 5251 7100 8238 9522
0796 2006 3520 5359 7177 8446 9791
0806 2048 3525 5433 7320 8457 9960
0875 2068 3687 5490 7362 8503
1001 2112 3691 5831 7394 8561
1035 2118 3839 5850 7422 8670
1044 2571 3896 6154 7428 8689
1491 2628 4023 6285 7648 8841

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:23/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 449446
2nd Prize Rs.7000/- 71537
3rd Prize Rs.3500/-
05065 11538 24923 27168 33120
35134 50363 54609 78918 87291
4th Prize Rs.200/-
0647 1409 3200 4883 5082 6417 6556
6611 7562 8520
5th Prize Rs.100/-
0625 1164 2862 4211 5424 7049 7344
7434 7856 9964
6th Prize Rs.50/-
0032 1553 3184 4770 6261 7730 9460
0096 1582 3315 4946 6335 7935 9492
0209 1706 3328 4958 6366 7940 9580
0216 1897 3362 5046 6398 7968 9617
0295 1909 3621 5081 6510 8078 9756
0359 1917 3663 5132 6581 8450 9762
0401 1984 3860 5294 6623 8582 9833
0405 2040 3891 5375 6733 8652 9900
0429 2488 3928 5501 6802 8715 9917
0486 2540 4153 5616 6803 8907 9948
0648 2547 4247 5661 7024 8978
0727 2612 4337 6006 7131 9035
1110 2652 4540 6099 7146 9047
1369 2967 4593 6125 7151 9158
1504 3144 4707 6176 7263 9370

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 719672
2nd Prize Rs.7000/- 49194
3rd Prize Rs.3500/-
01215 01839 03007 10374 10428
15934 29891 34703 59318 77799
4th Prize Rs.200/-
0072 0521 3082 4376 4449 4725 5656
6327 6911 7254
5th Prize Rs.100/-
1966 3159 4833 6231 6485 6877 7023
8328 8606 9563
6th Prize Rs.50/-
0071 1680 3268 4799 6471 7630 9016
0342 1699 3529 4811 6629 7707 9033
0410 1737 3610 4874 6652 7822 9310
0559 1776 3713 4954 6676 7828 9343
0628 1791 3911 5016 6683 7912 9355
0674 2014 3919 5118 7030 7914 9368
0757 2135 3935 5345 7116 8091 9466
0851 2264 4037 5455 7153 8121 9886
0860 2445 4191 5586 7221 8148 9898
1288 2639 4289 5696 7323 8221 9989
1303 2737 4321 5880 7388 8245
1309 2926 4323 6121 7445 8789
1497 3086 4397 6171 7593 8845
1509 3128 4609 6404 7617 8856
1540 3172 4704 6443 7629 8945

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:23/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 689255
2nd Prize Rs.7000/- 87175
3rd Prize Rs.3500/-
04694 07754 08136 18670 21292
29924 43841 50140 51951 97623
4th Prize Rs.200/-
0315 0467 0512 0909 1372 2366 3447
4365 5360 7132
5th Prize Rs.100/-
0489 4119 4410 6768 7058 7418 8362
8463 8477 8882
6th Prize Rs.50/-
0036 1526 2681 4131 6015 7434 9049
0037 1543 2804 4171 6030 7515 9246
0097 1643 2880 4521 6045 7779 9538
0288 1708 2904 4564 6191 7792 9588
0289 1747 2950 4604 6271 7835 9597
0426 1774 3078 4645 6301 7840 9787
0926 1846 3086 4682 6385 7882 9868
1103 1935 3247 4763 6390 7985 9903
1237 1980 3249 4900 6495 8030 9912
1253 2004 3278 5162 6528 8073 9985
1265 2038 3346 5373 6744 8089
1294 2131 3628 5431 6811 8254
1332 2155 3709 5589 7184 8292
1351 2184 3799 5635 7203 8426
1380 2276 3848 5801 7205 8700

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 546557
2nd Prize Rs.7000/- 74140
3rd Prize Rs.3500/-
15564 17265 36321 37348 50036
51398 68076 73181 78517 83039
4th Prize Rs.200/-
2106 2191 2357 2652 3292 3848 5967
6879 7939 9255
5th Prize Rs.100/-
0674 0945 1623 2568 3505 3812 6348
6378 8129 8957
6th Prize Rs.50/-
0001 1913 3594 5102 6878 8137 9270
0062 1936 3685 5205 6968 8145 9341
0079 1982 3966 5523 7145 8248 9401
0121 2081 4173 5587 7289 8274 9414
0190 2122 4205 5593 7294 8278 9443
0310 2155 4213 5886 7362 8483 9578
0390 2213 4267 5898 7483 8537 9663
0481 2231 4289 5992 7515 8671 9671
0742 2240 4334 6025 7527 8880 9782
0900 2277 4698 6074 7547 8960 9928
0994 2382 4715 6214 7633 9073
1065 2680 4720 6226 7871 9085
1237 3200 4938 6286 7944 9109
1277 3407 5044 6431 7976 9157
1494 3536 5064 6864 8102 9250

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:23/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 633546
2nd Prize Rs.7000/- 52716
3rd Prize Rs.3500/-
00509 04994 17097 22442 27833
28717 68771 70952 79456 88967
4th Prize Rs.200/-
0360 1749 1998 2474 3966 5812 6866
8359 8577 8963
5th Prize Rs.100/-
1413 3519 4682 4891 5787 6408 6771
6817 7257 8635
6th Prize Rs.50/-
0098 1750 3383 4222 6117 7556 9086
0267 1783 3390 4335 6123 7657 9280
0302 1795 3453 4482 6422 7850 9383
0418 1805 3465 4586 6472 7878 9400
0868 1976 3564 4794 6519 7943 9435
0874 2089 3635 5035 6609 8046 9508
0987 2212 3775 5100 6624 8080 9673
1115 2264 3797 5368 6746 8145 9780
1352 2288 3828 5369 6839 8208 9834
1363 2453 3963 5509 6859 8337 9859
1396 2569 3987 5611 6985 8374
1427 2594 4020 5857 7371 8402
1472 2862 4073 5939 7489 8554
1580 3218 4098 6014 7497 8562
1692 3359 4125 6079 7546 8677

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 443239
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
26659 29175 30482 53111 53978
54906 64842 72974 76514 94593
4th Prize Rs.200/-
1332 1848 2011 2814 4268 4305 6718
7191 8248 8347
5th Prize Rs.100/-
0100 1340 2003 2131 2666 2848 4199
7365 7566 8757
6th Prize Rs.50/-
0010 1543 3404 4459 6625 7746 8728
0103 1726 3415 4652 6642 7750 8833
0271 1995 3468 4659 6773 7866 8864
0438 2177 3565 4928 6851 7984 9208
0440 2451 3571 5083 6901 8061 9241
0466 2606 3804 5168 6930 8097 9265
0662 2644 3842 5243 7051 8113 9266
0675 2649 3888 5244 7150 8197 9374
0937 2698 4130 5320 7152 8291 9960
0946 2717 4138 5559 7213 8392 9962
1079 2910 4160 5673 7220 8452
1123 3082 4193 6051 7288 8569
1163 3131 4221 6140 7368 8612
1224 3232 4271 6232 7444 8654
1308 3286 4417 6441 7473 8690

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:23/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 657809
2nd Prize Rs.7000/- 79624
3rd Prize Rs.3500/-
13852 24559 35269 35871 46800
57233 68724 79160 81501 92373
4th Prize Rs.200/-
1286 1416 2245 2559 2980 4109 4322
7656 8391 9544
5th Prize Rs.100/-
0289 1389 1414 2375 2975 3646 3748
3870 7803 8909
6th Prize Rs.50/-
0021 1418 2503 4188 5419 7407 8878
0042 1423 2514 4201 5654 7592 8917
0121 1459 2561 4443 5815 7701 8947
0222 1514 2949 4717 5823 7824 8957
0384 1817 2992 4850 5825 7992 8991
0396 1931 3028 4961 5931 8066 9223
0419 2151 3098 4976 5980 8072 9246
0551 2231 3210 5017 5993 8092 9378
0612 2349 3375 5085 6361 8100 9445
0971 2366 3489 5106 6504 8103 9714
1056 2374 3567 5216 6560 8234
1097 2382 3611 5223 6565 8293
1266 2420 3716 5266 6728 8556
1269 2434 3802 5299 6924 8676
1270 2469 4096 5373 7122 8756

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 256947
2nd Prize Rs.7000/- 91550
3rd Prize Rs.3500/-
12127 12709 23560 34223 45113
56701 67313 78234 89479 89702
4th Prize Rs.200/-
0201 0812 1345 3514 4707 5464 5888
6398 6542 7916
5th Prize Rs.100/-
0027 2496 5106 5198 5262 5435 6443
7258 8111 9254
6th Prize Rs.50/-
0078 1478 3127 4610 5765 7595 8857
0176 1488 3187 4739 5776 7612 9016
0184 1775 3410 4825 5795 7641 9036
0471 1895 3590 4933 5929 7695 9105
0507 2020 3602 4988 5988 7817 9316
0584 2038 3615 5029 6013 7992 9412
0599 2186 3690 5129 6262 8063 9520
0891 2209 3849 5157 6358 8070 9644
0914 2335 3855 5188 6391 8336 9844
0950 2550 3970 5237 6461 8528 9980
1128 2561 4233 5369 6681 8639
1140 2699 4298 5455 6800 8646
1391 2875 4373 5465 6965 8698
1438 3086 4388 5539 7518 8739
1456 3101 4403 5565 7583 8800

# రంగంలోకి సిబిఐ

>> దర్యాప్తుచేయాలని విద్యాశాఖ సిబిఐకి ఆదేశాలిచ్చింది. దీనితో నీట్ పరీక్షల కుంభకోణంపై సిబిఐ తాజాగా ఎఫ్ఐఆర్‌నమోదుచేసింది. కేంద్ర మానవవనరుల మంత్రిత్వశాఖ ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ కేసునమోదుచేసింది. గుర్తుతెలియని వ్యక్తులపై ఈకేసులునమోదుచేసింది. నేరపూరిత కుట్ర, మోసం సెక్షన్లను నమోదుచేసింది. రాష్ట్రాల్లో అరెస్టుచేసిన నిందితులను కూడా ఇపుడు సిబిఐ తన పరిధిలోకి తీసుకోనుంది. బీహార్‌లో ఇప్పటికే కీలకసూత్రధారి పరారిలో ఉంటే మరో నలుగురిని మాత్రం అరెస్టులు చేసారు. ఒక బాయ్స్ హాస్టల్‌నుంచి ఈ తతంగం నడిచిందని తెలియడంతో ఆ హాస్టల్ యజమానిపైనా కేసులునమోదుచేసారు.ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపాత్రపైనా దర్యాప్తుచేయాలని విద్యాశాఖ కోరింది. నీట్ యుజి 2024 ఫలితాలు వెల్లడి అయిన తర్వాత ఈ పరీక్షలో అనేక మోసాలు జరిగాయని, కొందరు అభ్యర్థులకు నూటికి నూరుశాతం మార్కులు వచ్చాయని ఎలా సాధ్యం అంటూ విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. ప్రతి ఒక్కరికీ పరీక్షను రీషెడ్యూలుచేయాలని, 1500 మందికిపైగా విద్యార్థులకుగ్రేస్‌మార్కులు వచ్చాయని వాదించారు. అయితే మొత్తం పరీక్షను మళ్లీనిర్వహించలేమని, 1563 మందికి మాత్రమే నిర్వహించినట్లు కేంద్రం ప్రకటించింది. ముందు మే 5వ తేదీ జరిగిన పరీక్షకు 24 లక్షలమంది దేశవ్యాప్తంగా హాజరయ్యారు. ఫలితాలల్లో 67 మంది విద్యార్థులు అనూహ్యంగా 720కి 720 మార్కులు సాధించారు. 500 మందికిపైగా గ్రేస్‌మార్కులుసాధించారని ఎలా సాధ్యంఅంటూ విద్యార్థులు మండిపడుతున్నారు. దర్యాప్తు చేపట్టిన రాష్ట్రాలపోలీసులు ముందుగా బీహార్‌లో ఆరుగురికిపైగా అరెస్టుచేసారు. పరీక్షకు ముందురోజు అర్ధరాత్రి తమకు ప్రశ్నజవాబుల పత్రాలు అందాయని నిందితులు అంగీకరించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈపరీక్షను నిర్వహించింది. ఆరోపణల నేపథ్యంలో ఎన్టీయే చీఫ్‌ను కూడా కేంద్ర విద్యాశాఖ తొలగించింది. మొత్తంగా నీట్ వ్యవహారంలో 13 మందిని అరెస్టుచేసారు. నలుగురు నీట్ అభ్యర్థుల ఐడి కార్డుల ఫోటోకాపీలు సాధించారు. ఐఫోన్15 ప్లస్, వన్‌ప్లస్ మొబైల్ ఫోన్‌ను కూడా నిందితులనుంచి స్వాధీనంచేసుకున్నారు.సికందర్ యదవ్వేందు, అఖిలేష్‌కుమార్, బిట్టుకుమార్‌లు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. వీరే ప్రశ్నాపత్రాలను అభ్యర్థులకు పంపిణీచేసారని పోలీసులు తేల్చారు. మరికొందరు కూడా ఈ స్కామ్‌లో ఉన్నారు సంజీవ్‌సింగ్; రాకీ, నితీష్, అమిత్ ఆనంద్‌లను కూడా బీహార్‌పోలీసులు అరెస్టులుచేసారు. వీరితోపాటు మరో 25 నుంచి 30 మందివరకూ ఈ ప్రశ్నా పత్రాలను, జవాబు పత్రాలను అందుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి వద్దనుంచి 30 నుంచి 40 లక్షల రూపాయలు వసూలుచేసి వారిని పరీక్షల్లో ఉత్తీర్ణులనుచేస్తామని చెప్పారని పోలీసుల అదుపులో ఉన్న నిందితులు తెలిపారు. మొత్తం అందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాలని, కేవలం 1500మందికి కాదని విద్యార్థులు, సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. విపక్షంలో ఉన్న ఇండియా కూటమి పార్టీలకు నీట్ పరీక్షల వ్యవహారం బ్రహ్మాస్త్రంగా లభించింది. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు పార్లమెంటు సమావేశాల్లో తీవ్రనిరసన వ్యక్తంచేయాలని నిర్ణయించాయి. మరోపక్క నీట్‌పరీక్ష పేపర్ లీకేజి ఘటన సంచలనం కలిగించడంతో కేంద్రప్రభుత్వం ఎన్టీయే ప్రస్తుత డైరెక్టర్‌జనరల్ సుభోద్‌సింగ్‌ను ఆబాధ్యతలనుంచి తప్పించి సీనియర్ అధికారి ప్రదీప్‌సింగ్‌ఖరోలాను ఎన్టీయే డిజిగా నియమించింది.

# నేడు శ్రీశైలంలో భట్టి విక్రమార్క పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్23:** తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం(జూలై 24) శ్రీశైలం క్షేత్రానికి వెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు మొదట శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం భట్టి విక్రమార్క శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించనున్నారు. తెలంగాణ పరిధిలోని లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్‌ను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా పవర్‌హౌస్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పర్యటన షెడ్యూల్ ఖరారైంది.



తిరువనంతపురంలో ఆదివారం జరిగిన ఒలింపిక్ రన్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి సురేష్‌గోపి

# నేటి నుంచి పార్లమెంటు

>> బిజెపిఇచ్చింది. 16వ లోక్‌సభలో తంబిదొరై డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు. ఇక 17వ లోక్‌సభలోమాత్రం డిప్యూటి స్పీకర్ పదవి ఎవరికీఇవ్వలేదు. జూన్27వ తేదీ ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. కాగా స్పీకర్ ఎంపికపైనే కేంద్రహోంమంత్రి అమిత్‌షా వివిధ రాష్ట్రాల సీఎంలతో చర్చలుజరుపుతున్నట్లు తేలింది. ఇందులోభాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోని తమ కూటమి నేత సీఎం చంద్రబాబుకు సైతం ఫోన్‌చేసారని తెలుస్తోంది. పదవులపై తమ లక్ష్యం కాదని, రాష్ట్రాభివృద్ధి తమకు ముఖ్యమని చెప్పినట్లు సీఎంచంద్రబాబు స్వయంగాచెప్పడంతో ఇక ఏపి నుంచి స్పీకర్‌పదవికి ఎలాంటి పోటీ ఉండదన్న భావన స్పష్టం అయింది. నిన్నమొన్న టివరకూ స్పీకర్‌రేసులో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందీశ్వరిపేరు వినిపించింది. అలాగే ఎన్డీయే కూటమిలోని మరికొందరినేతల పేర్లు వినిపించినా బిజెపి మాత్రం ఈసారి స్పీకర్ పదవి కూడా తమకే ఉండాలన్న లక్ష్యంతో పావులు కదిపింది. అందులోభాగంగానే ఎన్డీయేలోని ప్రధాన పక్షం బిజెపికే ఈసారి స్పీకర్‌ప దవి వస్తుందన్న ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌నుంచి 16 మంది ఎంపిలను గెలిపించుకుని కేంద్రంలో కీలకపాత్రపోషిస్తోంది తెలుగుదేశం పార్టీ. తన మిత్రపక్షంతోకలిపి బలంమొత్తం మరింత పుంజుకోవడంతో ఇపుడు కేంద్రంలో బాబు కీలకం అవుతున్నారు. అయినప్పటికీ ఎక్కడా దూకుడులేకుండా పార్టీ శ్రేయస్సుతోపాటు రాష్ట్రప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నట్లు బాబు ప్రకటించడంతో ఇపుడు కేంద్రహోంమంత్రి ఇతర రాష్ట్రాలపైకి దృష్టిసారించారు.

# ఢిల్లీకి సిఎం రేవంత్

>> మంగళవారం ఢిల్లీలో ఉండనున్న సిఎం... పార్టీ పెద్దలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, పిసిసి అధ్యక్షుడి ఎంపిక,నామినేటెడ్ పదవుల భర్తీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సిఎం దిశానిర్దేశం చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు తెలిసింది. దీనిపై ఏఐసిసి ముఖ్య నాయకులతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు,అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకోవ డంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటే లభించలేదు. మరోవైపు బిఆర్ఎస్ నుంచి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వచ్చి చేరగా మరికొందరు చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు.

# 'చేతి'లోకి 'కారు'?

>> అంశంపై స్పందించిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ చేరికలనున తాము ప్రయత్నించడం లేదని,చేరేందుకు చొరవ చూపే వాళ్లను చేర్చుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ నాయకులతో టచ్‌లో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకునే దిశలో పిసిసి నాయకత్వం చొరవ చూపుతోంది. ఇలా చేర్చుకుంటూ పోతే మూడు వంతుల్లో రెండు వంతులు అంటే 26 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న తర్వాత బిఆర్ఎస్ ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకునే దిశలో ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఇదే పద్ధతిలో చేర్చుకుని కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా లేకుండా చేసింది. పైగా కాంగ్రెస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు కూడా మంత్రిపదవులు ఇచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే మంత్రాన్ని ప్రయోగిస్తోంది.

## కాంగ్రెస్‌లోకి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

>> బిఆర్ఎస్‌ను వీడారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వెళ్లి కలిశారు. సంజయ్‌కు పార్టీ కండువా కప్పిన సిఎం... కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## వారం - వర్జ్యం

తేది : 24-06-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా. 1.23,
ఉత్తరాషాఢ మ.3.53,
వర్జ్యం రా.7.40-9.11,
దు.మ.12.44-1.37, 2) మ.3.22-4.15,
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.35
రాహుకాలం : సా.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్పధనలాభం పొందుతారు

**తుల :** ప్రముఖులతో పరిచయాలు. కుటుంబ సభ్యులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు కొంత తీరుస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రీ ఎగ్జామ్‌కు సగం మంది గైర్హాజర్

>> మొత్తం 1563 మందికి పరీక్ష నిర్వహించేందుకు సిద్ధంచేసామని, అయితే కేవలం 813 మంది మాత్రమే హాజరు అయ్యారని ఎన్టీయే తెలిపింది. 750 మంది పరీక్షకు గైర్హాజరయానయరని తెలిపింది. వీరికి పరీక్ష నిర్వహణకోసం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఛత్తీస్‌ఘర్, గుజరాత్, హర్యానా, మేఘాలయ, చండీఘర్ మరో కేంద్రం కూడా ఏర్పాటుచేసింది. చండీఘర్‌లో ఇద్దరు అర్హులైతే ఇద్దరూ హాజరుకాలేదు. ఛత్తీస్‌ఘర్‌లో 602 మంది అర్హులుగా ఎంపియితే 311 మంది గైర్హాజరయ్యారు. 291 మంది పరీక్ష రాసారు. గుజరాత్‌లో ఒకరేఉంటే వారుకూడా హాజరు కాలేదు.
హర్యానాలో 494 మంది పరీక్ష రాయాల్సి ఉంటే 207మంది హాజరుకాలేదు. 287 మంది పరీక్షరాసారు. ఇక మేఘాలయిలో 464 మందిహాజరుకావాల్సి ఉండగా కేవలం 234 మంది మాత్రమే రాసారు. 230 మంది గైర్హాజరయ్యారని ఎన్టీయే ప్రకటించింది. మరోపక్క సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదుచేసిన రోజునే ఈ పునఃపరీక్ష జరగడం గమనార్హం. మే 5వ తేదీ రాసిన పరీక్ష సందర్భంగా దేశవ్యాప్తంగా మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని 63 మంది అభ్యర్థులను డిబార్‌చేసారు. వారు బీహార్‌నుంచి 17 మందికాగా గుజరాత్‌లోని గోద్రానుంచి 30 మందివరకూ ఉన్నారు.

# నేటి నుంచి 'జూడా'ల సమ్మె

>> తొలగించాలని, సెక్యూరిటీ ఔట్‌పోస్టు లేఇచోట కొత్తగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినందుకు సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సంబంధిత అధికారుల నుంచి సరైన చర్యలు లేకపోవడంతో సమ్మె తప్ప మరోమార్గం లేదని స్పష్టమవుతోందన్నారు. తమ డిమాండ్లన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కరించకుంటే 24 నుంచి సమ్మెను ప్రారంభించి నిరవధికంగా కొనసాగిస్తామని హెచ్చరించారు.
నేటి నుంచి తలపెట్టే సమ్మెలో అత్యవసర సేవలు, ఐసీయు సేవలు మినహా మిగతా అన్నిరకాల సర్వీసులు నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. సమ్మెనేపథ్యంలో ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో ఔట్‌పేషంట్, వార్డు సర్వీసులు,ఎలక్ట్రిక్ సేవలు మాత్రం నిలిచిపోనున్నాయి.

# దేవాలయ భూవివాదాల పరిష్కారంపై కదలిక

## ఆక్రమణలకు గురైన భూముల స్వాధీనానికి పటిష్టచర్యలు


## మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో చలనం

### ఇప్పటికే 15,000 ఎకరాలకు జియోట్యాగింగ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంపై దేవాదాయ శాఖ దృష్టి సారించింది. రాష్ట్రంలోని దేవాలయాల ఆధీనంలో వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల వివరాల ప్రకారం...రాష్ట్రంలో 20 వేల దేవాలయాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉండగా, వీటి పరిధిలో దాదాపు 86000 ఎకరాల భూములు ఉన్నాయి. వీటిలో 5000 పైగా దేవాలయాలకు శాశ్వత ఆదాయం సమకూరుతోంది. అయితే, వీటిలో 50 శాతానికి పైగా దేవాలయ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. మరికొన్ని వివాదాల్లో చిక్కుకుని న్యాయస్థానం పరిధిలో ఉన్నాయి. మరికొన్ని దేవాలయాల పరిధిలో ఉన్న భూములను నామమాత్రపు లీజుకు ఇచ్చారు. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్, పాతబస్తీ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో వందలాది ఎకరాల దేవాలయ భూములను చాలా ఏళ్ల క్రితమే నామమాత్రపు ధరకు లీజుకు ఇచ్చారు. దీంతో దేవాదాయ శాఖకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా అమ్మపల్లి సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలో 250 ఎకరాలు ఉన్నాయి. ఈ భూముల నుంచి దేవాదాయ శాఖకు నెలకు కేవలం రూ.3 లక్షలు ఆదాయం మాత్రమే వస్తోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ భూమిని కేవలం వ్యవసాయ పంటలకు మాత్రమే వినియోగిస్తుండటంతో స్వల్పంగా ఆదాయం సమకూరుతోందని దేవాదాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా, దేవాదాయ శాఖ అధికారుల వద్ద లీజుకు ఇచ్చిన దేవాలయ భూములు, ఆ భూముల్లో ఉన్న షాపులకు సంబంధించిన సరైన రికార్డులు లేకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా, దేవాదాయ శాఖపై ఇటీవల సుదీర్ఘ సమీక్ష జరిపిన సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆక్రమణలకు గురైన దేవాలయ భూముల స్వాధీనానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దేవాలయ భూ వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు న్యాయ నిపుణులను నియమించుకోవాలని సూచించారు. దీంతో దేవాదాయ శాఖ అధికారుల్లో చలనం వచ్చింది. ఇప్పటి వరకు దాదాపు 15000 ఎకరాల దేవాలయ భూములు ఆక్రమణకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన జియో ట్యాగింగ్ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని మిగతా అన్ని రకాల భూములకు జియో ట్యాగింగ్ వేసే కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. అలాగే, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో నమోదైన దేవాలయ భూముల వివరాలు, ధరణిలో నమోదైన దేవాలయ భూముల వివరాలు సేకరించి వాటన్నింటికి పాస్ బుక్‌లు జారీ అయ్యేలా చర్యలు చేపడుతున్నారు. దేవాలయ భూముల్లో ఫంక్షన్ హాల్స్, ఇతర ప్రజోపయోగ నిర్మాణాలు చేపట్టడం ద్వారా దేవాలయ భూములకు రక్షణ ఉండటంతో పాటు శాశ్వత ప్రాతిపదికన ఆదాయం సమకూరేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాలలో దేవాదాయ శాఖకు చెందిన వందలాది ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయనీ, గత ఏడాది హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం నమోదు కాగా, ఆ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, దేవాదాయ శాఖ పరిధిలోని ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేందుకు త్వరలోనే ప్రత్యేకంగా కమిటీని నియమించాలనే ఆలోచనలో ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు

# భూమికి చేరువగా గ్రహశకలాలు

**న్యూయార్క్, జూన్ 23:** భూమికి దగ్గరగా గ్రహశకలాలు వస్తే ఏంచేయాలన్న అంశంపై అమెరికా అంతరిక్ష సంస్థ నాసా వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందుకు సంబంధించి ఒకప్రత్యేక నివేదికను కూడా విడుదలచేసింది. 2038లో గ్రహశకలం భూమికి సమీపంలోకి వస్తే దాన్ని అడ్డుకునేందుకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై చర్చించింది. అమెరికా అంతరిక్ష సం స్థ నాసా ఐదో ద్వైవా ర్షిక ప్లానెటరీ డిఫెన్స్ ఇంటర్ ఏజెన్సీ టాబ్లెట్ టాప్ పరిశోధనలను ఏప్రిల్‌లో కొనసాగించింది. ఈనెల 20న మేరీల్యాండ్‌లోని లారెల్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ అప్లయిడ్ ఫిజిక్స్ లేబొరేటరీలో చేసిన ఈపరిశోధనల్లో గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశం ఉందన్న దానిపై ఊహాత్మక అంశంపై అభ్యాసనచేసింది. ఈపరిశోధనలో నాసాతోపాటుగా అమెరికా ఇతరప్రభుత్వ ఏజెన్సీలు అంతర్జాతీయంగా నాసాకు సహకారం అందిస్తున్న పలువురుప్రతినిధులు పాల్గొన్నారు. వేలాది గ్రహశకలాల భూకక్ష్యలోకి వస్తుంటాయి. అయితే ఇవిప్రవేశించడంతోనే విపరీతమైన ఒత్తిడి ఏర్పడి ముక్కలు అయిపోవడంతోపాటు కాలిబూడిదయి వాతావరణంలో కలిసిపోతాయి. వీటివల్లభూమికి ఎలాంటి ప్రమాదం ఉండదు. గత కొన్ని శతాబ్దాల్లో భూకక్ష్యను దాటుకుని భూమికి తాకినవి అతి తక్కువ మాత్రమే. వీటివల్ల పెద్దగా నష్టం వాటిల్లలేదు.



# ప్యారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటాలి

## అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

## తెలంగాణ క్రీడాకారులకు మంత్రి జూపల్లి సూచన



**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** ప్యారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. అలాగే, ఈ క్రీడల్లో తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న క్రీడాకారులు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆదివారం అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జూపల్లి క్రీడా జ్యోతిని వెలిగించి పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్‌లో రాణించిన క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ రన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, రాష్ట్ర ఒలింపిక్ సం ఘం మాజీ కోశాధికారి మహేశ్వర్, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు కల్పించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల కృతజ్ఞతలు

## 15 యేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అప్‌గ్రేడేషన్ సమస్య పరిష్కారం

## 18వేలకుపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఇప్పటికే మల్టీజోన్-1లో పదోన్నతులు పూర్తి కాగా.. మల్టీజోన్-2లో ఎస్‌జీటి నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన వారికి ఒకటి, రెండు రోజుల్లో ఆదేశాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే 10,851 మంది ఉపాధ్యాయులకి పదోన్నతులు రాగా.. మరో వారం రోజుల్లో 8వేల మందికి పదోన్నతులు దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు తమకు పదోన్నతులు కల్పించినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న భాషా పండితుల అప్‌గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి పదోన్నతులు కల్పించినందుకు భాషా పండితులు ఎస్ఎల్‌టీపీ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శంకర్ రావులు సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌జీటీయు నేతలు కలిసి స్కూల్ అసిస్టెంట్లుగా తమకు జరిగిన అన్యాయాన్ని సీఎంకి వివరించారు. త్వరలో ఇవ్వబోయే ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పోస్టుల్లో ఎస్‌జీటీల సీనియారిటీని బట్టి ఇవ్వాలని కోరారు. వారితోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఆదివారంనాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అప్ గ్రేడేషన్ సమస్యను పరిష్కరించడంతో సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పిఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సిఎంను కలిశారు. మల్టీజోన్-2లో పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. ఎస్‌జీ టీల నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులకి వెబ్ ఆప్షన్లు ముగిసిన నేపథ్యంలో వారికి పదోన్నతులు ఇవ్వనున్నారు.పదోన్నతులు, బదలీల ప్రక్రియ ఈ నెలాఖరకు వరకు కొనసాగనుంది. నెలాఖరు నాటికి సుమారు 30వేల మంది ఉపాధ్యాయులకి పదోన్న తులు, బదలీల మూలంగా లబ్ధి జరగనుంది.

# ఎన్‌కౌంటర్ల పేరిట ఆదివాసీలను చంపడం దారుణం

## పూర్తి బాధ్యత ఛత్తీస్‌గఢ్ బిజెపి ప్రభుత్వానిదే

## గిరిజనులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది: మాజీ ఎంపి దీపక్ బైజ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 23, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆదీవాసీలను నక్సలైట్ల పేరుతో చంపడం దారుణమని మాజీ ఎంపి, ఛత్తీస్‌గఢ్ పిసిసి అధ్యక్షుడు దీపక్‌బైజ్ అన్నారు. బస్తర్, చత్తీస్‌గడ్‌లో ఆదీవాసీలను నక్సలైట్ల పేరుతో ఎన్‌కౌంటర్లు జరిగాయన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీల హత్యా కాండను నిలిపివేయాలి' పేరుతో విస్తృతస్థాయి సమావేశం ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది.

దీపక్ బైజ్ మాట్లాడుతూ పీడియా ఎన్‌కౌంటర్ బూటకమని, గిరిజనులను నక్స లైట్లుగా ముద్రవేసి కాల్చి చంపుతున్నారని ఆరోపించారు. గ్రామస్తులు, గిరిజనులకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ఆ సంఘటనలన్నీ బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆ గ్రామ ప్రజలే చెబుతున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి పాలనలో అరాచకం, అరణ్య పాలన సాగినట్లే, గత ఐదు నెలలో జరిగిన కొన్ని ఘటనలు మినహా కొన్ని నెలలుగా బస్తర్‌లోని గిరిజనులను నక్స లైట్లుగా చిత్రీకరిస్తున్నారని, ఇదే విషయాన్ని స్థానిక గ్రామస్తులు తమ గళాన్ని లేవనెత్తుతున్నారన్నారు. గిరిజనులు తమ హక్కుల కోసం చేసే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాతుంటోందన్నారు.

బస్తర్‌ప్రాంతంలో శాంతి యుత వాతావరణం నెలకొల్పాల్సిన అవసరం ఉందని, ఎన్‌కౌంటర్‌ల పేరుతో అమాయక ఆదివాసీలను చంపడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకుని జరుపుతున్న బూటకపు ఎన్‌కౌంటర్ మాత్రమేనని స్పష్టంచేశారు. ఎఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యానాయక్, ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి, నారాయణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత గోవర్ధన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చితకబాదిన కేసులో సిఐ, ఎస్ఐ, ఎఎస్ఐపై వేటు





సిఐ పరుశురాం (ఫైల్), ఎస్సై మధు(ఫైల్)

## 18 రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన వైనం

## పోలీసుల అదుపులో నిందితులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 23, ప్రభాతవార్త:** బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై పోలీస్ బాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. చర్యలు చేపట్టక పోవడంతో వారిపై వేటుపడింది. ఫిర్యాదు చేసిన వ్యక్తినే పోలీసులు బెదరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పాతకక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తులు ఓ వ్యక్తిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన కేసు విషయంలో కేసు నమోదు చేయకుండా బాధితులను బెదరించారననే ఆరోపణలతో అధికారులు పోలీసులపై చర్యలు చేపట్టారు. రాచకొండ పోలీస్ ఉన్నతాధికారులు నాగోల్ ఇన్‌స్పెక్టర్ పరుశురాంపై బదలీ వేటు వేశారు. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న ఎస్సై మధు, ఎఎస్ఐ అంజయ్యలపై సస్పెండ్ వేటు పడింది. భరత్‌నగర్ కాలనీకి చెందిన దాసరి గౌతమ్ అలియాస్ బద్దు (20), సాయినగర్‌కు చెందిన కొందరితో గతంలో గొడవలు జరిగాయి. కాగా ఈ నెల 2న గౌతం సాయి నగర్‌వైపు వెళుతుండగా మల్లేష్ అతని అనుచరులు అడ్డుకోగా వీరిద్దరి మధ్య గొడవ పెద్దదయింది. ఈ నెల 6న సాయినగర్‌కాలనీలోని ఓ స్నేహితుడి ఇంట్లో ఉన్న గౌతమ్‌ను వాళ్లు బయటకు లాక్కొచ్చి కులం పేరుతో దూషించారు. టెలిఫోన్ స్తంభానికి కట్టేసి రాడ్లు, రాళ్లు, కర్రలతో తీవ్రంగా కొట్టారు. బాధితుడి వద్ద 15వేలు నగదు, సెల్‌ఫోను కూడా లాక్కున్నారు. బాధితుడి స్నేహితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గౌతమ్‌ను ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా ఈనెల 21న గౌతమ్ నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తే ఎవరు పట్టించుకోకపోవడంతో.. రాచకొండ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈనెల 22న ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ పరశురాంపై బదలీ వేటుపడడంతో ప్రస్తుతం ఎల్బీనగర్ డిఐగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌ను నాగోల్ ఇన్‌స్పె క్టర్‌గా విధులు నిర్వహించాలని రాచకొండ సిపి ఆదేశాలు జారీ చేశారు.

# గొర్రెల పంపిణీపై ఫోకస్

## వివరాలు సమర్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణలో గొర్రెల పంపిణీపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గొర్రెల పంపిణీ అక్రమాలు జరిగిన నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం వాటి వివరాల సేకరించే పనిలో నిమగ్నమైంది. గత ప్రభుత్వ హయంలో పంపిణీ చేసిన గొర్రెల లెక్కలకు, వాస్తవ గణాంకాలకు ఎక్కడా పొంతన లేకపోవడంతో దీనిపై ప్రభుత్వం ప్రధాన దృష్టి సారించింది. గొర్రెల పంపిణీ కార్యక్రమం వల్ల రాష్ట్రంలో ఎంత మందికి లబ్ధి చేకూరింది, వారికి ఎన్ని యూనిట్లు ఇచ్చారు, అసలు ఇచ్చారా లేదా, ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి, అందుకు లబ్ధిదారులు చెల్లించిన సొమ్ము ఎంత తదితర సమగ్ర వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటి వివరాల నివేదికను సేకరించనుంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని గొర్రెలు, మేకలు ఉన్నాయనే వివరాలను సమర్పించాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై జిల్లాల వారీగా సర్వే చేయాలని స్పష్టం చేసింది. కాగా 2017 నుండి 2019 వరకూ దాదాపు 90 లక్షల మేర గ్రొరెల పంపిణీ చేసినట్లు అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితేగొర్రెల పంపిణీ పథకంలో దాదాపు 700 కోట్ల రూపాయల మేర అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ అక్రమాలపై ఇప్పటికే ఎసిబి, ఇడి విచారణ చేస్తున్నాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకునే పనిలో పడింది.

# కల్కి సినీ టికెట్ ధర పెంపునకు సర్కార్ అనుమతి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** పాన్ ఇండియా ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబోలో వస్తున్న కల్కి సినిమాకు టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇందులో భాగంగా జూన్ 27వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకూ అంటే ఎనిమిది రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు వెసులు బాటు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. అంతేకాకుండా జూన్ 27వ తేదీ ఉదయం 5.30 గంటలకు బెన్‌ఫిట్ షో ప్రదర్శించేందుకు కూడా అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా ఐదు రోజుల పాటు రోజుకు ఐదు షోలు వేసుకునేలా ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది.

# బిజెపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. అడ్డుకున్న పోలీసులు

## గాంధీభవన్ నుంచి బిజెపి ఆఫీస్ ముట్టడికి బయలుదేరిన యూత్ కాంగ్రెస్

## బిజెపి ఎంపిలను రాష్ట్రంలో తిరుగనివ్వం

## 27న పార్లమెంట్ ముట్టడి: యూత్ కాంగ్రెస్ చీఫ్ శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 23,ప్రభాతవార్త :** నీట్‌పరీక్ష లీకేజి నిందితులను విచారించి బిజెపి నేతల బండారం బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ బిజెపి కార్యాలయంను ముట్టడి చేయడానికి హైదరాబాద్‌లో ఆదివారం చేసిన ప్రయత్నం ఉద్రికత్తతకు దారితీసింది. నీట్‌పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు బిజెపి కార్యాలయంను ముట్టడించేందుకు ముందుగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్ష తన సమావేశం జరుపుకున్నారు. మధ్యాహ్నం సరిగ్గా మూడుగంటలకు గాంధీభవన్ నుంచి బిజెపి ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన బారికెడ్ల వరకు నీట్ పరీక్షను రద్దుచేయాలనే నినాదాలతో ఆ ప్రాంతమంతా దిక్కుపిక్కటిల్లినాయి. పోలీసులు ర్యాలీని ముందుకు కదలనీయకుండా కట్టడి చేశారు.

ఈ సందర్భంగా అక్కడే యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి మాట్లాడుతూ నీట్ పరీక్షను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రం లికేజి చేసిన నిందితులను విచారిస్తే బిజెపి నేతల బండారం బయటపడుతుందని ఆయన అన్నారు. నీట్ లీకేజిలో 14 మంది కేంద్ర మంత్రుల ప్రమేయం ఉందని ఆరోపించారు. కేంద్రపెద్దల పిల్లల కోసం 23లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడిందని ఆరోపించారు.పార్లమెంట్‌ను కూడా ముట్టడిస్తామని నీట్ విద్యార్థులకు న్యాయం చేస్తామని అన్నారు.పార్లమెంట్‌లో నీట్‌మీద ప్రశ్నిస్తామని శివసేనారెడ్డి తెలిపారు. నీట్ పరీక్ష రద్దుకు కేంద్రం వెనుకాడటానికి కారణంవారి పార్టీ పెద్దల పిల్లలకు అన్యాయం జరుగుతుందనే అని ఆయన ఆరోపించారు.

నీట్‌పరీక్ష లీకేజికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యామంత్రి రాజీనామాచేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం దురదృష్టకరమని ఆయన వాపోయారు.ఈనెల 27న పార్లమెంట్ ముట్టడిస్తామని శివసేనారెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎంపిలను తిరగనివ్వమని హెచ్చరించారు. అయితే అంతకు ముందు ర్యాలీగా వెళ్ళుతున్న యూత్ కాంగ్రెస్ నేతలనుపోలీసులు గాంధీభవన్ వద్దే అడ్డుకున్నారు,పోలీసులకు యూత్ కాంగ్రెస్ శ్రేణులకుమధ్య తోపులాట జరిగింది.బారికేడ్లను తోసేందుకు ప్రయత్నించడంతో ఉద్రికత నెలకొంది. పోలీసులు అరెస్టుచేశారు.



# కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చిరంజీవితో భేటీ

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పద్మభూషన్ చిరంజీవిని కలిశారు. జుబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చిరంజీవి సాదరంగా ఆహ్వానించి తన నివా సానికి తొడ్కొని వెళ్లారు. శాలువా కప్పి సత్కరించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. సంజయ్ గారూ.. మీరు ఎంతో కష్టపడి పైకొచ్చారు, మీరు మంత్రి కావడం చాలా ఆనందంగా ఉందనాన్నరు. మీ అగ్రెసీవ్ మెంటాలిటీకి తగిన పోస్టు లభించింద న్నారు. ఏపి సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రధానమంత్రి మోడి తమను దగ్గరకు తీసుకుని పలకరించడం మరిచిపోలేని అనుభూతిగా మిగిలిందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. ఈ సందర్భం గా బండి



సంజయ్ స్పందిస్తూ నేను విద్యార్థి దశలో మీ సినామాలకు అభిమానిని అన్నారు. ఏపిలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించారు.

# సిఎం అంటే కటింగ్ మాస్టారా?

## మాజీమంత్రి కెటిఆర్ సెటైరికల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు విచ్చలవిడిగా హామీలు ఇచ్చేసి ఇప్పుడు ఆ హామీల్లో కోతలు పెడుతున్నారంటూ దుయ్యబట్టారు. సోషల్ మీడియా ఎక్స్‌వేదికగా ట్వీట్ చేసిన ఆయన 'సిఎం అంటే కటింగ్ మాస్టరా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతి పథకంలో లబ్దిదారుల సంఖ్యకు కోత పెట్టడమే లక్ష్యమా. సిఎం అనే పదానికి సరికొత్త నిర్వచనమా అని ప్రశ్నించారు. కోతలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం తీరును తప్పుపట్టారు. రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. మొదలు రూ.39వేల కోట్లు అని ఇప్పుడు రూ.31 వేల కోట్లకు కటింగ్ పెట్టి కుదించారు. పాసు బుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించం... రేషన్‌కార్డు సాకు చూపి లక్షల మందికి మొండి చెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించమని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంత మందికి, చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంతమందికి శూన్యహస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకోం అని సిఎం రేవంత్ నిర్ణయాలపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీగా గంజాయి పట్టివేత, నలుగురు వ్యక్తులు అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కొనసాగుతున్నాయి. ఈ శాఖ అధికారులు జరుపుతున్న వరుస దాడులలో భారీగా గంజాయి పట్టుబడుతోంది. తాజాగా, ఆదివారం హైదరాబాద్ ధూల్‌పేట్ ప్రాంతంలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు రూ.3.50 విలువ చేసే 17.1 కేజీల గంజాయిని పట్టుకున్నారు. లోయర్ ధూల్‌పేట, మల్సీపూర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు చేపడుతున్నారనే సమాచారం మేరకు ఆదివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసలు గంజాయిని ప్యాకెట్లుగా చేసి అమ్మకాలు సాగిస్తూ పట్టుబడినట్లు ఎస్ఎఫ్‌టి ఎక్సైజ్ సూపరింటెండెంట్ అంజిరెడ్డి తెలిపారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన సోపాల్‌రావు వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి చిన్నచిన్న పొట్లాలుగా అమ్ముతున్న దినేశ్ సింగ్‌ను పట్టుకుని అతని వద్ద నుంచి 17.1 కిలోలీ రూ.3.30 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, రంగారెడ్డి జిల్లా బాచుపల్లి, జిన్నారంలో జరిపిన దాడుల్లో 80.50 కిలోల గంజాయిని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సిఐ సుభాష్ చందర్, ఎస్సై వెంకట్, అనిల్‌లు కలిసి గంజాయిని అమ్మగా వికాస్, తుకారం ఇంటి వద్ద తనిఖీ చేయగా, 76 కిలీల గంజాయి లభించిందని సిఐ తెలిపారు. కాగా, గంజాయినఇ పట్టుకున్న సిబ్బందిని డిప్యూటి కమిషనర్ దశరథ్, ఏసి కిషన్, ఏఈఎస్ జీవన్ కిరణ్ అభినందించారు.

వార్త

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

-వివేకానంద

# కొరియా కవ్వింపు చర్యలు!

సరిహద్దులు ఆక్రమించుకోవడం, ఆపై ఇతర దేశాల భూభాగాల్లోకి చొరబడి తమ ప్రాంతాలుగా నోటిపై చేసుకోవడం అగ్రరాజ్యాలకే కాదు నియంతపాలనల్లో ఉన్న చిన్నదేశాల్లోనూపరిపాటిగా మారుతోంది. భూభాగం ఆక్రమించుకోవడం, యుద్ధం అంటూ సంభవిస్తే ఆప్రాంతంలో తమ స్థావరాల ఏర్పాటుకు అనుగుణంగా ఆప్రాంతాలను మార్చడం వంటివి యధేచ్ఛగా అగ్రరాజ్యాలే కాదు చిన్నదేశాల్లో కూడా అలవాటుగా మారిపోయింది. ఇప్పటికే చైనా తనకున్న ఈ అలవాటును తన మిత్రదేశాలకు సైతం అంటగట్టింది. ఇప్పుడు ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యా ఇదే ఆక్రమణ ధోరణిలో ఉంది. మరోపక్క తైవాన్‌ను తన పరిధిలోకి లాగేసుకునేందుకు ఎప్పటి నుంచో చూస్తోంది.ఇక భారత్ పరిధిలోని అరుణాచల్‌ప్రదేశ్, ఆనుకునే ఉన్న భూటాన్, సిక్కిం వంటి వాటిని మొత్తంగా తమవేనంటూ బుకాయించడం పరిపాటిగా మారితే ఇప్పుడు అదే అగ్రరాజ్యానికి మిత్రదేశంగా ఉన్న మరో చిన్నదేశం సరిహద్దుల్లో విభజన వాదాన్ని తెరపైకి తెచ్చింది. అదే కొన్ని దశాబ్దాలుగా నియంత కుటుంబ పాలనలో కొనసాగుతున్న ఉత్తరకొరియా తన దేశపరిరక్షణకు నిర్దేశించిందో ఏమో కానీ దక్షిణకొరియాతో కయ్యానికి కాలుదువ్వుతోంది. అమెరికాకు మిత్రదేశంగా మారిన దక్షిణకొరియా అంటే ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ కళ్లల్లో నిప్పులు కురిపిస్తుంటారు. అదేధోరణిలో రష్యాకు అత్యంత మిత్రుడిగా మారిన కిమ్ రష్యా అధ్యక్షుడి సలహాలు తీసుకుంటున్నారో ఏమోకానీ దక్షిణకొరియా సరిహద్దు సమీపంలో నిర్మాణాలు చేపట్టింది. నిస్సైనికీకరణ ప్రాంతానికి లోపలే ఉన్నట్లు చెపుతూ ఈ నిర్మాణాలు చేపట్టడం వెనుక కిమ్ అంతరంగం దక్షిణకొరియాకు అంతుబట్టడంలేదు. ఉత్తరకొరియా, దక్షిణకొరియా మధ్య నాలుగు కిలోమీటర్లమేర ఉన్న బఫర్‌జోన్‌నే నిస్సైనికీకరణ ప్రాంతం (డిఎంజడ్) అని పిలుస్తారు. రెండుదేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేయకపోవడంతో తరచూ ఒకరిపై ఒకరు కాలు దువ్వుకుంటున్న ఈ ఉభయ కొరియా దేశాలు ఈసరిహద్దు ప్రాంతంలో ఎవరి భూభాగం వైపువారు నియంత్రణ పరిరక్షణ చేసుకుంటుంటారు. హఠాత్తుగా నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే ఉత్తరకొరియా తన సైనిక సంపత్తిని నిర్మాణాలతో సరిహద్దును బలోపేతం చేసుకునేందుకే చూస్తున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఏడు కిలోమీటర్ల విస్తీర్ణం మేర ఉత్తరకొరియా నిర్మాణాలు చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున బ్యారియర్లు కూడా నిర్మించింది. యుద్ధం అంటూ జరిగితే యుద్ధ ట్యాంకులు నిలువరించేందుకు ఉత్తరకొరియా 1990లో యాంటీ ట్యాంక్ వాల్స్ నిర్మించింది. కానీ ఇప్పుడు మాత్రం రెండుమూడు మీటర్ల ఎత్తుమేర నిర్మించేగోడలు యాంటీట్యాంక్ వాల్స్‌గా కనిపించడంలేదు. ఒక ప్రాంతాన్ని విభజించేందుకు నిర్దేశించినట్లుగా ఉత్తరకొరియా అధినేత ఈ గోడల నిర్మాణానికి ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. వ్యూహాత్మక రహదారుల పటిష్టత, కందకాల తవ్వకం, అక్కడి బీడుభూములను చదునుచేయడం వంటి కార్యకలాపాలు చేపట్టిందంటే భవిష్యత్తులో దక్షిణకొరియాపై యుద్ధానికి ఉత్తరకొరియా కాలుదువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. నిస్సైనికీకరణ ప్రాంతంలోని ఇతరప్రాంతాల్లో కూడా భూమిని చదునుచేసి సిద్ధంచేస్తున్నదంటే అక్కడకు తన ఆయుధసంపత్తి, సైనిక స్థావరాలను తరలించేందుకే ననడంలో సందేహంలేదు. అంతేకాదు ఈ చర్యలవల్ల దక్షిణకొరియాలో జరిగే సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు దక్షిణకొరియావైపు సరిహద్దుదాటి చొరబడేందుకు ప్రయత్నించేవారిని గుర్తించేందుకు నిఘా పోస్టులు ఏర్పాటుచేసుకోవడం కూడా సులభతరం అవుతుందని నిపుణుల అంచనాగా ఉంది. యుద్ధవిరమణ ఒప్పందం ఉల్లంఘించినట్లేనని భావిస్తోంది. 1953లో యుద్ధవిరమణతోకొరియా యుద్ధం ముగిసింది. డిఎంజడ్ ప్రాంతంలో ఎలాంటిసైనిక చర్యలుచేపట్టబోమని రెండుదేశాలు ప్రతిజ్ఞలు చేసాయి. కానీ శాంతి ఒప్పందం మాత్రం జరగలేదు. పైగా అధినేత కిమ్‌కూడా దక్షిణకొరియా మాకు ఎప్పటికీ శత్రువేనని ప్రకటించడంతో ఈ నిస్సైనికప్రాంతంలో చర్యలు యుద్ధం సంకేతాలను విడుదలచేస్తున్నాయి. అమెరికాతో సంధిఒప్పందాలను ఇప్పటికే తిప్పికొట్టిన ఉత్తరకొరియా ఇటీవల జపాన్ చేపట్టిన శాంతిచర్చల ప్రయత్నాలను కూడా వ్యతిరేకించింది.రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నది. అటు పుతిన్ ఇటు కిమ్ ఇద్దరూ ప్రాణమిత్రులుగా మెలుగుతున్నారు. ఖరీదైన విలువైన బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు కొరియాలో సైతం పుతిన్ పర్యటించడం, రష్యాకు కిమ్ ఆయుధ సరఫరాచేయడం వంటి వాటితో ఇరుదేశాల సంబంధాలు బలపడ్డాయి. బహుశా ఈ నిర్మాణాలు కూడా పుతిన్‌తో భేటీ అయిన తర్వాతనుంచే మరింత ముమ్మరమైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ చర్యలు దక్షిణకొరియాపై భవిష్యత్తులో కిమ్‌జాంగ్ మరింత కవ్వింపు చర్యలకు దిగే అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. ఐదేళ్లక్రితం ఉభయ కొరియాల అధ్యక్షులు భేటీ అయి పరస్పర అంగీకారానికి వచ్చినట్లు అందరికీ అభివాదంచేసారు. అంతలోనే కిమ్ ఆలోచనలు మారిపోయాయి. సరిహద్దుల్లో విభజనరక్షణ చర్యలకు బీజం వేస్తున్నారు. అంతేకాకుండాఅటు చైనాకు వెళ్లినా, ఇటు రష్యాలో పర్యటించినా కిమ్ ఎంతో ఉత్సాహంగా వెనుదిరిగి వస్తుంటారు. అయితే స్వదేశీ రక్షణ కోసం అలవికాని మైత్రిఒక్కోసారి చేటుచేస్తుందని గ్రహించలేనిపక్షంలో కిమ్‌కు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు ఎదురవుతాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. అప్పుడు ఈ రెండు మిత్రదేశాలు కిమ్‌కు ఏస్థాయిలో ఆపన్న హస్తం అందిస్తాయన్నది ఎప్పటికీ ప్రశ్నార్థకమే.

ఆకలి రుచి ఎరగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.



ఆస్కార్‌వైల్డ్

ఏ జీవిని చంపొద్దు. ఎందుకంటే తిరిగి ప్రాణం పోసే శక్తి మనకు లేదు కాబట్టి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలను మించి సకల సౌకర్యాలు కల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగించేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి. అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

కైలాసాని శివప్రసాద్

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది.ఈ బడిబాట కార్యక్రమంజూన్ ఆరవ తేదీ నుంచి జూన్ పంతొ మ్మిదవ తేదీవరకు జరిగింది. వయస్సు వచ్చినా పాఠశాలకు పోకుండా ఇంటివద్దే ఉన్న బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపడం, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెం చాలనే బృహత్తర సంకల్పంతో బడిబాట కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తం గా ఇరవైఆరువేలకుపైగా ప్రభుత్వపాఠశాలలు ఉన్నాయి. వీటిలో పద్దెనిమిది వేలకుపైగా పాఠశాలలో గత ప్రభుత్వం తోపాటు ప్రస్తుత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి తాగునీటి వసతి, అధునాతన బాత్‌రూమ్‌లు, బెంచీలు, కిటికీలు, డిజిటల్ స్మార్ట్‌బోర్డులు, భవనాల మర మ్మత్తులు, పటిష్టమైన ప్రహరీగోడలు లాంటి అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. మిగిలిన పాఠశాలలో కూడా అవసరమైన మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పా టు చేసేందుకు ప్రస్తుతం ప్రభుత్వం అడుగులు వేస్తూంది. ఈ పాఠశాలలో ఇప్పటికే వేలాది మంది తర్ఫీదు పొందిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులున్నారు. వీరితో పాటు మరో పదకొండువేలకుపైగా వివిధ రకాల ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అదేవిధంగా మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, సువిశాలమైన క్రీడా మైదానాలు, కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే డిజిటల్ బోధనా సౌకర్యాలు, ఆరోగ్యపరీక్షా కేంద్రాలు వంటి సకల సౌకర్యాలు నెలకొల్పబడి ఉండడం ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత.ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం బట్టలు రెండు జతలు, షూస్, సాక్స్‌లు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది. రక్తహీనత రాకుండా ఆరోగ్యకరంగా ఉండేందుకు విద్యార్థులకు ఉదయాన్నే రాగిజావ, మధ్యాహ్నం పోషకాహార భోజనం ప్రభుత్వపాఠశాలలో ప్రతిదినం ఇవ్వబడుతుంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం తెలుగు మీడియంలో మాత్రమే బోధన సాగించేవారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియంతోపాటూ ఇంగ్లీషు మీడియంలో బోధన సాగిస్తున్నారు. దీనితో తమ పిల్లలను తమకు నచ్చిన మీడియంలో చదివించుకునే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించబడింది. కార్పొరేట్ పాఠశాలలను మించిన ఇటువంటి విద్యార్థికిఅవసరమైన పరిపూర్ణ వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవలసిన బాధ్యత రాష్ట్రంలోని ప్రతివిద్యార్థి తల్లిదండ్రులపై ఉందనేది నిర్వివాదాంశం. కార్పొరేట్ పాఠశాలలో ఫీజ్ ఒకొక్క విద్యార్థికి నలభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకుపైగా ఉంటుంది. పేరొందిన ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు ఒక్కొక్క విద్యార్థి లక్షలాది రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలలో ఒకటి నుంచి పదవతరగతి వరకు విద్యను బోధించే ఉపాధ్యాయులలో కేవలం ఇంటర్మీడియేట్ పాస్ అయి డిగ్రీ విద్యార్హత కలిగినవారే అధికంగా ఉంటారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియమింపబడాలంటే డిగ్రీతోపాటు టీచర్ ట్రైనింగ్, బిఈడి విద్యార్హతలు కచ్చితంగా కలిగిఉండాలి. దీని ప్రకారం కార్పొరేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యాబోధనా పద్ధతుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సులభంగా అర్థంచేసుకోవచ్చు. కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులు వెలుతురు లేని ఇరుకు గదులలో చదువే ధ్యేయంగా గంటలు గంటలు కదలకుండా కూర్చొని ఉండవలసిన పరిస్థితి ఉంటుంది. వీరికి మానసిక ఉల్లాసానికి, శారీరక శ్రమకు అవసరమైన ఆట,పాటలు ఉండవు. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో నెలకొల్పబడిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందు వలన వారిలో మానసిక, శారీరక ఆరోగ్యం చాలా దృఢంగా ఉంటుంది.తొంభైవ దశకం ముందు కుల,మత,పేద, ధనిక, బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ తమ ప్రాథమిక విద్యాభ్యాసం తమ స్వగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశారు. అప్పట్లో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఎన్నికైన వారంతా తమ ప్రాథమిక విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేసిన వారే. వీరితోపాటూ అనేక మంది తమ ప్రాథమికవిద్య ప్రభుత్వపాఠశాలల్లో పూర్తిచేసిన వారు వివిధ రంగాలలో దేశీయంగా,విదేశాలలో ఎంతోపేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ప్రాథమిక విద్య అనేది ఫౌండేషన్ లాంటిది.ఫౌండేషన్ పటిష్టంగా ఉన్నప్పుడే ఏ నిర్మాణమైనా దీర్ఘకాలం మన్నిక సాగిస్తుంది. గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యావ్యవస్థ మారుమూల గ్రామాలకు సైతం విస్తరించింది. కార్పొరేట్ పాఠశాలలో లభించేదే నిజమైన విద్య.అక్కడ చదివిస్తేనే తమపిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుంది అనే భ్రమల్లోకి అన్నివర్గాల ప్రజలువచ్చారు. పర్యవసానంగా అనేకమంది తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించేందుకు అప్పులు చేసుకుంటూ తమ స్వగ్రామాలను వదలి నగరాల బాటపట్టి అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. కడుపేదవారు మాత్రమే కొద్దిరోజుల క్రితం వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే పరిస్థితి ఉండేది. గత కొద్ది రోజులుగా కాలానికి తగ్గట్టుగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులు జరిగాయి. దీనితో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కొద్దిగా పెరిగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు ఖర్చు చేస్తున్న మొత్తానికి తగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని ఇంతకాలం ప్రభుత్వాలపై ప్రజలుఅనేక విమర్శలుచేస్తూ వచ్చారు. ప్రస్తుతం ప్రజల ఆశలకు, అవసరాలకు తగ్గట్టుగా పటిష్టమైన విద్యావ్యవస్థను వేలాదికోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలకులు రాష్ట్రంలో ఏర్పాటుచేశారు.అందువలన తమ పిల్లలని ప్రభుత్వ బడులలో కచ్చితంగా చదివించి ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలోనిప్రతి తల్లీదండ్రిపై ఉంది. అదే విధంగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్నవిద్యార్థులను ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించేటట్లు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలనుమించి సకల సౌకర్యాలుకల్పించినా ఆత్మనూన్యతా భావం వలన అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వెనుకడుగు వేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొన్న ఆత్మనూన్యతాభావం తొలగిం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలుచేపట్టాలి.అందులో భాగంగా కొన్ని కేటగిరిలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను, స్థానిక సంస్థలకు ఎన్నికైన వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా చదివించేటట్లు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. ●



# రైతుల హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలి

తిప్పినేని రామదాసప్పనాయుడు

ఆత్మాభిమానానికి ప్రతీకలైన రైతులు అప్పుల బాధతో ప్రతిరోజూ సగటున ఆంధ్రప్రదేశ్‌లో ఓ పదిమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లుగా కొన్ని ప్రైవేట్ అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. నేటికీ దేశవ్యాప్తంగా 49శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారు 80శాతం ఉండేవారు. ఆంధ్రప్రదేశ్‌లో సగానికిపైగా అంటే 56శాతం ఇంకా వ్యవసాయాన్నే ప్రధాన వృత్తిగా భావించి జీవిస్తున్నారు. కోస్తాంధ్రలో ఎక్కువగా పంటలు పండిస్తున్నారు. వరిని ప్రధాన ఆహార పంట కింద పండిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒకప్పుడు ధాన్యం భాండాగారం అని పిలిచేవారు. ఇతర పంటలు తరువాత స్థాయి పంటలుగా పండుతున్నాయి. చెరకు ప్రధాన వాణిజ్య పంటగా రాణిస్తున్నది. జీడిపప్పు, యాలుకలు, తమలపాకులు, ద్రాక్ష పంటలు కూడా కొన్నిప్రాంతాలలో ఓ రకంగా పండుతున్నాయి. కాఫీతోటలు అరకు, పాడేరు కనుమలలో చల్లని వాతావరణంలో విస్తారంగా ఉన్నాయి. కాఫీ ప్రధాన ఎగుమతులలో దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. అరటి, బొప్పాయి, ఔపనస, కొబ్బరి వంటి పండ్లతోటలు కొన్ని ఒరకంగా ఉన్నాయి. వాయువ్య ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలలో నల్లరేగడి నేలలో పత్తి నూనె గింజలు, వేరుశనగ పండిస్తున్నారు. మల్బరీ తోటలను కొన్ని ప్రాంతాలలో విరివిగా పెంచుతున్నారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో కూడా అన్నిరకాల పంటల రైతులు మిగతా ప్రాంతాల రైతులలాగా సరైన గిట్టుబాటుధర, మార్కెటింగ్ సౌకర్యం లేక అవస్థపడుతున్నారు. పంటల పెట్టుబడికి తగిన విధంగా రుణాలు లభించక కూడా అవస్థపడుతున్నారు. పంటల ఉత్పత్తులను అమ్ముకోవడానికి కిందిస్థాయి మండీల నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ల వరకు మిల్లర్ల వద్ద యధాతథంగా దళారీలు తిష్ట వేసి నల్లకుబేరులకు ధనకామందులకు దోచి పెడుతున్నారు. ఈనేపథ్యంలో రైతు సంఘాలు, రైతు సహకార సంఘాలు, రైతుఉత్పత్తి సంఘాలు బలోపేతం కావడమేశరణ్యం. ఇలాగే రైతులకు కల్తీవిత్తనాలు,కల్తీ ఎరువులు సరఫరా చేసేవారిమీద చర్యల కోసం,మోసగిస్తున్న దళారీల ఆగడాలను అరికట్టడం కోసం చంద్రబాబు ప్రభుత్వం రైతుల కోసమే ప్రత్యేకంగా మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్‌ల తరహాలో 'రైతుల హక్కుల కమిషన్' ఏర్పాటు చేయాలి. ఎసిబి తరహాలో రైతులనుమోసం చేస్తున్న వారిని అరెస్ట్ చేయడానికి కేసులు రిజిస్టర్‌చేయడానికి ప్రత్యేక పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి. రైతులు కూడా అన్నింటికీ ప్రభుత్వంమీద ఆధార పడకుండా నల్లవ్యాపారుల నడ్డివిరచడానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న చట్టాలమీద అవగాహన పెంచుకొని స్వయం శక్తితో ఎదగడానికి ఆలోచించాలి. ఒకనాటి వస్తుమార్పిడి పద్ధతిని మళ్లీ అమలుచేయడానికి ఆలోచించాలి. సామూహిక సేద్యం గురించి, సహకార సేద్యం గురించి ఆలోచించాలి. ఇప్పుడు తరుచూ వినబడుతున్న రైతు సంఘాలు, రైతు సహకారా సంఘాలు రైతుఉత్పత్తి సంఘాలు గ్రామాలస్థాయిలో,మండలాల స్థాయిలో పటిష్టంగా ఏర్పాటుచేసుకొని తమ ఉత్పత్తులను తామే అమ్ముకునే విధంగా చైతన్యవంతులు కావాలి. ప్రభుత్వం రైతులకు ఎంతచేసినా తక్కువే అనేవిధంగా కొత్త కొత్త రాయితీలను,ప్యాకేజీలను రైతులకోసం తీసుకురావాలి. రైతుల హక్కుకమిషన్ ఏర్పాటయితే రైతులకు చట్టపరమైన భద్రత, రాజ్యాంగ హక్కులు లభిస్తాయి. ఉత్తరభారతంలో రైతులకు ఉన్నచైతన్యం,ఐకమత్యం ఇతర రైతులకులేదు. ●

# ప్రజావాక్కు



## కేంద్ర ప్రభుత్వం బాధ్యత ?

జగన్ నిర్లక్ష్యంవల్లే పోలవరం పూర్తికాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డివ్యాఖ్యానించడం సరికాదు.జగన్‌తోపాటు కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యపోకడల వల్లే పోలవరం ప్రాజెక్టు పూర్తికాలేదు.పోలవరం ప్రాజెక్టు జాతీయప్రాజెక్టు, నిర్మాణం ఖర్చుకేంద్రమే భరిస్తుంది.కేంద్రం పర్యవేక్షణలోనే నిర్మాణం పూర్తి కావడానికి పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని కూడా కేంద్రం నియమించింది. జగన్ ప్రభుత్వం దురుద్దేశ్యంతో ఏకపక్షంగా,అర్థంతరంగాగుత్తేదారుని మార్చడాన్ని కేంద్రం ఎందుకు అడ్డుకోలేదు? ఒక్క పోలవరమే కాదు, కేంద్ర ప్రాయోజిత పథకాలు ఏవీ కూడా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదు. రాష్ట్రరాజధాని నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రధాని ఏనాడు దాని పురోగతిపై విచారించింది లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం లాలూచీ రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రీ నీట్ వద్దు

నీట్ యుజి 2024 పరీక్షలో లక్షలాది మంది విద్యార్థులు శ్రద్ధతో,పట్టుదలతో,విశేషకృషితో,అంకితభావంతో చదవడం వల్ల విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు.అయితే పరీక్ష నిర్వహణలో కొన్నిచోట్ల అవకతవకలు, లికేజీలు చోటుచేసుకున్నట్లు బీహార్ పోలీసులు గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా నీట్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు గ్రేస్ మార్కులుపొందిన 1,563మంది విద్యార్థులకు తిరిగి పరీక్షను నిర్వహించాల్సిందిగా ఆదేశించింది. జూన్ 23, 2024న మళ్లీ తిరిగి పరీక్ష నిర్వహించడానికి ఎన్టీయే సన్నాహాలు చేస్తున్నది.అంతేగాక వైద్యకళాశాల అడ్మిషన్లకౌన్సిలింగ్ ప్రక్రియపై సుప్రీంకోర్టు ఎటువంటి స్టేవిధించడం లేదు. విద్యార్థుల తల్లిదండ్రులు రీ నీట్ పరీక్ష వద్దని కోరుతున్నారు.

-వాసిలి సురేష్, కర్నూలుజిల్లా

## వన్యప్రాణులకు నీటి వసతి కల్పించాలి

ఇతర రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో అడవులలో ఉండే నదులు,సరస్సులు,కుంటలు, జలపాతాలు ఎండిపోతున్నాయి.దీంతో జీవరాసులు మృత్యువాత పడే అవకాశంఉంది.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఫారెస్ట్ లో నీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-ఎం. సురేష్, నాగర్ కర్నూల్

## తీవ్ర రూపం దాలుస్తున్న కల్తీ

రోజురోజుకూ దేశంలో కల్తీఆహార సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు, జీర్ణకోశసమస్యలు, కేన్సర్‌వంటి అనారోగ్యసమస్యలకు ప్రజలు గురవుతున్నారు.టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కందిపప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్నిపదార్థాలూ యధేచ్ఛగాకల్తీకి గురవుతున్నాయి. కల్తీ ఆహారంపై నియంత్రణకు వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు ఉన్నప్పటికీ ఉన్నా కూడా అమలులో నిర్లక్ష్యానికి గురవుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇవిఎంలపై గొడవలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. మెజారిటీ వచ్చిన పార్టీలు కొలువుతీరాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. గతంలో 151 స్థానాలు పొందిన వైఎస్సార్ పార్టీ అవమానకర రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకుంది. గతంలో తెలుగుదేశం పార్టీకి 23 స్థానాలు వస్తే హేళన చేశారు. అప్పుడు ఇవిఎంలు బాగా పని చేశాయి. ఇప్పుడేమో హ్యాక్ అంటున్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయడం ఎవరి తరంకాదు. ఇవిఎం హ్యాక్ అసాధ్యం అని ఐఐటి డైరెక్టర్ రజత్ స్పష్టం చేశారు.ఒకవేళ హ్యాక్ చేయడం జరిగితే వైఎస్సార్‌లో ఘనపాటీలు ఉన్నారు వాళ్లు చేయవచ్చు కదా. ఓటమిని హుందాగా ఒప్పుకుంటే బాగుంటుంది.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## భిన్న సంస్కృతుల దేశం

ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఉన్న ప్రత్యేకత ఏ దేశానికి లేదు. భిన్నసంస్కృతుల సమ్మేళనమే మనదేశం. మనదేశంలో ఎన్నో కులాలు,మతాలున్నాయి. అనేకభాషలు విభిన్న సంస్కృతులు మనదేశంలో కనిపిస్తాయి. హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు సిక్కులు, క్రైస్తవులు ఇలా అనేక మతాలు ఉన్నాయి. అలాగే హిందూమతంలో అనేక కులాలు ఉన్నాయి. 29 రాష్ట్రాలు ఉన్న మన దేశంలో హిందీ రాష్ట్రాలు కాకుండా ప్రాంతీయ భాషలతో మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# భవిష్యత్ భారతానికి బలమైన నేత ఎవరు!


డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశంలోనే ఒక బలమైన కుటుంబం, దేశానికి ముగ్గురు ప్రధానులను అందించిన కుటుంబం, దేశ రాజకీయాలను దశాబ్దాలుగా ప్రభావితం చేస్తున్న కుటుంబం నుండి నాలుగోతరం నేతగా ఐదు పదుల వయసుపైబడిన రాహుల్‌గాంధీ భారతదేశ రాజకీయాలలో భవిష్యత్తులో ఒక బలమైన నేతగా ఎదగబోతున్నాడని 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. తన కుటుంబం నుండే నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, దేశం కోసం బలైనా వారి బాటలోనే రాజకీయ ప్రయాణాన్ని రాహుల్ గాంధీ కూడా ప్రారంభించారు. హార్వర్డ్, కేంబ్రిడ్జ్ లాంటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన రాహుల్ గాంధీ వారసత్వ రాజకీయాలలో ఎదిగి వచ్చిన రాజకీయ నాయకులకు భిన్నంగా కనిపిస్తారనటంలో సందేహం లేదు. రెండు దశాబ్దాల తన రాజకీయ చరిత్రలో ఎన్నో అత్యున్నత పదవులు పొందడానికి అవకాశాలు ఉన్నా వచ్చినా ఇప్పటివరకు ఏ అధికారిక పదవి చేపట్టకుండా తనని నాన్ సీరియస్ పొలిటీషియన్‌గా చిత్రీకరించి పప్పు అనే హేళనచేస్తున్నా నిత్య విద్యార్థిగా తనని తానుమలుచుకుంటూ నేడుదేశంలో లోక్‌సభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడటానికి కారణం అవుతున్న రాహుల్‌గాంధీ దేశ రాజకీయాలలో ఒకబలమైన నేతగా ఎదగడానికి వడివడిగా అడుగులు పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. దేశరాజకీయాలపై బలమైన ముద్రవేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ తన రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఎత్తుపల్లాలు చవిచూశాడు. 2004లో అమేథి లోక్‌సభ స్థానం నుండి గెలుపుతో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన రాహుల్‌గాంధీ 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథి లోక్‌సభ స్థానంలో ఓడినా వయనాడ్ గెలిచి ఇప్పటివరకు ఐదుపర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా గెలుపొందారు. 2007లో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా 2015లో జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పనిచేసిన రాహుల్ గాంధీ 2017 నుండి19వరకు జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరించారు.తాను అధ్యక్షుడిగా ఉన్నకాలంలోనే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కానీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తాను ఎదుర్కొన్న 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాప్తంగా 52లోక్‌సభ స్థానాలు మాత్రమే సాధించి ప్రతిపక్ష హోదాని కూడా పొందలేక దారుణమైన ఓటమిని చవిచూసిన దరిమెల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకున్న రాహుల్‌గాంధీ తన సారధ్యంలోని వైఫల్యాలని అధిగమించడానికి నాటి నుండి నేటి వరకు పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్‌పార్టీ పునర్జీవం కోసం రాహుల్‌గాంధీ అడుగులు ముందుకు పడుతూనే ఉన్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ జీవితాన్ని జోడోయాత్ర మలుపు తిప్పిందనే చెప్పాలి. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన మొదటి విడత జోడోయాత్ర గుజరాత్ నుండి అరుణాచల్‌ప్రదేశ్ వరకు సాగిన రెండో విడత జోడోన్యాయయాత్ర దేశ సమస్యలను అర్థం చేసుకోవడానికి, ప్రజలు ముఖ్యంగా కిందివర్గాల ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకోవడానికి రాహుల్‌గాంధీకి ఉపయోగపడిందనే చెప్పాలి.కట్టుదిట్టమైన రక్షణ వలయంలో పెరిగిన రాహుల్‌గాంధీ మొదటిసారి జోడోయాత్రలతో తనకున్న రక్షణవలయాన్ని ఛేదించి ప్రజలతో మమేకమై చేసిన జోడోయాత్ర రాహుల్‌ని ఒక కొత్తనాయకుడిగా ఆవిష్కరించిందనటంలో సందేహం లేదు. జోడోయాత్ర తరువాత ఒక కొత్త రాహుల్‌ని చూడబోతున్నారని జైరాం రమేష్ చెప్పిన మాటలు వాస్తవ రూపందాల్చుతున్నట్లుగా కనిపిస్తుంది. జోడోయాత్ర సందర్భంగా దేశ ప్రజలు విద్వేషాలు విడనాడి ఐక్యమత్యంతో జీవించాలని రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు ఇచ్చిన సందేశం రాహుల్ గాంధీలో ఒకపరిణతి చెందుతున్న నాయకుడి లక్షణాలు ప్రజలకు కనిపించాయి. జోడోయాత్ర తరువాత రాహుల్‌గాంధీ వ్యవహారశైలిలో స్పష్టమైన మార్పు కనిపించడమే కాదు జోడోయాత్ర తర్వాత దేశంలో జరిగిన హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన విజయాలు సాధించింది. అలాగే 18వ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ, ఇండియా కూటమి కూడా లోక్‌సభలో పెద్దఎత్తున తన బలాన్ని పెంచుకోవడానికి రాహుల్ జోడోయాత్ర దోహదపడిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు మోడీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడిన నేపథ్యంలో ఇండియా కూటమి నుండి జెడ్(యు) ఆర్ఎల్‌డి ఇలాంటి పార్టీలు బయటకు వెళ్లడం ఇండియా కూటమిలో ఉన్న కొన్నిపార్టీల మధ్య సమన్వయం సాధించలేకపోయినా అధైర్యపడకుండా అన్నితానై కాంగ్రెస్ పార్టీతరపున ఇండియా కూటమిలోని మిత్రపక్షాల తరపున దేశవ్యాప్తంగా ప్రచారం చేసి ఇండియా కూటమికి 232 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించడానికి రాహుల్‌గాంధీ కృషి మరువలేనిది. ఒకవైపు మోడీ ఎన్నికల ప్రచారసభలలో ప్రధాని స్థాయిలో మాట్లాడటంలేదనే విమర్శలు వచ్చిన సందర్భంలో మరొకవైపు రాహుల్‌గాంధీ ఎక్కడా వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల కోసం రూపొందించిన న్యాయపత్రని ప్రజలలోకి తీసుకుపోవడంలోనూ, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకి ఏం చేయబోతుందో చెప్పటంలోనూ, బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు.రిజర్వేషన్లను రద్దు చేయబోతున్నారనే విషయాన్నిప్రజలలోకి తీసుకపోవడంలో రాహుల్ గాంధీ సఫలీకృతం అయ్యారు. కాబట్టి ఇండియా కూటమి మెరుగైన ఫలితాలు రాబట్టగలిగింది. నిరుద్యోగం, ధరల పెరుగుదల, అసమానతలు, రైతు సమస్యలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో రాహుల్‌గాంధీ విజయవంతమైనారు. మరీ ముఖ్యంగా రాహుల్‌గాంధీ తన ప్రచారంలో మోడీని వ్యక్తిగతంగా విమర్శించకుండా మోడీ ప్రభుత్వవైఫల్యాలను ఎండగట్టడమే రాహుల్ పరిణతిచెందిన నాయకత్వానికి అద్దం పడుతుంది.రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్నిరద్దు చేసిన క్వార్టర్‌ని ఖాళీచేయించిన సందర్భంలో రాహుల్‌గాంధీ నిబ్బరంగా వ్యవహరించిన తీరు, ధైర్యంగా స్పందించిన తీరు రాహుల్‌పై ప్రజలలో సానుభూతిని మాత్రమేకాదు రాహుల్ గాంధీ ఇమేజ్‌ని కూడా పెంచిందనే చెప్పాలి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత మోడీ గ్రాఫ్ తగ్గుతుంటే (గత లోక్‌సభ ఎన్నికలలో వారణాసి నుండి పోటీ చేసిన మోడీ నాలుగులక్షల70వేలపై చిలుకుఓట్లతేడాతో విజయం సాధిస్తే ఈసారి అదే వారణాసి నుండి మోడీ కేవలం 1,50,000 పై చిలుకు ఓట్ల మెజార్టీతో మాత్రమే విజయం సాధించారు) రాహుల్ గాంధీ గ్రాఫ్ మాత్రం పెరుగుతుందనే చెప్పాలి. ఒక దశాబ్దకాలంగా దేశంలో మోడీ ఒక బలమైన నేతగా ఎదిగారనే చెప్పాలి. గత కొంతకాలంగా మోడీ తరువాత ఎవరు అనే ప్రశ్నలు తలెత్తినప్పుడు రాహుల్‌గాంధీ మోడీకి ప్రత్యామ్నాయంగా కనిపించలేకపోయాడు. కానీ లోక్‌సభ ఎన్నికల తరువాత దేశంలో మోడీ తరువాత రాహుల్‌గాంధీనే ప్రధానిగా ఎక్కువ శాతం ప్రజలు కోరుకుంటున్నారు అనేది వాస్తవం. లోక్‌సభ ఎన్నికల తరువాత భవిష్యత్తులో మోడీకి దీటుగా రాహుల్‌గాంధీ ఎదగబోతున్నారని ప్రజల నుండి వినిపిస్తున్న మాట. ఇండియా కూటమిలోని అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, మమతా బెనర్జీ, స్టాలిన్, హేమంత్‌సోరేన్,ఆదిత్యథాక్రే, అభిషేక్ బెనర్జీ లాంటి వారితో రాహుల్ గాంధీకి సత్సంబంధాలు ఉండటం లోక్‌సభలో ఒక బలమైన ప్రతిపక్షానికి నాయకత్వం వహించే అవకాశం రాహుల్ గాంధీకి రాబోతుండటం కచ్చితంగా రాహుల్ బలమైన నేతగా ఎదగటానికి దారులుపడుతున్నట్లుగానే కనిపిస్తుంది. కానీ మహారాష్ట్ర, బీహార్ శాసనసభకి 2025లో జరిగే శాసనసభ ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపిస్తే రాహుల్ ఇమేజ్ మరింత పెరగడమే కాదు మోడీ ప్రభుత్వ సుస్థిరత ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు లేకపోలేదు. 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిని రాహుల్ గెలిపించలేకపోయినా మెరుగైన ఫలితాలు సాధించడంలో కీలక భూమిక పోషించి మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్‌గా నిలిచి భవిష్యత్తు విజయానికి బాటలు వేశారనే చెప్పాలి. బలహీనంగా ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం,ఇండియా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించే విధంగా చూడటం, మోడీ ప్రభుత్వ వైఫల్యాలలను ప్రజలలోకి తీసుకెళ్లడం రాహుల్‌గాంధీ ముందున్న అతిపెద్ద సవాళ్లు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# దక్షిణచైనాను ముంచెత్తుతున్న భారీ వర్షాలు



## ఇప్పటి వరకూ 53 మంది మృతి

**బీజింగ్, జూన్ 23:** దక్షిణచైనాలో వెల్లువెత్తిన వరదలు, భారీ వర్షాల్లో 53 మంది మృతిచెందారు. గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో వరదల కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండటంతో మరణాలు ఎక్కువ సంభవించినట్లు తేలింది. రానున్న రోజుల్లో మరింతగా వాతావరణం తీవ్ర స్థాయిలో ఉంటుందని, సురక్షితప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నారు. తొలిరోజు వరదలకే 38 మంది చనిపో యారు. మైయిఝో నగరంలో ఈ మరణాలు సంభవించినట్లు సిసిటివి వెల్లడించింది. మరో తొమ్మిది మంది మైయిఝోలోనే మరుసటిరోజు చనిపోయారని తేలింది. సగటు వర్షపాతం 199 మిల్లీమీటర్లుగా నమోదయింది. మొయిఝో నగరంలోనే 365.7 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. పింగ్యూవాన్ నగరంలో ఎనిమిది టౌన్‌షిప్‌లు నీటమునిగిపోయాయి. ఆదివారం మరింత తీవ్రస్థాయిలో వర్షాలు కురిసాయి. 356 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతి న్నాయి. వందకు పైగా వంతెనలు కూలిపోయినట్లు తేలింది. వ్యవసాయక్షేత్రాలన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. సోంగ్యువాన్ నదికి వచ్చిన భారీ వరదలు ఈ నష్టానికి ప్రధానకా రణంగా అధికారులు వెల్లడించారు. ఇటీవలికాలం లోనే నమోదయిన భారీ వరదలుగా అధికారులు వెల్లడించారు. జియావ్‌లింగ్ నగరంలోనే 502 మిలియన్ డాలర్ల నష్టం జరిగిందని, మెయిక్సి యన్ జిల్లాలో 1.06 బిలియన్ యువాన్ల నష్టంజరిగిందని అధికారులు చెప్పారు. హెనన్, అన్హుయి ప్రావిన్సుల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జియాంగ్సు ప్రావిన్స్ కోస్తా ప్రాంతం గ్యుయిఝోప్రావిన్స్ కూడా భారీ వర్షాలు వరదలకు తీవ్రంగా నష్టపోయినట్లు తేలింది. గతవారంలో కూడా దక్షిణప్రాంతంలోని ఫుజియాన్, గ్వాంగ్జుయి ప్రావిన్స్‌ల్లో భారీ వర్షాలు కురిసాయి. గ్వాంగ్‌డాంగ్‌ప్రావిన్స్‌లోనే ఎక్కువ మంది చనిపోవడంతోపాటు ఆస్తినష్టంకూడా ఎక్కువగానే ఉంది. ఫుజియాన్‌ప్రావిన్స్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది. పెద్దసంఖ్యలో ఇళ్లుకూలిపోయాయి. ఈప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోతున్నారు. ఈ వాతావరణం మరికొన్ని రోజులుంటుందని చైనా వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది.

# అయోవాలో భారీ వరదలు..నీట మునిగిన వందలాది ఇళ్లు



**న్యూయార్క్, జూన్ 23:** అమెరికాలోని అయోవా రాష్ట్రంలో దాదాపు వారం రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో చాలా కౌంటీలు జలమయమయ్యాయి. దీంతో భారీ సంఖ్యలో ప్రజలు ఇళ్లను వదిలి సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్తున్నారు. దాదాపు 4,200 మంది జీవించే రాక్‌వ్యాలీ ప్రాంతంలోని వందలాది ఇళ్లు పూర్తిగా నీట మునిగిపోయాయి. సమీపంలోని రాక్ నది పొంగిపొర్లుతోంది. ఇక్కడ చిక్కుకుపోయిన వారిని హెలికాప్టర్లు, బోట్లతో తరలిస్తున్నారు. భారీ వర్షాలపై మేయర్ కెవిన్ మాట్లాడుతూ.. శనివారంరాత్రి గంటన్నరలో నాలుగు అంగుళాల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న 21 కౌంటీల్లో విపత్తుగా గవర్నర్ కిమ్ రేనాల్డ్స్ ప్రకటించారు. సియూక్స్ కౌంటీలో ఎక్కడా వీధులు కనిపించడం లేదు. ఇక సౌత్ డకోటా రాష్ట్రంలో కూడా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విషయాన్ని గవర్నర్ క్రిస్టిన్ నొయిమ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆగ్నేయ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇక్కడ దాదాపు 18 అంగుళాల వర్షపాతం నమోదైంది. చాలావరకు జాతీయ రహదారులు జలమయమయ్యాయి. సియో క్స్‌ఫాల్‌లో 7అంగుళాల వర్షపాతం కురిసింది. ప్రస్తుతం వానలు కొంచెం తగ్గుముఖంపట్టినా అప్రమత్తంగా ఉండాల్సినఅవసరముందని నొయిమ్ అభిప్రాయపడ్డారు. సోమ,మంగళవారాల్లో ఇక్కడి నదులకు భారీగా వరద రావచ్చని హెచ్చరించారు. మరోవైపు అమెరికాలోని ఇతర ప్రాంతాల్లో హీట్‌వేవ్ కొనసాగుతోంది. 1936 తర్వాత ఆస్థాయిలో వేడిని చవి చూస్తున్నారు. వాషింగ్టన్ డిసిలో 37.8డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# బీహార్‌లో వరుసగా కూలిపోతున్న వంతెనలు?



## అవినీతివల్లేనా..కుట్రకోణమా?

**పాట్నా,జూన్ 23:** బీహార్‌లో వరుసగా వంతెనలు కుప్పకూలుతున్నాయి. ఇప్పటికే రెండుబ్రిడ్జిలు పేకమేడల్లా కూలిపోగా తాజాగా తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మాణదశలో ఉన్న మరో వంతెన కూలిపోయింది. ఎలాంటిప్రాణనష్టం సంభవించలేదు. వారంరోజుల వ్యవధిలో ఇది మూడోఘటన కావడం విశేషం. రాష్ట్రగ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మోతీహారి ప్రాంతంలో 1.5 కోట్ల ఖర్చుతో 16 మీటర్ల వంతెనను నిర్మిస్తున్నారు. నిర్మాణదశలో ఉన్నఈవంతెన కూలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీపక్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఈ వంతెన నిర్మాణానికి గతంలో స్థానికులు అడ్డుపడ్డారు. దీనితో వారే కూల్చేసి ఉంటారా అనేకోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న సివాన్‌జిల్లాలోని గండక్ కాలువపై నిర్మించిన వంతెన భారీ శబ్దంతో మూడురోజులక్రితమే కూలిపోయింది. సుమారు 40 ఏళ్లక్రితం నిర్మించారని సరైన నిర్వహణ లేకపోవడంతోనే వంతెన కూలిపోయిందని సమాచారం. మరోవైపు అరారియా జిల్లాలో బక్రానదిపై కోట్లఖర్చుచేసి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. దీనికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేసారు. వారంరోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో మూడువంతెనలు కూలిపోవడంతో అక్కడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాద వశాత్తూ కూలిపోయాయా లేదా ఎవరైనా కూల్చివేస్తున్నారా అనేకోణంలో కూడా అధికారులు దర్యాప్తుసాగిస్తున్నారు. బీహార్‌నేతలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ ఈ వంతెనల నిర్మాణంలో అవినీతి పెచ్చుమీరి నాసిరకం సామగ్రివల్లనే కూలిపోతున్నాయన్న భావన కూడా బీహారీల్లో వ్యక్తం అవుతోంది.

# ఢిల్లీ మొత్తం నా తండ్రిముందు తలవంచింది..

## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తనయుడి సంచలన వ్యాఖ్యలు



**భోపాల్, జూన్ 23:** కేంద్రవ్యవసాయ మంత్రి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్ కుమారుడు కార్తికేయసింగ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. లోక్‌సభ ఎన్నికల్లో విదిశ స్థానం నుంచి శివరాజ్ బంపర్ మెజార్టీతో విజయం సాధించడంతో ఢిల్లీమొత్తం నా తండ్రిముందు తలవంచింది అని వ్యాఖ్యలుచేసారు. తనతండ్రి సీఎంగా చాలా పాపులర్ అయిన వ్యక్తి అని ఆయన సీఎంగా లేకున్నా మరింత పాపులర్ అయ్యారన్నారు. బుద్ని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భైరండాలో జరిగిన బహిరంగసభలో కార్తికేయ సింగ్‌మాట్లాడుతూ ఎన్నికల్లో తన తండ్రికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఒక సందేశం పంపడంలో బుద్ని ప్రజలు అద్భుతంగా పనిచేసారని అన్నారు. అంతకు ముందు కూడా సీఎంగా మన నాయకుడు చౌహాన్ పాపులర్ వ్యక్తి. సీఎంగా లేకున్నా ఆయన మరింత పాపులర్ ఎందుకయ్యారో తెలియదు. ఇపుడు మన నాయకుడు భారీ విజయం సాధించిన తర్వాత ఈరోజు ఢిల్లీమొత్తం ఆయన ముందు తలవంచింది. అని కార్తికేయ సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీ ఆయన్ను గుర్తించిందని గౌరవించిందంటూ కేంద్రంలోని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తున్నది. కశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశంలోని టాప్ లీడర్లలో శిరాజ్‌సింగ్ చౌహాన్ కూడా ఒకరని అన్నారు. కార్తికేయ సింగ్ వ్యాఖ్యల విడియోను వివిధ పార్టీలనేతలు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో షేర్‌చేస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితు పట్వారి స్పందిస్తూ కార్తికేయసింగ్ వ్యాఖ్యలను చూస్తే బిజెపిలో అసమ్మతి భయం పెద్దనేతల తిరుగుబాటు భయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తగ్గిపోతున్నదని కుర్చీ కదిలిపోతున్నదని ఢిల్లీ భయపడుతున్నదని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి రాష్ట్రానికి నాలుగుసార్లు సీఎంగా చేసిన చౌహాన్‌ను కాదని మోహన్ యాదవ్‌ను రాష్ట్ర సీఎంగా చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కమలంపార్టీ శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మధ్యప్రదేశ్‌లోని విదిశ స్థానం కేటాయించింది. ఎన్నికల్లో ఆయన ఏకంగా 8.2 లక్షల కుపైగా భారీ ఓట్లమెజార్టీతోకాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. దీనితో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చౌహాన్‌కు వ్యవసాయశాఖ మంత్రి పదవి లభించింది. ఈపరిణామాలతోనే చౌహాన్‌కుమారుడు కార్తికేయసింగ్ ఈ వ్యాఖ్యలు చేసాడని పరిశీలకులు చెపుతున్నారు.

# కష్టకాలంలో మీరు చూపించినప్రేమ మరువలేను..

## వాయనాడు ప్రజలకు రాహుల్ ఉద్వేగభరితమైన లేఖ



**న్యూఢిల్లీ,జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో అటు రాయ్‌బరేలి, ఇటు వాయనాడు రెండు నియోజకవర్గాలనుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చివరకు తన కుటుంబ నియోజకవర్గం రాయ్‌బరేలినే ఎంచుకుని వాయనాడును వీడేందుకు నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇపుడు గాంధీ కుటుంబ ప్రతినిధిగా తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను వాయనాడు నుంచి పోటీకి నిలిపి రెండు నియోజకవర్గాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తనదేనని చెపుతున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం ఆయన వాయనాడు ప్రజలకు ఉద్వేగభరితమైన బహిరంగ లేఖను విడుదలచేసారు. నా కష్టకాలంలో నావెన్నంటి నిలిచి నాకు ఆశ్రయం ఇచ్చి, నాకు ఒక కుటుంబాన్ని ఇచ్చిన మీకు కృతజ్ఞతలు ఎలా చెప్పాలో కూడా నాకు మాటలు రావడంలేదని రాహుల్ తనలేఖలో వెల్లడించారు. వాయనాడు ప్రజలంతా నాకుటుంబమేనని, ప్రతి ఒక్కరికోసం నేను నిరంతరం పోరాటంచేస్తానని అన్నారు. ప్రతినిత్యం ఒకదాని వెంట తనను సవాళ్లు వెంటాడిన తరుణంలో నాకు అండగా నిలిచిన మీకు నేను రుణం తీర్చుకోలేనని రాహుల్ అన్నారు. వాయనాడును వదిలి పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రకటించేముందు నాకళ్లు కన్నీటితో నిండిపోయాయని ఎంతో బరువెక్కిన గుండెతో నిర్ణయం చెప్పాల్సి వచ్చిందన్నారు. 2019లో వాయనాడు సోదరసోదరీమణులతో నా మొదటి సమావేశం నాకు గుండెనిండా ఆశలు నింపిందని చెప్పిన రాహుల్ తాను ఇక్కడకు ఒక ఆగంతకునిగానే వచ్చినా తనపట్ల ఎంతో ఆదరణ ప్రేమాభిమానాలు చూపించారని పేర్కొన్నారు. తన విజయానికి వాయనాడులో భాష, మతం, ప్రాంతీయత అడ్డురాలేదని, ప్రజలంతా ఏకతాటిపై నిలిచి విజయాన్ని తెచ్చారన్నారు. కేరళను వరదలతో ముంచెత్తిన సమయంలోకూడా ప్రజలు నన్ను ఆదరించారని, ప్రాణాలు, ఆస్తులు, స్నేహితులు అందరినీ పోగొట్టుకున్నా ఆ తరుణంలోకూడా తనపట్ల ఎంతో ఆదరణ చూపించారన్నారు. మీరునాపై చల్లిన పూల వర్షాన్ని ప్రేమతో చేసుకున్న ఆలింగనాలను ఎప్పటికీ మరిచిపోనని, యువ బాలికలు తన ప్రసంగాన్ని ఎంతో సమర్థవంతంగా కేరళ భాష లోకి తర్జుమాచేసి తనకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. మిమ్మల్ని వీడివెళ్లిపోతున్నానని భావించ వద్దని, నాసోదరి ప్రియాంకగాంధీ వాద్రా మీతరపున పార్లమెంటు ప్రతినిధిగా వస్తున్నదన్నారు.

# ఢిల్లీ హైకోర్టు స్టే ఉత్తర్వులపై సుప్రీంలో కేజ్రీవాల్ పిటిషన్

**న్యూఢిల్లీ, జూన్ 23:** లిక్కర్‌పాలసీ కేసులో దిగువ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం తలుపులు తట్టారు. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు



చేయడాన్ని ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసారు. కొద్దిగంటలకే ఢిల్లీలోని తీహార్‌జైలునుంచి విడుదలవుతారని భావిస్తున్న తరుణంలోనే ఢిల్లీ హైకోర్టులు స్టే విధించడంతో ఆప్ నేతలకు షాక్ తగిలింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కేజ్రీవాల్ న్యాయవాదులు తమ పిటిషన్‌ను సోమవారమే విచారించాలని అభ్యర్థించారు. మనీలాండరింగ్ ఆరోపణలపై కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. 100 కోట్లకు పైగా ముడుపులు అందాయని, ఈ లిక్కర్‌పాలసీలో లిక్కర్ లాబీ నుంచి భారీగా ముడుపులు అందాయని కేజ్రీవాల్‌పై ఆరోపణలు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ ముడుపుల సొమ్ములను గోవా ఎన్నికలకోసం వినియోగించారని ఈడీ, సిబిఐలు ఆరో పించాయి. గత మార్చి 21వ తేదీనుంచి కేజ్రీ వాల్ జైలులోనే ఉన్నారు. అంతకుముందు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్‌కూడా ఇచ్చింది. తిరిగిజూన్ 2వ తేదీ ఆయన మళ్లీ లొంగిపోయి తీహార్‌జైలుకు వెళ్లారు.

# లైంగిక వేధింపుల కేసులో ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు అరెస్టు



**బెంగళూరు, జూన్ 23:** ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు జెడి(ఎస్) ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసులో హాసన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. హాసన్ జిల్లాలోని హోలెనరసిపుర పోలీసు స్టేషన్‌లో జెడిఎస్ కార్యకర్త చేతన్.. సూరజ్ రేవణ్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు సూరజ్ రేవణ్ణను అరెస్టు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించడాన్ని ఆయన తిరస్కరించడంతో పోలీసులు సూరజ్‌ను బెంగళూరు తీసుకువచ్చారు. ఆదివారం ఆయనకు పొటెన్సీ పరీక్ష నిర్వహించనున్నారు. తనపై సూరజ్ రేవణ్ణ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు జెడిఎస్ కార్యకర్త చేతన్, మరో వ్యక్తి హోలెనరసిపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 'సూరజ్ ఫామ్ హౌస్‌లో ఈ నెల 16న నాపై లైంగికంగా దాడి చేశాడు. బదులుగా నాకు రాజకీయంగా ఎదగడానికి సాయం చేస్తానని బలవంతంగా లైంగిక దాడికి దిగాడు. ఈ ఘటన జరిగిన తర్వాత సూరజ్‌కు మెసేజ్ చేస్తే 'ఏంకాదు. అంతా సర్దుకుంటుంది' అని రిప్లై ఇచ్చాడు' అని కార్యకర్త చేతన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదుపై స్పందించిన సూరజ్, అతని స్నేహితుడు శివకుమార్ తమను బ్లాక్‌మెయిల్ చేయడానికి చేతన్, మరో వ్యక్తి అసత్య లైంగిక ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేశారని అన్నారు. చేతన్ అనే వ్యక్తి తమతో స్నేహంగా ఉంటూ ఉద్యోగం కావాలి కోరితే ఉద్యోగం కోసమనే తాను సూరజ్‌ను పరిచయం చేశానని శివకుమార్ తెలిపారు.

# వారసుడిని ప్రకటించిన బిఎస్పీ అధినేత్రి మాయావతి




**లక్నో,జూన్ 23:** ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం బిఎస్పీ అధినేత్రి మాయావతి తన వారసుడిగా మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను తిరిగి నియమించారు. పార్టీ జాతీయ సమన్వయకర్త బాధ్యతలుకూడా ఆతడికి అప్పగించారు.ఆదివారం లక్నోలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ అంశం ప్రకటించారు. 2019లో సమాజ్‌వాదీ పార్టీతో తెగతెంపులు చేసుకున్న తర్వాత పార్టీ పటిష్టంపై మాయావతిదృష్టిపెట్టారు. మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బిఎస్పీ జాతీయ సమన్వ యకర్తగా నియమించారు. గత ఏడాది డిసెం బరులో తన రాజకీయ వారసుడిగా ఆతడిని ఎంపికచేసారు. కాగా ఈ ఏడాది మేనెలలో మా యావతి ఆకస్మిక నిర్ణయం తీసుకుని జాతీయ సమన్వయకర్త పదవినుంచి, వారసుడిగాను ఆకాష్ ఆనంద్‌ను తొలగించారు. రాజకీయ పరిపక్వత వచ్చేవరకూ ఆ పదవులనుంచి తొలగిస్తున్నట్లు సోషల్‌మీడియాలో ప్రకటించారు. ఈ నిర్ణయంపై బిఎస్పీ నేతలు ఆశ్చర్యపోయారు. మరోవైపు 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్పీ 10 సీట్లు దక్కించుకుంది.అయితే ఈ సారి ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోలేక పోయింది. ఈ నేపథ్యంలో మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మరోసారి జాతీయ సమన్వయకర్తగా నియమించడంతోపాటు తన వారసుడిగా కూడా మాయావతి ప్రకటించారు.

# పూర్తిస్థాయి నీటిని విడుదలచేసేంతవరకూ దీక్ష ఆగదు

## ఢిల్లీ మంత్రి అతిశీ కొనసాగిస్తున్న నిరవధిక దీక్ష



**ఢిల్లీ,జూన్ 23:** దేశ రాజధాని నగరం ఢిల్లీకి తాగు నీటినివిడుదలచేసే బ్యారేజి గేట్లను హరియానా ప్రభుత్వం మూసివేసిందని ఢిల్లీ జలవనరుల మంత్రి అతిశి అన్నారు. హత్నికుండ్ బ్యారేజి నిండా నీరున్నా విడుదలచేయడంలేదని ఆరోపించారు. వాటాప్రకారం దక్కాల్సిన నీటిని విడుదల చేసేంతవరకూ నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టంచేసారు. దేశరాజధానికి హరియానానుంచి పూర్తిస్థాయిలో నీటినివిడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడితెచ్చేందుకు అతిశి చేపట్టిన దీక్ష మూడోరోజుకు చేరింది. ఢిల్లీకి అందాల్సిన నీటికంటే 100 ఎంజిడి తక్కువగా హరియాణా ప్రభుత్వం విడుదలచేస్తోంది. దీనితో సుమారు 28 లక్షలమంది ప్రజలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయని ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఢిల్లీకి రావాల్సిన తాగునీటిని విడుదలచేయాలని కోరుతూ ఆతిశీ మూడు రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. దక్షిణ ఢిల్లీలోని భోగల్‌లో చేపట్టిన ఈ దీక్షలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా కోసం ఉత్తరప్రదేశ్, హరియాణాలపై ఢిల్లీ ఆధారపడుతోంది. వాటాప్రకారం హరియానానుంచి ఢిల్లీకి 613 ఎంజిడి నీళ్లు రావాలి. కానీ హరియానా 513 మిలియన్ గ్యాలన్లను మాత్రమే విడుదల చేస్తోందని ఆప్‌నేతలు ఆరోపిస్తున్నారు.



# లండన్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ మాల్యా వివాహం

**లండన్, జూన్ 23:** లిక్కర్ దిగ్గజంగా పేరొందిన విజయ్‌మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా వివాహం శనివారం లండన్ సమీపంలోని ఓ విలాసవంతమైన ఎస్టేట్‌లో జరిగింది. తన స్నేహితురాలు జాస్మిన్‌తో ఉంగరాలు మార్చుకుని జూనియర్ మాల్యా వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ అంశాన్ని ఆమె ఇన్‌స్టా పోస్టులో తెలిపారు. వారిద్దరి కామన్‌ఫ్రెండ్ కూడా వెడ్డింగ్ చిత్రం పోస్టుచేసారు. సన్నిహితులు మాత్రమే ఈ వివాహానికి హాజరయ్యారు. అమెరికా నటి ఇమ్మెహార్ట్ కూడా అతిథుల్లో ఉన్నారు. ఆమె వధూవరులిద్దరికీ స్నేహితురాలు. తన వివాహంపై సిద్ధార్థ్ ఇటీవలే ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. 2023లో జరిగిన హాలోవిన్ సంబరాల్లో జాస్మిన్‌కు ప్రపోజ్‌చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన చిత్రాలు జూనియర్ మాల్యా ఇన్‌స్టాలో ఉన్నాయి. వీటిలో జాస్మిన్ మాంత్రికురాలి డ్రెస్‌లో ఉండగా సిద్ధార్థ్ హాలోవిన్ పంప్‌కిన్ డ్రెస్ ధరించాడు. ఇక హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో ఉన్న లేడీవాక్ ఎస్టేట్‌లో సిద్ధార్థ్ జాస్మిన్ వివాహం జరిగింది. ఈ ఎస్టేట్‌ను విజయ్‌మాల్యా 2015లో కొనుగోలుచేసారు. అప్పట్లో దీనికి ఆయన 14 మిలియన్ డాలర్లు చెల్లించాఉ. గతంలో ఈఎస్టేట్ ఎఫ్‌వన్‌రేసింగ్ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ తండ్రి ఆంటోనిపేరిట ఉండేది. మాల్యాకొనుగోలు తర్వాత దీనితో రెండేళ్లపాటు మార్పులు జరిగాయి. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్ మూడుప్రధాన భవనాలు, పలు ఔట్ హౌస్‌లు స్విమ్మింగ్ పూల్స్, టెన్నిస్ కోర్టులున్నాయి. ఇక్కడున్న గ్యారేజిలో మాల్యాకు చెందిన విలాసవంతమైన కార్లు కనిపిస్తుంటాయి. ఆయన కొనుగోలు చేసిన తర్వాత చాలామంది కళాకారులు, నిర్మాణరంగ నిపుణులు ఆభవనం సందర్శించి మార్పులు చేసినట్లు స్థానికులు చెపుతున్నారు.

# మహిళా కానిస్టేబుల్‌తో ఎఫైర్ కానిస్టేబుల్ స్థాయికి డిమోట్ అయిన డిఎస్పీ




**లక్నో, జూన్ 23:** ఓ మహిళా కానిస్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకున్న డిఎస్పికి ఉత్తరప్రదేశ్ పోలీసులు బుద్ధిచెప్పారు. ఆతడిని కానిస్టేబుల్ స్థాయికి డిమోట్‌చేస్తూ ఆదేశాలు జారీచేసారు. అయితే మహిళా కానిస్టేబుల్‌తోపాటు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన మూడేళ్ల తర్వాత ఇదంతా జరగడం గమనార్హం. కృపాశధంకర్ కనౌజియా కానిస్టేబుల్‌స్థాయినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ డిఎస్పీస్థాయికి ఎదిగాడు. కాగా 2021లో ఉన్నవ్‌లోనిబిఘాపూర్‌లో సర్కిల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించేవారు. ఆసమయంలో కుటుంబ కారణాలు చెప్పి లీవ్‌పెట్టారు. ఇంటికి వెళ్లడానికి బదులు ఓ మహిళా కానిస్టేబుల్‌తో కలిసి కాన్పూర్‌లోని హోటల్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో వ్యక్తిగత అధికారిక ఫోన్లను స్విచాఫ్‌చేసాడు. దీనితోభర్త ఇంటికి రాకపోగా ఫోన్లు కలవకపోవడంతో ఏం జరిగిందోనని భయపడిపోయిన ఆతని భార్య జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. అయితే ఫోన్ లొకేషన్ ఆధారంగా కాన్పూర్‌లోని ఒక హోటల్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవాక్కయ్యారు. మహిళా కానిస్టేబుల్‌తో ఏకాంతంగా గడుపుతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఉన్నతాధికారి మహిళా కానిస్టేబుల్‌తో ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు విచారణకు ఆదేశించారు. సీసీటీవీ ఫుటేజితోపాటు ఇతర ఆధారాలు సేకరించిన అధికారులు అతడిపై క్రమశిక్షణా రాహిత్యం కింద కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా డీఎస్పీగా ఉన్న అతడిని గోరఖ్‌పూర్‌లోని 26వ ప్రావిన్షియల్ ఆర్మ్‌డ్ కానిస్టేబులరీ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా డిమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

# మంత్రి విజయ్‌వర్గియా అనుచరునిపై కాల్పులు

**ఇండోర్, జూన్ 23:** ఇండోర్‌లో బిజెపి నాయకుడిపై దుండగులు కాల్పులుజరిపారు. మరణించిన మోను కల్యాణె అనే నేత కేబినెట్‌మంత్రి కైలాష్ విజయ్‌వర్గియ సహాయకుడుగా ఉన్నారు. అత్యంత సన్నిహితుడు కూడా. ఎంజిరోడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిమన్‌బాగ్ కూడలివద్ద నిందితులు అర్ధరాత్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. బిజెపినేత హత్యానంతరం ఘటనా స్థలానికి పెద్ద ఎత్తున బిజెపి నేతలు చేరారు. ఈ వ్యవహారం అంతా పాతకక్షలేనని చెపుతున్నారు. నిందితుడిని పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసేందుకు పలుచోట్ల దాడులునిర్వహిస్తున్నారు. మరణించినమోను కళ్యాణే భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు. అసెంబ్లీ ఎన్నికల్లో గోలుశుక్లా కైలాష్ విజయ్ వర్గియాలకోసం పనిచేసారు. మోను బిజెపి ప్రతి కార్యక్రమం లోనూ ఉండేవాడు. ఇంటిపక్కనే ఉంటున్న దుండగులు ఆతడిని హత్య చేసినట్లు చెపుతున్నారు. మోను ప్రతి ఏటా కుంకుమ యాత్రకు వెళ్లేవాడు. ఈ ఉదయం కూడా కుంకమ యాత్ర జరిగింది. మోను యాత్రకోసం రాత్రిపూట బ్యానర్లు, పోస్టర్లు అంటించారు. రాత్రి మూడు గంటల సమయంలో ఇద్దరు దుండగులు అతి సమీపంనుంచి కాల్పులు జరిపారని తెలుస్తోంది. హత్యవెనుక చిమన్‌బాగ్ ఉషా ఫటక్‌కు చెందిన పియూష్, అర్జున్‌పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం వీరిద్దరూ పరారీలో ఉన్నారు. వారి ఆచూకీకోసం పోలీసులు పలుచోట్ల దాడులు చేస్తున్నారు. నిందితులు పలుచోట్ల కాల్పులు జరిపితే వాటిలో ఒకటి మోనుకు తగిలింది. ఘటనానంతరం ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.



# ప్రజాసేవ లక్ష్యంగా యువజన కాంగ్రెస్‌తో నాయకత్వ శిక్షణ

## కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా ఎదగడానికి వేదిక

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్



ఆదివారం ఇందిరాభవన్‌లో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజాసేవ కోసం రాజకీయ నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ నాయకత్వ శిక్షణ ఇచ్చే వేదిక అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఇందిరా భవన్‌లో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థి, యూత్ విభాగాల నాయకులు ప్రజాసమస్యలు అధ్యయనం చేస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకొంటారని అందువల్లనే సమాజంలో అనేక వైరుధ్యాలను, సమస్యలను సులువుగా ఆకళింపు చేసుకొని ప్రజలకు మార్గదర్శకులుగా మంచి నాయకత్వంతో ఎదుగుతారని కితాబు ఇచ్చారు. యువత సమస్యలపై శివసేనారెడ్డికి మంచి పట్టుఉందని రాజీలేని పోరాటం చేయడం వల్లే ఆయన కారణంగా ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. యువత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంకు యూత్ కాంగ్రెస్ సహకరించాలని సూచించారు. యువతకు విద్యార్థులకు రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ మంచి అవకాశాలు ఇస్తుందని ఎందరో విద్యార్థి యువజన నాయకులు ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర మంత్రులుగా ఎదిగారని ఆయన గుర్తుచేశారు . యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో రాజకీయాల్లో ఎదుగాలని హితవు చెప్పారు. ప్రజలకు దగ్గరగా ఉండాలని పార్టీకి ప్రభుత్వంకు వారదులుగా విద్యార్థులు యువకులు పనిచేయాలని ఆయన కోరారు. యువజన కాంగ్రెస్ సంజయ్‌గాంధీ మదిలోంచి పురుడు పోసుకుందని ఆనాటి నుంచి దినదినం ప్రజల్లో యువజకాంగ్రెస్ నాయకులు ఉంటూ ప్రజలకు మార్గనిర్దేశకులుగా పనిచేశారని ఆయన గుర్తుచేసుకున్నారు.

# నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

## మధ్యాహ్నం 2 గంటలకు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. మధ్నాహ్నం 2 గంటలకు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి చూసుకోవచ్చని తెలిపారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 24 నుంచి జూన్ 3 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ నెల 5 నుంచి ప్రారంభించిన మూల్యాంకనం ఈ నెల 17తో ముగిసింది. మూల్యాంకనం ముగిసిన అనంతరం వారం రోజులపాటు మూల్యాంకన అనంతరం కార్యక్రమాలను పూర్తి చేసుకొని నేడు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 27 నుంచి ఈఏపీ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రారంభం కానుండగా.. 29 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఈఏపీ సెట్ కౌన్సెలింగ్ కంటే ముందుగానే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తే విద్యార్థులకి ఇబ్బంది ఉండదని భావించిన ఇంటర్ బోర్డు అధికారులు నేడు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 90 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

# బిజెపి కార్యాలయంలో బలిదాన్ దివస్

## డా.శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నేతలు

## దేశ సమగ్రత, సమైక్యత కోసం బిజెపి శ్రమిస్తుంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డా.లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌తివారీ, బిజెపి తమిళనాడు సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలు డా.విజయరామారావు, ఎండల లక్ష్మీనారాయణ, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, ఆకుల విజయతో పాటు పలువురు నేతలు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో భయకరమైన ఆర్టికల్ 370 విధానాన్ని అవలంబిస్తున్నప్పుడు దానిని విభేదించి డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. భారతీయ జనసంఘ్ పేరుతో రాజకీయ పార్టీ పెట్టి ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారన్నారు. ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు చిహ్నాలు ఉండకూడదనే నినాదంతో ఆర్టికల్ 370 రద్దుకోసం ఉద్యమించారన్నారు. అప్పుడు దేశానికి జవహర్‌లాల్‌నెహ్రూ ప్రధానిగా ఉంటే జమ్ము కశ్మీర్‌కు షేక్ అబ్దుల్లా ప్రధానిగా ఉండేవారు అన్నారు. నాడు దేశంలో మూడు రంగుల జెండా ఉంటే, జమ్ము కశ్మీర్‌లో ప్రత్యేక జెండా ఉండేదన్నారు దేశంలో అంబేడ్కర్ రాజ్యాంగా ఉంటే, జమ్ములో జిన్నా రాజ్యాంగం ఉండేదన్నారు. దానికి వ్యతిరేకంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్‌సంఘ అధ్యక్షులుగా పోరాటం చేసి అరెస్టు కావడంలో జైలులోనే బలిదానం చేశారన్నారు. దేశసమగ్రత, సమైక్యత కోసం బిజెపి పనిచేస్తుందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులుఅర్పించి, వారి సేవలను త్యాగాలను స్మరించుకున్నామన్నారు. 75 యేళ్ల తరువాత దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ లక్ష్యం నెరవేరిందన్నారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుచేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నా మన్నారు. బిజెపి కార్యకర్తలు దేశం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ రోజు బిజెపి కార్యకర్తలు శ్యాంముఖర్జీకి ఘన నివాళులు అర్పించారన్నారు.

# బెల్టు దుకాణాలపై కొనసాగుతున్న టాస్క్‌ఫోర్స్ దాడులు

## భారీగా మద్యం బాటిళ్ల పట్టివేత

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జంట నగరాల్లో మద్యం దుకాణాలకు అనుబంధంగా పలు చోట్ల కొనసాగుతున్న బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇటీవల పాతబస్తీతో పాటు తూర్పు మండల పరిధిలో పలు ప్రాంతాలలోని బెల్టు దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా మద్యం బాటిళ్లను పటుకోవడంతో పాటు పలువురిని అరెస్టు చేయడం తెలిసిందే. తాజాగా శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు బంజారాహిల్స్, బోరబండ, చిక్కడపల్లి పోలీసు స్టేషన్ల పరిధుల్లో గల బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించి 48 లీటర్ల మద్యం బాటిళ్లను జప్తు చేశారు. ఈ సందర్భంగా బంజా రాహిల్స్‌లోని ఇందిరా నగర్‌లో చిట్లూరి శ్రీనివాస్, బోరబండలోని వినాయక నగర్‌లో నరసింహా, రామాంత పూర్‌లో మల్లేష్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ముగ్గురు బెల్టు దుకాణాల నిర్వాహకులుగా తేలింది. ఆయా ప్రాంతాలలోని మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల తరపున వీరు బెల్టు దుకాణాలను నడుపుతూ రాత్రి వేళల్లో అధిక ధరలకు మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి 48 లీటర్ల మద్యం బాటిళ్లను జప్తు చేశారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మి పెరుమాళ్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. నగరంలో బెల్టు దుకాణాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని డిసిపి కోరారు.

# నేటితో పాలిసెట్-2024 కౌన్సెలింగ్ దరఖాస్తు గడువు ఆఖరు

## రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్..

## 27 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 30న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా వివరాలను అప్‌లోడ్ చేయడానికి నేటి(సోమవారం జూన్ 24)తో గడువు ముగియనుంది. రేపటి(మంగళవారం)తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియనుంది.

ఈ నెల 20 నుంచి దరఖాస్తులకి అవకాశం కల్పించగా.. శనివారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. మొదటి రోజు 5760 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరుకాగా.. రెండో రోజు 8107 మంది హాజరయ్యారు. ఇప్పటి వరకు 13,867 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. ఈ నెల 25 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లను కూడా శనివారం నుంచే ప్రారంభించగా.. మొదటి రోజు 911 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఇప్పటి వరకు 3022 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. పాలీసెట్ -2024 పరీక్షకి రాష్ట్ర వ్యాప్తంగా 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 46,313 మంది పరీక్షకి హాజరు కాగా అందులో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి బాలికలు 36,496 మంది పరీక్షకి హాజరు కాగా వారిలో 32,459 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారు కౌన్సెలింగ్‌లో పాల్గొంటున్నారు.

# నేడు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇందిరాభవన్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు జరుగబోతుందని దీనికి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షత వహిస్తారని మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ కో ఆర్డినేటర్ నీలం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షులు, సేట్ వైస్ ప్రసిడెంట్లు, జనలర్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, బ్లాక్‌సెక్రటరీలు, ప్రసిడెంట్లు, డివిజన్ ప్రసిడెంట్లు, సెక్రటరీలు, మండల ప్రెసిడెంట్లు, సెక్రటీరీలు అందరు మహిళా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు సర్వసభ్యసమావేశానికి హాజరుకావాలని పద్మ సూచించారు.

# ఎస్సీ గురుకులాల్లో కొలిక్కి వచ్చిన ఉద్యోగుల కేటాయింపు

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల సొసైటీ పరిధిలో కూడా ఉద్యోగుల కేటాయింపు కసరత్తు దాదాపు ఒక కొలిక్కి వచ్చింది. ఒకటి రెండు రోజుల్లో ఈ సొసైటీ కూడా ఉద్యోగుల కేటాయింపులకు సంబధించిన ఉత్తర్వులు విడుదల కానున్నాయి. కోర్టుల్లో పిటీషన్ వేసిన వారిని మినహాయిస్తూ మిగిలిన ఉద్యోగులను నూతన జోనల్ విధానానికి అనుగుణంగా జిల్లా, జోనల్, మల్టీజోన్ కేటగిరీలను కేటాయిస్తూ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల సొసైటీలు చర్యలు వేగవంతం చేశాయి. ఈ మేరకు ఉద్యోగులు కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసి, వాటికి సంబంధించి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# బొగ్గు గనుల వేలం ఆపాలి.. జాతి సంపదను కాపాడండి

## ప్రధాని నరేంద్రమోడీకి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 23, ప్రభాతవార్త:** దేశంలో 60 బొగ్గు గనుల వేలం వేయడాన్ని వెంటనే ఆపాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఒక లేఖ రాశారు.

ఈ విషయంపై పార్లమెంట్‌లో చర్చిస్తామని, వీటిని సింగరేణి సంస్థకు అప్పగించాలని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు, పార్లమెంట్ సభ్యులు జోక్యం చేసుకుని బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని విజ్ఞప్తి చేశారు. వేలాన్ని అపడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ పెంచాలని, దశల వారిగా వేలం వేయడం వల్ల జాతి సంపదను ప్రైవేటు బడా పారిశ్రామిక వేత్తల చేతుల్లో పెట్టి చట్టబద్ధంగా దోచుకోవడానికి లైసెన్స్ ఇవ్వడమేనని, వేలం వేయడం ప్రైవేటికరణలో కుట్రలో భాగమేనని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఇలా ప్రైవేటికరణ చేయడంతో రాజ్యాంగ బద్ధమైన ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఇక రిజర్వేషన్‌లు ఉండవని, అలాగే లక్షలాది ఉద్యోగాలు వీరికి దక్కవని, ఇది కూడా కుట్రలో భాగమేనని, జాతి సంపదను బడా కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు.

# నీట్, నెట్ అవకతవకలపై జ్యుడీషియల్ కమిటీతో విచారణ జరపాలి

## రాష్ట్ర విద్యాపరిరక్షణ కమిటీ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 23, ప్రభాతవార్త:** నీట్, నెట్ అవకతవకలపై సిబిఐతో కాకుండా, సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ జరిపించాలని, నీట్ యుజిసి-నెట్ పరీక్షలలో తీవ్రమైన అవకతవకలకు పాల్పడిన ఎన్‌టిఏ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నీట్ సియు సెట్ లాంటి కేంద్రీకృత పరీక్షలను రద్దు చేసి, గతంలో మాదిరిగా వాటి నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు, విశ్వ విద్యాలయాలకు అప్పగించాలని కమిటీ కోరింది.

ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్, కార్య నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారాయణ తదితరులు మాట్లాడుతూ కేంద్రీకృత పరీక్షలకు కారణమైన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక విద్యా విధానాన్ని తయారు చేయాలని కోరారు.

ఆగస్టు 15వ తేదీలోగా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కొరత, టీచర్ల కొరత, మానిటరింగ్ వ్యవస్థ కుప్పకూలడం లాంటి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, విద్యా వాలంటీర్లను, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియమించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వాచ్‌మెన్‌ను నియమించాలని, విద్యా వ్యవస్థలోకి నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ చొరబాటును నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులను, ప్రజలను సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమ నిర్మాణం చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు నారాయణ, కిష్టప్ప, అశోక్‌కుమార్, సోమయ్య, రవిచందర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి తలసాని కుటుంబసభ్యులను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 23, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. మోండా డివిజన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10న మరణించారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లి రాధిక కాలనీ శంకర్ యాదవ్ నివాసానికి వచ్చి ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు మాతృ మూర్తి లలితాబాయి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

# నానాటికి అదృశ్యమవుతున్న తెలుగు

## ఒకే మాతృభాష అయినా ఎందుకు విడిపోయామో ఆలోచించుకోవాలి: ఎస్వీయు మాజీ విసి ఆచార్య కొలకనూరి ఇనాక్

## ఘనంగా 'తెలుగు కవితా వైభవం' దశాబ్ది వేడుకలు



డా. డి.పద్మజను కవిరాణి బిరుదుతో సన్మానించిన దృశ్యం, చిత్రంలలో గౌరీశంకర్, బడేసాబ్, నాళేశ్వరం శంకరం తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 23, ప్రభాతవార్త :** తెలుగుభాషను రక్షించుకోవాలన్న సాహితీ మూర్తుల భావన, సంకల్పబలం, ఆలోచన చాలా గొప్పదని, అయితే ఒక్క మాతృభాషను మాట్లాడుకునే తెలుగువారమైన మనం ఎందుకు రెండుగా విడిపోయామో ఆలోచించు కోవాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ సూచించారు. ఇందుకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల్లో తెలుగు చెబుతున్న విషయాన్ని చాలామంది మాట్లాడారు కానీ రెండురాష్ట్రాల్లో ఉన్న తెలుగు ఉన్నటువంటి ప్రాంగణం చాలా విశిష్టమైనదని, అక్కడ కూడా దీని గురించి ఆలోచించాల్సి అవసరముం దన్నారు. తెలుగు పాఠశాలలు రెండువిధాలుగా ఉన్నాయని, అవి పేదవాడు చదువుకొనేవి, సంపన్నులు చదువుకొనే సంస్థలు... సంపన్నుల సంస్థల్లో ఆంగ్లంతోపాటు సంస్కృతం, పేదల సంస్థల్లో కేవలం తెలుగు ఉండేదని, గత 5 ఏళ్లల్లో తెలుగు కనబడకుండా పోయింది.. మళ్లీ కనబడేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. డబ్బులతో రాజకీయాలు నడుస్తున్న నేటికాలంలో ఎన్నికైనవారు డబ్బులు రాబట్టుకోవడానికి తప్ప తెలుగుభాషాభివృద్ధి కృషిచేస్తారా? అన్నారు. నేడు సంస్కృతి, ఉర్దూ, ఆంగ్లం, పోర్చుగ్రీసు దచ్చు పదాలు లేకుండా తెలుగు మాట్లాడడం, వ్రాయాలనుకొంటే సంకల్పం గొప్పదే తప్ప సాధ్యాసాధ్యాలు ఆలోచించుకోవాలన్నారు. తెలుగును ఎలా అభివృద్ధి చేసుకోవాలో సమగ్రంగా సుదీర్ఘంగా అన్నివిధాలా సమాలోచన చేసుకోవాల్సిన అవసరముందని విన్నవించారు. తెలుగు వైభవాన్ని కాపాడుకోవడం కోసం ఈ సంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, తెలుగు కవితా వైభవం (తెలుగు అభివృద్ధి సమితి) సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం మేక రవీంద్ర సభాధ్యక్షతన జరిగిన తెలుగు కవితా వైభవం-దశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథులు డా. టి.గౌరీశంకర్, డా. నాళేశ్వరం శంకరం, పి.బడేసాబ్, డా. డి.పద్మావతి, దైవజ్ఞశర్మ, పి.మాసుంబి, ఉపేందర్ రావు, డా. చొప్పదండి రాధ తదితరులతో కలిసి పి.కోదండ రామయ్య, డా. అర్ధచంద్రప్రకాష్‌రెడ్డి, పి.బడేసాబ్, డా. నాళేశ్వరం శంకరం తదితర 12మందిని ఘనంగా సత్కరించి తెలుగుబంధు బిరుదు ప్రదానం; ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త డా. దేవులపల్లి పద్మజ, మేక రవీంద్ర, అంజయ్యగౌడ్ తదితర 22 మందిని ఘనంగా సన్మానించి ఒకరోజు కవిరాణి-కవిరాజు బిరుదు ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాభినందనలు తెలిపారు.

# స్నాచింగ్ ఘటనలో ఇద్దరి అరెస్టు

## పోలీసు కాల్పుల్లో నేరగాడి కాలికి గాయం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని గోపాలపురంలో గురువారం అర్ధరాత్రి జరిగిన స్నాచింగ్ ఘటనలో పోలీసు కాల్పుల్లో గాయపడిన ఓ నేరగాడితో పాటు అతని సహచర నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరు పాత నేరగాళ్లుగా తేలింది. వీరి వద్ద నుంచి రెండు కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన మసూద్ ఉర్ రహమాన్ (31) ఒక డ్రైవర్. ఇతని మిత్రుడు భోలక్‌పూర్‌కు చెందిన ఫజల్ ఉర్ రహమాన్ (22) స్క్రాప్ వ్యాపారి. వీరిద్దరు తమ వృత్తిలో ఆశించినంత సంపాదన లేక పోవడంతో పక్కదారి పట్టారు. నేరాలబాట పట్టి స్నాచింగ్‌లకు పాల్పడసాగారు. ఇంతకు ముందు శివార్లలోని మైలార్‌దేవుపల్లిలో రెండు, నాచారంలో ఒకచోట నేరాలకు పాల్పడగా ఆ కేసులో వీరిద్దరు అరెస్టయ్యారు. పోలీసులకు పలుమార్లు అరెస్టయి జైలుకు వెళ్లినా వీరిద్దరు తమ తీరును మార్చుకోకుండా నేరాలను కొనసాగించసాగారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ రాత్రి మసూద్ ఉర్ రహమాన్ తన సహచరుడు ఫజల్ ఉర్ రహమాన్‌ను వెంట రమ్మని పిలిచి స్నాచింగ్‌కు పథకం వేశాడు. అనంతరం ఇద్దరు కలిసి మలక్‌పేట్‌లోని స్వాగత్ బార్ వద్ద బయట నిలిపివున్న ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి దీనిపై భోలక్‌పూర్ వద్దకు వచ్చారు. అక్కడ చోరీ వాహనాన్ని వదిలేసి మరో ద్విచక్ర వాహనంపై అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద బయట రోడ్డు పై వెళుతున్న వ్యక్తిపై దాడిచేసి అతని వద్ద వున్న సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. ఈ సందర్భంగా బాధితుడు కేకలు వేయగా అక్కడే వున్న కొద్దిపాటి జనం గుమికూడగా ఇదే సమయంలో అదే ప్రాంతంలో వున్న గస్తీ పోలీసులు దీనిని గమనించి వచ్చేలోపు ఇద్దరు నేరగాళ్లు చోరీ చేసిన సెల్‌ఫోన్‌తో ప్యాట్నీ వైపు పారిపోయారు. అయితే గస్తీ పోలీసులు ద్విచక్ర వాహనంపై పారిపోతున్న నేరగాళ్లను వెంబడించి ప్యాట్నీ వద్ద ఆపేందుకు ప్రయత్నించగా వారు వేగంగా పారిపోతూ పోలీసులను వేటకొడవలి, పెద్దకత్తితో బెదిరించి, తమ జోలికి వస్తే చంపేస్తామని హెచ్చరించారు. దీంతో గస్తీ పోలీసుల్లో ఓ కానిస్టేబుల్ నేరగాళ్లు పారిపోతున్న ద్విచక్ర వాహనం టైర్‌పై కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ మసూద్ ఉర్ రహమాన్ కుడి కాలి కింది భాగంలో దూసుకుపోయింది. అయినప్పటికీ మరో నేరగాడు ఫజల్ వాహనాన్ని నడపడంతో పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోయారు. గస్తీ పోలీసులు మరో రౌండ్‌కాల్పులు జరిపినా ప్రయోజనం లేకుండా పోయింది. ఉత్తర మండల పోలీసులు ఇదే సమయంలో పారిపోయిన ఇద్దరు నిందితులను ఆదివారం భోలక్‌పూర్‌లో అరెస్టు చేసి ద్విచక్ర వాహనంతోపాటు మరో ద్విచక్ర వాహనం రెండు కత్తులు, మరో రెండు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. గాయపడ్డ మసూద్ ఉర్ రహమాన్ ఆరోగ్యం నిలకడగానే వుందని వైద్యులు తెలిపారు.

# రాష్ట్రంలో ఆగని వరుస నేరాలు

### పలు నేరాల్లో కానవచ్చిన పోలీసుల వైఫల్యం

### కొందరిపై వేటు పడినా మసకబారిన పోలీసు శాఖ ప్రతిష్ట

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొన్ని రోజులుగా వరుసగా జరుగుతున్న హత్యలు, దోపిడీలు, స్నాచింగ్‌లు, మహిళలపై దాడులు, ఇతరత్రా నేరాలు ఆయా ప్రాంతాల ప్రజల్లో భయం రేపుతుండగా ఇందులో అనేక ఘటనలకు పోలీసుల వైఫల్యం ప్రధాన కారణంగా చెప్పాలి. కొన్నిచోట్ల పోలీసులే నేరాళ్లకు వెన్నుదన్నుగా నిలవగా ఒకచోట ఏకంగా ఒక ఎస్‌ఐ మహిళా హెడ్ కానిస్టేబుల్‌ను సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించి పలుమార్లు అత్యాచారం చేయడం పోలీసు శాఖ ప్రతిష్టను మసకబారేలా చేసింది. పోలీసు శాఖలో క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారుల అజమాయిషీ పర్యవేక్షణ కొరవడడం వల్లే నేరాలు పెరుగుతుండగా కొన్నిచోట్ల పోలీసులే నేరాళ్లగానూ మారుతూ ప్రజల్లో మలకనవుతున్నారు. ఇదే సమయంలో కీలకమైన పండగలు, వేడుకల్లో ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేయక పోవడంతో ఇంకా స్నిచోట్ల శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడసాగింది.

రాష్ట్రంలో రెండు మూడు నెలలుగా హత్యలు, స్నాచింగ్‌లు, మహిళలపై దాడులు ఇతరత్రా నేరాలు నిత్యకృత్యంగా మారాయి. హత్యల వరకు వస్తే పాతకక్షల వల్ల రౌడీల మధ్య జరిగే తగాదాలు అనేక ఘటనలకు కారణంగా చెప్పాలి. ఈ తరహా హత్యలన్నీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనే ఎక్కువగా జరుగుతున్నాయి. రౌడీల హత్యలన్నీ మద్యం దుకాణాల సమీపంలో లేదా మార్కెట్ కూడళ్లలో జరుగుతుండడం విశేషం. ఈ తరహా నేరాలను పోలీసులు కొంతమేర దృష్టిసారిస్తే నివారించే వీలుండని విశ్రాంత అధికారులు అంటున్నారు. రౌడీలపై కఠిన నిఘా వుంచడంతో పాటు వారి కార్యకలాపాలపై నిరంతరం నిఘా వుంచడం, మద్యం దుకాణాలతో పాటు బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద గస్తీ పోలీసుల పహారా వుంటే ఈ తరహా నేరాలను నివారించే వీలుందని వారంటున్నారు. ట్రై కమిషనరేట్లలో గడచిన రెండు నెలల వ్యవధిలో 20 మంది వరకు రౌడీలు హత్యకు గురైనట్లు గణాంకాలు చెబుతున్నాయి.

హత్యల విషయం అలావుంచితే స్నాచింగ్‌లు దారి దోపిడీలు పోలీసులకు మరింత సవాల్‌గా మారుతున్నాయి. ట్రై కమిషనరేట్లలో ఇటీవల కాలంలో స్నాచింగ్‌లు మ రింత కలవరం రేపుతున్నాయి. పగటిపూటతో పాటు రాత్రి వేళ, తెల్లవారుజామున ఇలా అన్ని వేళల్లో ఒంటరి వ్యక్తులను టార్గెట్ చేస్తున్న నేరాళ్లు బంగారు నగలతో పాటు సెల్‌ఫోన్లను, ఇతర విలువైన వస్తువులను దోచుకుని ఉడాయిస్తున్నారు. కొన్నిసార్లు స్నాచర్లు బాధితులను తీవ్రంగా గాయపరుస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి సమయంలో స్టేషన్‌కు వెళుతున్న ఓ వ్యక్తిపై ఇద్దరు నేరాళ్లు రెప్పపాటులో దాడిచేసి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోగా అతను కేకలు వేయగా సమీపంలోనే గల గస్తీ పోలీసులు నేరాళ్లను వెంబడించి వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక నేరాడు గాయపడ్డాడు. ఈ ఘటనలో నేరాళ్లు పట్టుబడినారెండు నెలల వ్యవధిలో ట్రై కమిషనరేట్లలో 30 వరకు స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. ఇక మేడ్చల్‌లో పోలీసు స్టేషన్ పక్కనే గల నగల దుకాణంపై పట్ట పగలు ఇద్దరు నేరాళ్లు దాడిచేసి దాని యజమానిపై కత్తితో దాడి చేసి నగలను దోచుకునేందుకు విఫలయత్నం చేశారు.

**సభ్య సమాజానికి మాయనిమచ్చగా నాగర్‌కర్నూల్ ఘటన**

ఇదిలావుండగా నాగర్ కర్నూల్‌లో గిరిజన మహిళపై కొందరు వ్యక్తులు మానవ మృగాళ్లుగా మారి వివస్త్రనుచేసి ఆమె మర్మావయవాలపై కారంచల్లి, చిత్ర హింసలకు గురిచేయడం సభ్య సమాజానికి తలవంపుగా చెప్పాలి. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి విచారణ చేబట్టినా దీనిపై ముందస్తు సమాచారం సేకరించడంలో పోలీసుల వైఫల్యం వుందని ఆరోపణలు వున్నాయి. బాధిత మహిళా నేరాళ్లు కొన్ని రోజులపాటు నిర్బంధించినా దీనిపై పోలీసులకు సమాచారం లేక పోవడం వెలితిగా చెప్పాలి. ఈ ఘటనలో బాధిత మహిళ ఇంకా కోలుకోలేదు. ఆమెకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్‌కు తరలించారు. ఇక భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీసు స్టేషన్ ఎస్‌ఐ భవానీసేన్ తన వద్ద హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించి పలుమార్లు అత్యాచారం చేయడం పోలీసు శాఖ పరువును దిగజార్చింది.

**మెదక్ ఘటనలో పోలీసుల వైఫల్యం**

ఇక బక్రీద్ సందర్భంగా మెదక్ జిల్లాలో ఇరువర్గాల మధ్య జరిగిన అల్లర్లకు పోలీసుల వైఫల్యం కారణమని స్థానికులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా బక్రీద్ సందర్భంగా పశువులను తరలించే వాహనాలను ఒక వర్గం వారు అడ్డుకుంటుండగా మరో వర్గం వారు దానిని ప్రతిఘటిస్తున్న ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గత ఏడాది కూడా ఉమ్మడి మెదక్‌లో బక్రీద్ సందర్భంగా ఇదే తరహాలో అల్లర్లు జరిగాయని వారు గుర్తు చేశారు. నాటి ఘటనలు నుంచి పోలీసులు పాఠాలు నేర్వక పోవడంతో ఈ ఏడాది కూడా మళ్లీ అల్లర్లు జరిగాయని వారంటున్నారు.



బెంగళూరు వద్ద పారాచూట్ సాయంతో క్షేమంగా దిగిన రాకెట్

# ఇస్రో హ్యాట్రిక్

### వరుసగా మూడు పరిశోధనలు సక్సెస్

### రీయూజబుల్ రాకెట్ల ప్రయోగంలో మరో మైలురాయి

**శ్రీహరికోట (తడ), జూన్ 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రీయూజబుల్ రాకెట్ల తయారీలో మరో మైలురాయిని చేరుకుంది. ఒకసారి అంతరిక్షంలోకి ప్రయోగించిన రాకెట్‌లోని ముఖ్య పరికరాలను మళ్లీ కిందికి తీసుకొచ్చి వాటిని పునర్వినియోగించాలని కొంతకాలంగా ఇస్రో పరిశోధనలు చేపట్టింది. ఇప్పటికి రెండు రీయూజబుల్ పరీక్షలు విజయవంతం కాగా, తాజాగా ఆదివారం మూడవ ప్రయోగాన్ని సక్సెస్ చేసి హ్యాట్రిక్ సాధించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ వద్ద ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఆదివారం ఉదయం 7.10 గంటలకు ఈ చివరి పరిశోధనా ప్రయోగం ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టారు. భూమికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న భారత వైమానిక దళం చినూక్ హెలికాప్టర్ నుంచి పుష్పక్‌గా పిలుస్తున్న పరికరాన్ని విడిచిపెట్టారు. ఈ పరికరం చక్రాలు కలిగి నిర్దేశించిన రన్‌వేపై పారాచూట్ల సాయంతో అత్యంత నెమ్మదిగా క్షేమంగా దిగింది. భవిష్యత్తులో జరిగే రీయూజబుల్ రాకెట్ల పరికరాలు కూడా ఇదేవిధంగా భద్రంగా నేలకు దిగితే వాటిని సేకరించి మళ్లీ మళ్లీ పునర్వినియో గించుకునే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆకాశనుంచి ఈ ఆర్‌ఎల్‌విని అంటే రీయూజబుల్ లాంచ్ వెహికల్‌ని విడిచి పెట్టిన తర్వాత అది గంటకు 360 కిలోమీటర్ల వేగంతో తిరిగి సురక్షితంగా భూమి మీదకు ల్యాండ్ అయ్యింది.

రన్‌వే పైనే కొంతదూరం నిర్దేశించిన వేగంతో పయనించి అనంతరం నిలిచిపోయింది. ఈ ప్రయోగ విజయంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రీయూజబుల్ రాకెట్లను భారత్ తయారు చేయగలదన్న విశ్వాసాన్ని పెంచుకుంది. ఇందుకు సహకరించిన దేశంలోని వివిధ విభాగాల పరిశోధనా కేంద్రాలు, ఇస్రోతో పాటు ఇతర సాంకేతిక అవసరాలు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించినట్లు పలువురు అంటున్నారు. ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శి అయిన ఎస్.సోమనాథ్ ఆర్‌ఎల్‌వి ప్రయోగాన్ని విజయ వంతం చేసిన బృందాన్ని అభినందించారు. ఇటు వంటి సంక్లిష్టమైన మిషన్లలో వరుసగా విజయాలు కొనసాగించడంతో వారి ప్రయత్నాలు తుదిదశకు చేరుకున్నట్లు చెప్పారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, మిషన్ డైరెక్టర్ జె.ముత్తుపాండియన్, వెహికల్ డైరెక్టర్ కార్తీక్ తదితరుల సేవలను ప్రత్యేకంగా అభినందిం చారు. శ్రీహరికోటలో కూడా ఇటువంటి పునర్వినియోగ రాకెట్ల పరిశోధన శాస్త్రవేత్తల్లో ఉత్సాహం నింపింది. షార్ నుంచి ప్రయోగించే రాకెట్ల పరిక రాలను భవిష్యత్తులో సేకరించగలిగే సామర్థ్యాన్ని మెరుగుపరుచుకున్నామని శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై రేవంత్ సర్కార్ ఫోకస్

### నిర్మాణ డిజైన్లపై సమీక్షించిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి

### అందుబాటులో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో క్యాంపస్‌ల నిర్మాణం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో సమీకృత రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలోనే దీనిపై లోతుగా సమీక్ష జరిగింది. ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యా సంస్థలను ఒకే ప్రాంగణంలోకి తీసుకురావడంపై ఆచరణాత్మక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులు సమీక్షించారు. విశాలమైన ప్రాంగణంలో ఒకేచోట వీటిని నిర్వహించడంలో ఉన్న అనుకూలతలు, ప్రతికూలతలపై చర్చించారు. ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి అర్కిటెకర్చర్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యాబోధనకు వీలుగా తరగతి గదుతో పాటు విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా అధునాతన భవనాలు నిర్మించాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్దం చేసుకోవాలని సిఎం ఆదేశించారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు. దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురు కులాల సము దాయం ఏర్పాటు చేయనున్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మీని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థుల ప్రతిభా పాఠశాలతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంకల్పించింది. తరగతి గదులు, హాస్టళ్లు, అడ్మినిస్ట్రేటీవ్ సెక్షన్, వార్డెన్లకు క్వార్టర్స్ తదితరాలన్నింటిపై చర్చించారు. భవనాలను కొత్తగా నిర్మించాల్సి ఉన్నందున ఒకే తరహా డిజైన్ ఉండేలా అధికారులకు సూచనలు చేశారు. ఈ మేరకు కొన్ని డిజైన్లు సిద్ధమయ్యాయి. వాటిని సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి తదితరులు ఆదివారం సమీక్షించారు. ఈ కొత్త స్కీమ్‌కు పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. తొలుత అక్కడ వీటిని నిర్మాణం చేసి ఆ తర్వాత దశలవారీగా అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్మించడానికి ప్రభుత్వం ప్రణాళికను సిద్దం చేస్తోంది. ఈ రెండు నియోజకవర్గాలలో ప్రభుత్వం ఇప్పటికే 20 నుంచి 25 ఎకరాల చొప్పున స్థలాన్ని సేకరించింది. అర్కిటెక్టుల నుంచి వచ్చిన డిజైన్లలో ఉత్తమంగా ఉన్నవాటిని ఎంపికి చేసి ఈ రెండు నియోజకవర్గాలలో నిర్మించి ఆచరణాత్మక సమస్యల అధ్యయనం తర్వాత మిగిలిన సెగ్మెంట్లలోనూ నిర్మించాలని ప్రభుత్వం మొదట భావించింది. సిఎం రేవంత్‌రెడ్డి మాత్రం రాష్ట్రమంతటా స్థలాలు అందుబాటులో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో వెంటనే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

## జులై 2న విస్త‘రణం’!

>> ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు మంత్రివర్గంలో ఉన్నారు. అయితే అదే జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి(మునుగోడు) కూడా మంత్రి పదవి అడుగుతున్నారు. ఈ విషయంలో సిఎం రేవంత్ వద్ద హామీ పొందారని అంటున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా తన నివాసానికి చేసిన విజ్ఞప్తి మేరకు భువనగిరి ఎంపీగా చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని రాజ్‌గోపాల్‌రెడ్డి గెలిపించారు. పోటీ పడుతున్న నలుగురు రెడ్డి సామాజిక వర్గ నాయకుల్లో ఇద్దరికి మంత్రి వర్గంలో చోటు దక్కనుంది. ఈ నేపథ్యంలో మరో ఇద్దరిలో డిప్యూటీ స్పీకర్, ఇంకొకరు ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులయ్యే అవకాశం కనిపిస్తోంది. జూలై 2న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు తనకు సమాచారం ఉందని అన్నారు. ఆ రోజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా ప్రమాణం చేస్తారని వెల్లడించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఒకరు త్వరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారని కూడా చెప్పారు. ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి కవ్వంపల్లి మీడియా చిట్‌చాట్ సందర్భంగా మంత్రి వర్గ విస్తరణ విషయాన్ని వెల్లడించారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని అంటున్నారు. ఏదైనా కారణాలతో సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి దక్కకపోతే ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఎఐసిసి వర్గాలు చెబుతున్నాయి. ఇక మిగిలిన రెండింటిలో ఒకటి లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్‌కు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇంకో మంత్రి పదవి మైనారిటీలకు ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎవరూ లేకపోవడంతో ఎలా ముందుకు వెళ్లాలన్న ధోరణిలో రాష్ట్ర నాయకత్వం తర్జనభర్జన చేస్తోంది.

## ప్రమాణస్వీకారానికి ఢిల్లీకి బయలుదేరిన బిజెపి ఎంపిలు

**హైదరాబాద్,నజూన్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎంపీలుగా గెలిచిన బిజెపి నేతలు పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసేందుకు ఢిల్లీకి బయలుదేరారు. కొందరు ఆదివారం సాయంత్రం, సోమవారం ఉదయం ఢిల్లీకి బయలుదేరారు. మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ ఢిల్లీ బయలుదేరారు. ఆదివారం సాయంత్రం శంషాబాద్ విమానశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఈనెల 25న పార్లమెంటులో మహబూబ్‌నగర్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎంపిగా తొలిసారిగా పార్లమెంటులో అడుగుపెట్టను న్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఆదివారం సాయంత్రం ఢిల్లీకి బయలు దేరారు. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఇతర ఎంపీలు కూడా ఢిల్లీకి వెడుతున్నారు.

## కేంద్రమంత్రి అమిత్‌షాతో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను ఢిల్లీలో ఆదివారం సాయంత్రం తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అమిత్ షాతో చర్చించినట్లు గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. అభివృద్ధి, పాలనాపరమైన అంశాలతో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. జార్కండ్, పుదుచ్చేరి విషయాలను కూడా చర్చించారు. దేశ వ్యాప్తంగా గవర్నర్ల మార్పు, కొత్తవారి నియామకం జరగనుందన్న ప్రచారం నేపథ్యంలో అమిత్‌సాను రాధాకృష్ణన్ కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పాడి కౌశిక్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధార ఆరోపణలు చేశారంటూ తప్పుపడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి లీగల్ నోటీసులు అందాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ పరువుకు భంగం కలిగించారంటూ ఆయన అడ్వకేట్ పూర్ణచందర్‌రావు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ఎన్టీపిసి నుంచి ఉత్పత్తి అయ్యే బూడిదను డబ్బులు తీసుకుని అధిక లోడ్‌తో లారీల్లో తీసుకెళ్లేందుకు మంత్రి పొన్నం అనుమతి ఇస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. దీనిపై మంత్రి లీగల్ టీమ్ స్పందించి ఆయనకు నోటీసులు పంపించింది.

## చెంచు మహిళ ఈశ్వరమ్మ నిమ్స్‌కు తరలింపు

### ఫిట్స్ రావడంతో వైద్యం కోసం హైదరాబాద్‌కు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 23, ప్రభాతవార్త:** మానవ మృగాల దాష్టీకానికి బలైన చెంచు మహిళా ఈశ్మరమ్మను మెరుగైన వైద్యం కోసం ఆదివారం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం ఈశ్వరమ్మకు ఫిట్స్ రావడంతో 108 సహయంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకర్గం మొలచింతలపల్లిలో వారం రోజుల క్రితం మానవ మృగాల చేతిలో దారుణంగా గాయపడిన చెంచు ఈశ్వరమ్మ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం విధితమే. ఈ ఘటనపై ఇప్పటికే పలు పర్యాయాలు ప్రతిపక్ష పార్టీల నాయకులు మెరుగైన వైద్యం కోసం ఈశ్వరమ్మను హైదరాబాద్‌కు తరలించాలని చెప్పిన వైద్యులు పెడచెవిన పెట్టడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. తీరా ఆదివారం సాయంత్రం ఆమెకు పిట్స్ రావడంతో తప్పని పరిస్థితుల్లో ఆమెను హైదరాబాద్‌కుత రలించారు. శనివారం ఈశ్వరమ్మను దవాఖానలో మంత్రులు, మాజీ మంత్రులు, ఎంపీలతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కమిషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారిపై అభిప్రాయం చెప్పాలి

### విద్యుత్ కమిషన్ నుంచి మాజీమంత్రి జగదీష్‌రెడ్డికి లెటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 23:** చత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై విచారణ జరుపుతోన్న విద్యుత్ కమీషన్(ఛైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి)నుంచి తనకు లేఖ వచ్చిందని, వారం రోజుల్లో కమీషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారిపై అభిప్రాయం చెప్పాలని ఆ లేఖలో పేర్కొన్నారని తెలిపారు. విద్యుత్ కమీషన్‌కు నా దగ్గర ఉన్న సమాచారాన్ని ఇస్తానని, కమీషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారి తప్పులను బయటపెడతానని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, విద్యుత్ అధికారుల నుంచి కమీషన్ సమాచారం తీసుకోవాలని సూచించారు.

## సూపర్ 8 చివరిమ్యాచ్‌లో లండన్ జయభేరి

### పది వికెట్ల తేడాతో అమెరికా జట్టు ఓటమి




**బ్రిడ్జిటౌన్, జూన్ 23:** టి20 సిరీస్‌లో సూపర్8 మ్యాచ్‌లో అమెరికా ఇంగ్లండ్‌జట్లమధ్య రసవత్తరపోరు జరిగింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ సూపర్ విక్టరీ సాధించింది. బార్బొడోస్‌లో అమెరికాను అల్లాడించిన బట్లర్‌సేన 10 వికెట్లతో గెలుపొంది సెమీఫైనల్‌లో ప్రవేశించింది. తొలుత క్రిస్ జోర్డాన్ పది పరుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి హ్యాట్రిక్‌తో విజృంభించగా అనంతరం ఓపెనర్ జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సిక్సర్లతో బట్లర్ విరుచుకుపడ్డాడు. సిక్సర్‌తో అర్ధసెంచరీ బాదిన ఇంగ్లండ్ సారథి వరుసపెట్టి బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. దాంతో పది ఓవర్లలోనే 115 పరుగులు ఊదేసిన ఇంగ్లండ్(గ్రూప్2నుంచి సెమీస్ బర్త్ ఖరారు చేసుకుంది. 117 పరుగులు చేయడంతోపాటు ఒక్క వికెట్‌కూడా నష్టపోలేదు. దీనితో పదివికెట్లతేడాతోనే గెలిచేసింది. పొట్టిప్రపంచకప్ సూపర్8 చివరిమ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంపియన్ ఆటతో చె ల రే గి ం ది చ వ ని కూ న అమెరికాకు మరిచిపోలేని ఓటమిని అందిస్తూ సెమీస్‌లోకి దూసుకువెళ్లింది. 115 పరుగుల ఛేదనలో జోస్ బట్లర్ 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 38 బంతుల్లో ఆరుఫోర్లు, ఏడుసిక్సర్లతో చెలరేగి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెన్ ఫిలిప్‌సాల్ట్ 25పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. 9.4 ఓవర్లలోనే ఇంగ్లండ్ విజయం సాధించింది. టాస్ గెలిచిన బట్లర్ అమెరికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆతడి అంచనాలన్నీ నిజంచేస్తూ బౌలర్లు చెలరేగిపోయారు. పేసర్‌క్రిస్ జోర్డాన్ పది రుగులిచ్చి నాలుగు వికెట్లుతీసి ఆతిథ్య అమెరికాను కుప్పకూల్చేసాడు. 19వ ఓవర్‌లో ఏకంగా నాలుగు వికెట్లుతీసి ఔరా అనిపించాడు. స్పిన్నర్ ఆదిల్‌రషీద్ రెండు వికెట్లుతీసాడు.

## మూగబోయిన కంచు మేళం-కంచు తాళం

### పద్మశ్రీ సకిని రామచంద్రయ్య మృతి

### ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రులు



పద్మశ్రీ సకిని రామచంద్రయ్య(ఫైల్)

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 23 :** ఆదివాసీ సాంస్కృతికి ప్రతీకగా నిలిచిన కంచుమేళం-కంచుతాళంలో నిష్ణాత్తునిగా యావత్ ఆదివాసీ జాతి, భారతప్రభుత్వం పద్మశ్రీతో గౌరవించుకున్న సకిని రామచంద్రయ్య(65) ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలం, బావికూనవరం గ్రామంలోని తన స్వగృహంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. సకిని రామచంద్రయ్య మృతితో ఆదివాసీ కంచుమేళం-కంచుతాళం మూగబోయిన ట్లయ్యింది. సమ్మక్క-సారక్క జాతరలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో ఆదివాసీలు నిర్వహించుకునే సందర్భానికి సకిని రామచంద్రయ్య కంచుమేళం-కంచుతాళం కళాకృతి ఎంతో విశిష్టతను సంతరించుకుంది. వనదేవతల నేపథ్యాన్ని రామచంద్రయ్య ఆలపించే విధానాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఆయన పేరును సిఫారసు చేసిన నేపథ్యంలో భారతప్రభుత్వం 2022లో ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో సకిని రామచంద్రయ్యకు అత్యంత గౌరవం దక్కింది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పద్మశ్రీలను అభినందిస్తూ రూ.కోటి నజరానాతో పాటు జిల్లా కేంద్రంలో 426గజాల ఇంటి స్థలం కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ వరాలేవీ రామచంద్రయ్య అనుభవించకుండానే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమైన విషయమని తెలంగాణ ఆదివాసీ కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సకిని రామచంద్రయ్యకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రామచంద్రయ్య మృతితో మణుగూరు మండలంలోని ఆదివాసీ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఆదివాసీల ప్రతిఇంటా జరుపుకునే వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రామచంద్రయ్య ఇక లేరన్న విషయాన్ని ఆ కుటుంబాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. ఈ విషాదవార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కలు వేర్వేరు ప్రకటనల్లో దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# అమాయకులను రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు

### 29 వరకు పోలీస్ పికెటింగ్

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), జూన్ 23 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న మియాపూర్ ప్రభుత్వ భూముల ఆక్రమణ వ్యవహారంపై రాష్ట్ర ప్రభత్వం పటిష్ట చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అమాయక ప్రజలకు ఇండ్ల స్థలాల ఆశలు చూపించి అందినకాడికి దండుకుంటూ వేలాదిమందిని సుప్రీం కోర్టు వివాదంలోవున్న భూమిలోకి పేదలను ఉసిగొల్పినవారిపై కఠిన చర్యలకు ఆదేశించింది. ఈమేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఆదివారం మియాపూర్ సర్వేనెంబర్లు 100,101లలోని 545ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించి అక్కడున్నవారిని చెదరగొట్టేందుకు గట్టి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈపరిసర ప్రాంతంలో 144సెక్షన్ విధించడంతోపాటు వందలాదిమంది పోలీసులతో పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈనెల 29 వరకు ఈపికెటింగ్ కొనసాగుతుందని, అవసరమైతే పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేవరకు తాము పోలీసు బలగాలను మోహరిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఇళ్లపట్టాలు ఇపిస్తామంటూ అమాయక పేద ప్రజలవద్ద డబ్బులు వసూలు చేసి వారిని తప్పుదోవపట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన మీడియాతో తెలిపారు. ఆయనవెంట హెచ్ఎండిఎ అధికారులతోపాటు శేరిలింగంపల్లి తహసిల్దార్ వెంకారెడ్డి తదితరులున్నారు.

**50మంది కుట్రదారులను గుర్తించాం: డిసిపి వినీత్**

మియాపూర్ ప్రభుత్వ భూమిలో ఇండ్ల పట్టాలు ఇపిస్తామని, అమాయక పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి వారిని ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రోత్సహించిన 50మంది సూత్రదారులను తాము ఇప్పటికే గుర్తించామని మాదాపూర్ జోన్ డిసిపి వినీత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అదనపు డిసిపి జయరాం, ఎసిపి నర్సింహరావు, ఇన్‌స్పెక్టర్ దుర్గారామలింగప్రసాద్‌తో కలిసి మాట్లాడారు. కొందరు అక్రమ మార్గాన డబ్బు సంపాదించాలనే కోరికతో వివిధ ప్రాంతాల్లో ఉన్న పేదలకు మియాపూర్‌లో పెద్ద ఎత్తున ఉన్న ప్రభుత్వ భూమిని ఆశచూపారని తెలిపారు. వీరి ప్రోద్భలంతోనే గత మూడు రోజులుగా వివిధ జిల్లాల నుంచి దాదాపు 2,500మంది అమాయక ప్రజలు మియాపూర్ ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేసేందుకు యత్నించారని తెలిపారు.

**21మంది రిమాండ్**

ప్రభుత్వ భూమి కబ్జా కుట్రలో ప్రధానంగా వ్యవహరించిన మియాపూర్‌కు చెందిన కె.సంగీత, బాచుపల్లికి చెందిన షేక్‌మునీర్, మాదాపూర్‌కు చెందిన పి.లక్ష్మీభాయి, శామీర్‌పేట్‌కు చెందిన పి.శ్రీనివాస్, నారాయణఖేడ్‌కు చెందిన సిహెచ్‌లక్ష్మి, వడ్డెరబసీ ్తకి చెందిన పి.లావణ్య, డి.గౌరమ్మ, చంద్రమ్మ, సంగారెడ్డికి చెందిన పి.లక్ష్మి తదితరులపై క్రిమినల్ కేసులు పెట్టి రిమాండుకు తరలించామని తెలిపారు.

# ఎన్టీఆర్ 'దేవర'కు బాలీవుడ్ కొరియోగ్రాఫర్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'దేవర'లో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టిన్ కొరియోగ్రఫీ చేయనున్న కొత్తపాట చిత్రీకరణ కోసం టీమ్ థాయిలాండ్ వెళ్లింది. పఠాన్, వార్, ఫైటర్ వంటి చిత్రాల్లో అద్భుతమైన స్టెప్స్‌ను కంపోజ్ చేసిన కొరియోగ్రాఫర్‌గా బాస్కో మార్టిన్‌కు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ దేవర చిత్రానికి పనిచేయడంపై బాస్కో ఎగ్జయిట్ అయ్యారు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోను షేర్ చేయటం ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాస్కో షేర్ చేసిన ఆ ఫోటోలో ఫ్రెష్ లుక్‌తో ఉన్న ఎన్టీఆర్‌ను చూడొచ్చు. ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభను బాస్కో కొనియాడారు. ఇటీవల 'ఫియర్ సాంగ్'ను రిలీజ్ చేయటం ద్వారా ఫిల్మ్ మేకర్స్ 'దేవర' మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర పార్ట్-1ను తెలుగు తమిళ, హిందీ, మలయాళ, కన్న భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్‌టామ్ చాకో, నరైన్ కీలకపాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



రాశీ సింగ్



## కాశ్మీర్‌లో 'మిస్టర్ బచ్చన్' సాంగ్ షూట్

మాస్ మహారాజ రవితేజ, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రస్తుతం బ్యూటీఫుల్ కాశ్మీర్ వ్యాలీలో టీం సాంగ్ షూట్ జరుపుకుంటుంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90శాతం షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్‌లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్‌పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్‌ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్‌లో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న మిస్టర్ బచ్చన్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

## 'రేవు' పార్టీలో హేమాహేమీలు
### మురళీమోహన్, ఆర్జీవి, అనన్య నాగళ్ల సందడి

వంశీరామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఇందులో గురుతేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉద్భవ్, లీలావెంకటేష్ కొమ్ముూరి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి నిర్మిస్తున్నారు. నవీన్ పారుపల్లి సమర్పకులుగా ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్టు పర్వతనేని రాంబాబు, సినిమా ప్రొడక్షన్ పర్యవేక్షకులుగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు వ్యవహరిస్తున్నారు. హరినాథ్ పులి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'రేవు' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ మూవీ టీమ్ ఫ్యాషన్ షో, స్పెషల్ పార్టీ నిర్వహిస్తున్నారు. ఈ పార్టీలో చిత్ర బృందంతోపాటు మురళీమోహన్, ఆర్జీవి, అనన్య నాగళ్ల, సంపత్ నంది, ఉత్తేజ్ గెస్టులుగా పాల్గొని సందడి చేశారు.

మురళీమోహన్ మాట్లాడుతూ.. రేవుల దగ్గర జీవనం గడిపే మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారులు వారి శ్రమను దోచుకుంటారు. మత్స్యకారుల ఇబ్బందుల నేపథ్యంతో ఈ సినిమా చేయడం మంచి ప్రయత్నమని అన్నారు. స్టార్స్ ఉన్న సినిమా హిట్ అవ్వడం కంటే కొత్త వాళ్లతో చేసిన సినిమా హిట్ అయితే ఆ కిక్కే వేరు. ఆ సంతోషం పర్వతనేని రాంబాబు గారికి, ప్రభు గారికి ప్రొడ్యూసర్ డాక్టర్ మురళీ గింజుపల్లి గారికి దక్కాలని కోరుకుంటున్నానని అన్నారు.

దర్శకుడు ఆర్జీవి మాట్లాడుతూ.. నేను విజయవాడలో ఉన్నప్పుడు మచిలీపట్నం రేవుకు వెళ్లేవాడిని. అయితే అక్కడ మత్స్యకారుల బాధలు చూసేందుకు కాదు.. అక్కడ చేపలు అమ్మే వారిని చూసేందుకు. రేవు సినిమా టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మత్స్యకారుల జీవితాలు, వారి లైఫ్‌లో జరిగే ఈవెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారని అనుకుంటున్నారు. ఈ మూవీ టీమ్ అందరికీ నా కంగ్రాట్స్. రేవు సినిమా గ్రేట్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. రేవు సినిమా గురించి చాలా ఎగ్జయిటింగ్ విషయాలు వింటున్నా. ఈరోజు ఇలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రేవు సినిమా పార్టీ చేసుకోవడం, ఈ ఈవెంట్‌లో నేను పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. సంపత్ నంది మాట్లాడుతూ.. నిర్మాత డాక్టర్ మురళీ గింజుపల్లి నాకు క్లాస్‌మేట్. ఆయన నిర్మాతగా మారడం చాలా సంతోషంగా ఉంది. రేవు సినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.





## సన్నిడియోల్, గోపీచంద్ మలినేని బిగ్గెస్ట్ యాక్షన్ మూవీ ప్రారంభం

యాక్షన్ సూపర్‌స్టార్ సన్నీ డియోల్, డైనమిక్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎక్స్‌ట్రావాగాంజా ఎస్‌డిజిఎం ఇటీవలే గ్రాండ్ లాంచ్ అయింది. అఫీషియల్‌గా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం అయింది. మూవీ నెరేటింగ్‌లో కీలకంగా ఉండే కొన్ని సన్నివేశాలు షూట్ చేయడం ద్వారా మూవీ యూనిట్ మొదటి షెడ్యూల్‌ను ప్రారంభించింది. సన్నీ డియోల్ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టడంలో పాపులర్. బలమైన భావోద్వేగ కథనాలతో ఇంటెన్స్ యాక్షన్‌ను అద్భుతంగా బ్లెండ్ చేయగల డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో జట్టుకట్టారు. సయామిఖేర్, రెజీనా కసాండ్రా ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని గ్రాండ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

## సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా 'ప్రణయ గోదారి' సాంగ్ విడుదల

పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రణయ గోదారి అనే సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో ప్రముఖ కమేడియన్ అలీ ఫ్యామిలీ నుంచి వచ్చిన నటుడు సదన్, ప్రియాంక ప్రసాద్, సునీల్ రావినూతల, పృథ్వీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా పారమళ్ల లింగయ్య ఈ 'ప్రణయ గోదారి' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీలో నుంచి ఫీల్‌గుడ్ సాంగ్ లాంచ్ చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా ఈ సాంగ్ లాంచ్ చేశారు. కలలో.. కలలో అంటూ సాగిపోతున్న ఈ ప్రేమ గీతంలో లవ్ బీట్ అదిరిపోయిందని చెప్పుకోవాలి. ఈ సాంగ్ లాంచ్ చేసిన కోటి మాట్లాడుతూ ప్రణయ గోదావరి నుంచి ఈ సాంగ్ చూస్తుంటే ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతుందని, అన్ని వర్గాల ఆడియన్స్ మెచ్చేలా ఈ సాంగ్ షూట్ చేశారని అన్నారు చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## 'తండేల్' వైజాగ్ షెడ్యూల్ పూర్తి

యువసామ్రాట్ నాగచైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'తండేల్' వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్ పూర్తిచేసుకుంది. నిజజీవిత సంఘటనల నుంచి ప్రేరణ పొందిన 'తండేల్' మునుపెన్నడూ చూడని లవ్‌స్టోరీ. నాగచైతన్య, సాయిపల్లవితో పాటు ఇతర కీలక నటీనటులు పాల్గొన్న ఇటీవలే ముగిసిన షెడ్యూల్ ఈ చిత్రానికి కీలకమైంది. ఇందులో చాలా ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నాగ చైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు. దర్శకుడు చందూ మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, ప్రాంతీయ యాస ప్రామాణికంగా ఉండేలా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా మ్యూజికల్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందివ్వబోతోంది. మేకర్స్ త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు.



## శివరాజ్ కుమార్, కార్తీక్ అద్వైత్ బైలింగ్వల్ మూవీ

కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ 'హాట్రిక్ హీరో', కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సౌత్ ఇండియాలో బిజియస్ట్ యాక్టర్స్‌లో ఒకరు. లీడ్ రోల్స్‌తో పాటు జైలర్, కెప్టెన్ మిల్లర్, ఇతర ప్రముఖ చిత్రాలలో ప్రత్యేక పాత్రలు చేయడంలో శివన్న పాపులర్. నిన్న శ్రీమతి గీతా శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శివరాజ్ కుమార్ నెక్స్ట్ మువీని అఫీషియల్‌గా విడుదల చేశారు. ఈ కన్నడ తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్‌ని కార్తీక్ అద్వైత్ దర్శకత్వంలో పద్మజ ఫిలింస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమర్పరణలో భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్‌ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు.



కార్తీక్ అద్వైత్ గతంలో విక్రమ్ ప్రభుతో 'పాయిమ్ ఒలి నీ యెనక్కు' తమిళ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ హై-ఆక్టేస్ యాక్షన్ థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో శాండల్‌వుడ్‌లోకి అడుగు పెట్టారు. ఇది అతనికి సెకెండ్ డైరెక్షన్ వెంచర్.

ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు వున్నాయి. స్క్రిప్ట్‌వర్క్ పూర్తయింది. అఫీషియల్ లాంచ్ వేడుక ఆగస్ట్‌లో వుంటుంది. తెలుగు చిత్రపరిశ్రమలో విజయవంతమైన చిత్రలతో మంచి పేరుతెచ్చుకున్న నిర్మాత ఎస్‌ఎన్ రెడ్డి ఈ బైలింగ్వల్ వెంచర్ కోసం సుధీర్ పి.తో కొలబరేట్ అవుతున్నారు.

ఎన్‌ఎన్ రెడ్డి రీసెంట్ ప్రాజెక్ట్ 'జీబ్రా' తెలుగు కన్నడ రెండింటిలోనూ విడుదల కానుంది. ఈ ఫిల్మ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

## 'మధురం' టీజర్ విడుదల



యంగ్ హీరో ఉదయ్ రాజ్ హీరోగా స్టన్నింగ్ బ్యూటీ వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో టేస్ట్‌ఫుల్ ప్రొడ్యూసర్ యం. బంగార్రాజు నిర్మిస్తున్న చిత్రం 'మధురం'. ఎ మెమొరబుల్ లవ్ అనేది టాగ్‌లైన్. టీనేజ్ ప్రేమకథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని.. సెన్సార్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. కాగా చిత్రం టీజర్‌ను రెటిరో స్టార్ నితిన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో ఉదయ్‌రాజ్, దర్శకుడు రాజేష్ చికిలే, నిర్మాత బంగార్రాజు, ప్రొడక్షన్ మేనేజర్స్ వర్మ, టోనీ పాల్గొన్నారు. అనంతరం నితిన్ మాట్లాడుతూ మధురం టీజర్ లాంచ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. టీజర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. డెఫినెట్‌గా మంచి హిట్ అవుతుంది. స్వీట్, ఇన్నోసెంట్, ఒక జెన్యూన్‌గావుంది. ఈ సినిమా హిట్ అయి టీం అందరికి మంచి బ్రేక్ రావాలి. నిర్మాత బంగార్రాజు, దర్శకుడు రాజేష్, హీరో ఉదయ్ అండ్ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు. హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ ఒక హనుమంతుడు రూపంలో వచ్చి మా సినిమా టీజర్ రిలీజ్ చేసిన నిత్‌గారికి చాలా థాంక్స్, అడగ్గానే ఆయన టీజర్ రిలీజ్ చేయడం మా సినిమాకి కొండంత బలాన్నిచ్చిందన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత బంగార్రాజుగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. అలాగే దర్శకుడు రాజేష్ అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా క్లీన్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అవుతుందన్నారు. చిత్ర దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ 1990 నేపథ్యంలో జరిగే టీన్ లౌవ్ స్టోరీ ఇది. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు, గొడవలు ఎలా ఉండేవో నేటి తరానికి కళ్లకు కట్టినట్లు చూపిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. సినిమా చూశాక అప్పటి వాళ్ళ స్కూల్ డేస్, కాలేజ్ డేస్ గుర్తుకు వచ్చేలా ఈ మూవీ ఉంటుందన్నారు. నిర్మాత బంగార్రాజు మాట్లాడుతూ మా మధురం సినిమా టీజర్ లాంచ్ చేసిన నితిన్ గారికి నా హార్ట్‌ఫుల్ థాంక్స్. రొమాంటిక్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. సినిమా అంతా కంప్లీట్ అయింది. అతి త్వరలోనే సినిమా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

# జెల్ మాస్క్ వేద్దామా ?



అలసిపోయిన ముఖం తిరిగి జీవం పుంజుకోవాలంటే తగిన పోషణ అందించాల్సిందే! అది చిటికెలో పూర్తవుతుందని 'మాస్క్'ను ఆశ్రయిస్తుంటాం కూడా. ఆ ఖర్చు తగ్గిస్తూ ఇంట్లోనే కొన్నింటిని ప్రయత్నించొచ్చని తెలుసా? అవేంటంటే.

- ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి మేలని అవిసెలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకునేవారు ఎక్కువే. అయితే ఇవి అందానికీ చేసే మేలెంతో. రెండు కప్పుల నీటికి పావుకప్పు అవి సెలను చేర్చి మరిగించండి. జెల్‌లా అయ్యాక దింపేసి చల్లారనివ్వాలి. జెల్‌ని వడకట్టి, ముఖానికి పట్టించాలి. 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే సరి. ఇది చర్మానికి తేమను అందించడమే కాదు, ముడతలు, గీతలనూ దరిచేరనీయదు. కొల్లాజెన్ ఉత్పత్తినీ పెంచుతుంది. ఈ జెల్‌ని ఒకసారి చేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటే నెలరోజులు ఉంటుంది.
- స్పూను కలబంద గుజ్జుకు రెండు టేబుల్ స్పూన్ల మిల్క్ క్రీమ్. చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్ర మాన్ని ముఖానికి పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మాస్క్ చర్మానికి పోషణనివ్వడంతోపాటు ఆరోగ్యంగా కనిపించేలానూ చేస్తుంది. అలర్జీలు, ఎరుపెక్కడం నుంచీ కాపాడుతుంది.
- 30 దాటాయో లేదో చర్మం నిర్జీవంగా మారడం, చర్మరంధ్రాలు పెద్దవిగా కనిపించడం సహజమే కదూ! అవి తగ్గి, యవ్వనవంతమైన లుక్ కావాలంటే.. గుడ్డ తెల్లసొనకు రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి, బాగా గిలకొట్టాలి. ఆపై ముఖానికి వేసి, పావుగంటయ్యాక కడిగేస్తే సరి.

# సేవాయజ్ఞం వైపు అడుగులు వేస్తూ..



**నాకు నీడలేదు.. నా అన్నవాళ్లు లేరు.. ఈ మాటలు ఎవరినోటా వినకూడదనుకున్నారు. డాక్టర్ గీత, థామస్‌రెడ్డిలు. వాళ్లది ఒకటే ఆలోచన, ఒకటే ఆశయం.. అదే సేవాపథం. 23 ఏళ్లుగా లక్షల మంది అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వీరు.. మనకీ సేవామార్గంలో నడిచే అవకాశం కల్పిస్తున్నారు. ఈ సేవాయజ్ఞం వైపు ఎందుకు అడుగులు వేశారో డాక్టర్ గీత గూర్చి తెలుసుకుందాం..**

చిన్నప్పటి జ్ఞాపకాలు మనసులో చెరగని ముద్రవేస్తాయి కదా! అలాంటి ఒక జ్ఞాపకమే నన్ను సేవవైపు నడిపించింది. మాది కర్నూలు. నాన్న బాలరెడ్డి సైనికోద్యోగి. అమ్మ ఆనందమ్మ. దేశానికి సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని నమ్మేవారు నాన్న. ఆయన ఆలోచనలు నన్నూ ప్రభావితం చేశాయి. నేను చదివే స్కూల్లో మమ్మల్ని దగ్గర్లోని గ్రామాలకు తీసుకెళ్లేవారు. అలా ఓసారి మారుమూల గ్రామానికి వెళ్లినప్పుడు ఓ పూరిగుడిసెలో నాకంటే చిన్నగా ఉన్న ఓ అమ్మాయి ఒక్కతే జ్వరంతో ఏడవడం చేశా. నేనూ, నా ఫ్రెండ్స్ ఆ పాపకి నయమయ్యేంతవరకూ ఉండి, తోచిన సాయం చేశాం. కాస్త కోలుకున్నాక.. మా అమ్మానాన్నలు కూలికి వెళ్లారని చెప్పిందా పాప. గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి, వైద్య సదుపాయాల లేమి ఆ వయసులో నన్ను చాలా బాధ పెట్టాయి. పెద్దయ్యాక డాక్టరవ్వాలని, ఇలాంటి పేదల కష్టాలు తీర్చాలని అప్పుడే నిర్ణయించుకున్నా. బెంగళూరులో ఎంబిబిఎస్ చదువుతున్న సమయంలో మదర్‌థెరిసాతో మాట్లాడే అవకాశం వచ్చింది. పదిమందికి సేవలందించడంలోనే సంతృప్తిని వెతుక్కోవాలని అన్న ఆమె మాటలు మనసులో అస్పష్టంగా ఉన్న నా లక్ష్యాన్ని సంకల్పంగా మార్చాయి. పదిహేడేళ్ల వయసులోనే స్నేహితులతో కలిసి చందాలేసుకుని మా పరిసర గ్రామాల్లోని పేద పిల్లలకు పుస్తకాలు అందించేదాన్ని. మెడిసిన్ అవ్వగానే పేదలకు వైద్య సేవలందించడం మొదలుపెట్టా. అప్పుడే థామస్‌రెడ్డి చిత్తా నాకు పరిచయమయ్యారు. అప్పటికే ఆయన సేవామార్గంలో ఉన్నారు. ఇద్దరి ఆలోచనలూ ఒకటే కావడంతో 2002లో పోరుమామిళ్లలో 'ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ (ఎఫ్‌సిఎన్) అనే సంస్థని స్థాపించాం. అప్పటికి మాకు వివాహం కాలేదు. ఆనీ ఒక్కటైతే.. ఇంకా ఎక్కువమందికి సేవ చేయొచ్చని భావించి పెళ్లి చేసుకున్నాం. చిన్నారులు, అనాథలు, దివ్యాంగులు, వృద్ధులూ ఇలా ఎవరూ లేని అభాగ్యులను అక్కున చేర్చుకున్నాం. వాళ్లలో చిన్నారులకు మంచి చదువునిస్తే వారి జీవితాలు బాగుపడతాయని ఓ పాఠశాలను స్థాపించి ఆ ఖర్చంతా మేమే చూసుకునేవాళ్లం.

ఆ పిల్లలకు ఏటా 40 వేల పుస్తకాలు, 1500 స్కూల్ బ్యాగులతోపాటు పాఠశాలలో గ్రంథాలయాన్నీ నిర్వహించేవాళ్లం.

**ఉచితంగా శస్త్ర చికిత్సలు...** వైకల్యంతో బాధపడుతున్న ఓ పెద్దాయన్ని తీసుకొచ్చాడు వాళ్ల అబ్బాయి. తనకే పూట గడవడం కష్టంగా ఉందనీ, తండ్రిని చూసుకొనే ఓపిక లేదని చెప్పినప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి. అంతవరకూ చిన్నారులపైనే ఎక్కువగా దృష్టిపెట్టిన మేం పెద్దలకోసం 2019లో హైదరాబాద్‌లోని షాద్‌నగర్‌లో ఆరున్నరెకరాల స్థలంలో 'ఎఫ్‌సిఎన్ హోం'ని స్థాపించాం. పెద్దవాళ్లు మాకెవరూ లేరు అనే చింతతో కాలం వెళ్లదీయకుండా.. చుట్టూ ఉన్నవాళ్లంతా మనవాళ్లే అనే ధైర్యంతో బతికేట్టు ఆ సంస్థని తీర్చిదిద్దాం. ప్రస్తుతం మా సంస్థలో 50 మందికిపైగా పెద్దవాళ్లు ఉన్నారు. ఇక్కడి వరకూ రాలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థికసాయం చేస్తున్నాం. హైస్కూల్, కళాశాల చదివే ఆడపిల్లల్లో లేడీస్ హెల్త్ పేరిట పుస్తకాలతో లైంగిక విజ్ఞానం అందజేస్తున్నాం. ఒంటరి మహిళలకు ఆడపిల్లల్లో లేడీస్ హెల్త్ పేరిట పుస్తకాలతో లైంగిక విజ్ఞానం అందజేస్తున్నాం. ఒంటరి మహిళలకు శిక్షణనిచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తూ, వాళ్లు స్వతంత్రంగా ఉండేలా ఉండేలా చేస్తున్నాం. ముఖ్యంగా గ్రహణం మొర్రి, గ్రహణశూల బాధితులకు ప్రతి నెలా క్యాంపులు నిర్వహించి జీఎస్ఆర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. ఇప్పటి వరకూ 2,000 మందికి ఈ శస్త్ర చికిత్సలు నిర్వహించాం.




# నూనె పీల్చని జొన్న మురుకులు



**మురుకులు ఎంతో మంది ఎన్నోరకాలుగా చేస్తారు. బియ్యప్పిండి, మినప్పిండి, పెసర పిండి..** ఇలా చాలా వైరైటీలు ఉన్నాయి. వేటికవే బాగుంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది కదా అని..నేనలా ప్రయత్నించి చూశాను. చక్కగా కదిరాయి.

చాలా సులువు కూడా. ఎలా చేయలంటే జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగ పొడి, వాము, పచ్చిమర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి.. కొన్ని నీళ్లతో పిండి కలిపి..కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకవోఆలి.ఇవి రుచిగానూ ఉంటాయి. నూనె కూడా ఎక్కువ పీల్చవు. మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు, ఒక కప్పు వేరుశన గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమిర్చి అవసరమౌతాయి.

వేరుశనగ గుళ్లను వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే వాటిల్లో ఉండే ప్రిజర్వేటివ్స్ వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి ఇవెంతో ఉపశమనం కలిగిస్తాయి. మా పిల్లలూ, మనవరాళ్లే కాదు. వాళ్ల స్నేహితులు కూడా నేను చేసేఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటుంటే. నేను కూడా సంతోషంగా మళ్లీ మళ్లీ చేస్తుంటాను. ఈ జొన్నమురుకులు మీరూ ఒకసారి చేసి చూడండి.

# భాషా నైపుణ్యాలు కీలకం



పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపు ణ్యాలు పెరుగుతా యని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయ నంలో తేలింది. కొంతమంది తల్లిదండ్రులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేట ప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగు తుంట.

# కమలాలతో కళాఖండాలు!








చల్లగా హాయ్ హాయ్ అనిపించాలంటే.. ఇంట్లో కమలాపండ్లు ఉండాల్సిందే. ఆ తొనలు తిని లేదా జ్యూస్ తాగి సేదతీరొచ్చు. ఆ సంగతలా ఉంచితే.. మనలో కాస్తంత కళాహృదయం ఉందనుకోండి. కమలాతొనలతో ఇలా కళాఖండాలు కూడా చేయొచ్చు.











## చెలి చిట్కా

భోజనం చేసిన తర్వాత ఒక పచ్చి క్యారెట్ తినడంవలన నోటి నుంచి దుర్వాసనరాదు. దంతక్షయం చిగుళ్లవాపు వంటిరోగాల నుంచి రక్షిస్తుంది.

# వాస్తవం



ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తినన పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణం యమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు, వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉన్న ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి.

ఆధ్యాత్మికం

# పనిని పద్ధతిగా చేద్దాం !



**ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం** ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు. ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసు కుంటూ వెళ్లొచ్చు అని పిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం. మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు. ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి.

# పుస్తకాలకు అట్టలేస్తున్నారా ?

పిల్లలకు స్కూళ్లు ప్రారంభమవుతాయి. అన్నీ సమ కూర్చడం మొదలుపెట్టాలి కదూ ! వాటిల్లో పుస్తకాలు జాగ్రత్తగా ఉండటానికి వేసే అట్టలొకటి. చిన్నగానే కనిపిస్తుంది కానీ.. పూర్తయ్యేసరికి వెన్నునొప్పి ఖాయం. దాన్నీ సులువు చేస్తూ కొన్ని అమరికలొచ్చాయి. పుస్తకానికి సరిపోయేంత కవర్ తీసుకోవడం, మలవడానికి అనువుగా కత్తిరించుకోవడం, పిన్నులు కొట్టడం అబ్బబ్బా ఎంత పనో. ఇదంతా లేకుండా కేవలం ముడిచేస్తే సరిపోయేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే, రెడీ టూ యూజ్ బుక్ కవర్స్ తెచ్చుకోండి. పుస్తకాన్ని పెట్టి, మడిచి, పిన్నులు కొట్టుకుంటే చాలు.





కొన్నింటికి ఆ శ్రమ కూడా లేకుండా అతికించుకునే వీలూ ఉంది.

# ప్రపంచంలో ఒకే ఒక్కడు

## చరిత్ర సృష్టించిన కమ్మిన్స్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్ పేసర్, టెస్టు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ సరికొత్త రికార్డు సృష్టించాడు. టీ 20 ప్రపంచ కప్‌లో రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డుల కెక్కాడు. టీ 20 వరల్డ్‌కప్-2024లో భాగంగా కింగ్‌స్టాన్ వేదికగా ఆదివారం ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్ ఈ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. తొలుత 18వ ఓవర్ వేసిన కమ్మిన్స్ ఆఖరి బంతికి ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మళ్లీ 20 ఓవర్ వేసిన కమ్మిన్స్ వరుస బంతుల్లో కరీం జనత్, గుల్బాదిన్ నైబ్‌లను ఔట్ చేసి హ్యాక్రటిక్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు అంతకు ముందుకు ఇదే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్లఓనూ కమ్మిన్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దీంతో వరల్డ్ కప్ చరిత్రలోనే రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్న్ రికార్డు క్రియేట్ చేశాడు. అదే విధంగా మరికొన్ని రికార్డులను కూడా కమ్మిన్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ 20ల్లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ నిలిచాడు. ఇప్పటి వరకూ ఈ ఘనత ఎవరీ సాధ్యం కాలేదు. అంతర్జాతీయ టీ 20ల్లో రెండు సార్లు హ్యాట్రిక్ వికెట్టు పడగొటిట్న ఐదో బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డులకెక్కాడు. ఈ జాబితాలో లసిత్ మలింగ్ (శ్రీలంక), టిమ్ సౌతీ (న్యూజిలాండ్), మార్క్ పావ్లోనిక్ (సెర్బియా), వసీం అబ్బాస్ (మాల్టా), పట్ కమ్మిన్స్ (ఆస్టేలియా) ఉన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన సుమిత్ నగాల్



**ఢిల్లీ:** ఇండియా టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. మెన్స్ సింగిల్స్‌లో అతను బరిలోకి దిగనున్నాడు. గత ఏడాది కాలంగా మంచి ఫామ్‌తో వరుస విజయాలు సాధించిన నగాల్ ప్రపంచ ర్యాఇంకింగ్స్‌లో 71వ స్థానానికి ఎగబాకాడు. రెండు ఛాలెంజర్స్ టైటిల్స్ గెలవడంతో పాటు, ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించి రెండో రౌండ్ వరకూ చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో బోపన్న ప్రస్తుతం టాప్-10లో ఉండటంతో తన భాగస్వామిని ఎంచుకునే అవకాశం అతనికి కలిగింది. ఈ నెల ఆరంభంలో హీల్ బ్రోన్ ఛాలెంజర్ టోర్నీ నెగ్గి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫిషనల్స్ (ఏటీపి) సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ 71వ ర్యాంక్ సాధించడంతో పారిస్ బెర్త్ లభించింది. టోక్యో ఒలింపిక్స్‌లో ఆడిన నగాల్ రెండోసారి విశ్వ క్రీడల బరిలో నిలవనున్నాడు.

# భారత్ వరల్డ్ కప్ ట్రోఫీకి 11 యేళ్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్డ్ కప్ టోఫ్రీని దక్కించుకునేందుకు టీమిండియా పట్టుదలతో నిరీక్షిస్తూ ఉంది. చివరి సారిగా ఐసీసీ వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడి జూన్ 23వ తేదీ ఆదివారం నాటికి 11 ఏళ్లు పూర్తయింది. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించిన టీమిండియా 5వ ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆతర్వాత పలు వన్డే, టీ 20లు ఆడిన టీమిండయా 11 ఏళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ వెంట్లలో ఛాంపియన్‌గా నిలవలేకపోయింది. 2014 టీ 20 ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 వన్డే వరల్డ్ కప్ టోర్నీల్లో ఫైనల్ వరకూ చేరినప్పటికీ తుది పోరులో ఓడి రన్న రప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాగా ప్రస్తుత టీ 20 ప్రపంచ కప్-2024, షెడ్యూల్ 9లో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది. సూపర్-8లో తాగాజా బాంగ్లాదేశ్‌పై నెట్టి సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. ఈ టోర్నీలో సెమీస్ చేరడంతో పాటు, ట్రోఫీ కూడా సాధిస్తుందనే ఆశతో యావత్ భారత్ ఎదురు చూస్తోంది.

# వరల్డ్ కప్‌లో పెను సంచలనం

## ఆసిస్‌పై అఫ్ఘాన్ ఘన విజయం

## 21 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ పెను సంచలనం సృష్టించింది. సూపర్-8లో ఆస్ట్రేలియాపై హ్యాట్రిక్‌తో ఘన విజయం సాధించింది. దీంతో ఆఫ్ఘనిస్థాన్ వరల్డ్ కప్ సెమీస్ రేసులో నిలిచింది. కింగ్‌స్టన్ వేదికగా ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో గెలుపొంది సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకొంది. ఆఫ్ఘనిస్థాన్ నిర్దేశించిన 149 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో 19.2 ఓవర్లలో 127 పరుగులకే ఆస్ట్రేలియా ఆలౌట్‌తో కుప్పకూలింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ మినహా మిగిలిన బ్యాటర్లంతా ఘోరంగా విఫలమయ్యారు.

తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఒక్క పరుగు కూడా చేయకుండా వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 12 పరుగులతోనే ఆఫ్గన్ బౌలర్ నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఇక కాసేపటికే మరో ఓపెనర్ డేవిడ్ వర్నార్ 8 బంతుల్లో 3 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఈ సమయంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్ నిలబడ్డాడు. ఓ దశలో క్రీజులో మాక్స్‌వెల్ ఉన్నప్పుడు ఆస్ట్రేలియాదే విజయమని అంతా భావించారు. కానీ మరో ఎండ్‌లో అతడికి సహకారం అందించే బ్యాటర్లే కరవయ్యారు. మార్కస్ స్టొయినిస్ 17 బంతుల్లో 11 పరుగులు, టిమ్ డేవిడ్ 4 బంతుల్లో 2 పరులతో వెనువెంటనే ఔటయ్యారు.

ఇక గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఒంటరి పోరాటంతో 41 బంతుల్లో 59 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో ఒక్కడే రాణించాడు. అయితే 14.4 ఓవర్ల వద్ద మ్యాక్స్‌వెల్‌ను ఆఫ్గన్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ నైబ్ చేతిలో ఔటవడం వల్ల ఆఫ్ఘనిస్థాన్ ఆశలు చిగురించారు. ఇక మాథ్యూవేడ్ 7 బంతుల్లో 5 పరుగులు, పాట్ కమిన్స్ 9 బంతుల్లో 3 పరుగులు, అస్టన్ ఏగర్ 5 బంతులోన 2 పరుగులు, అజమ్ జంపా 7 బంతుల్లో 9 పరుగులతో ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ల చేతిలో వెలివియన్‌కు వెళ్లారు. ఆఫ్గన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ 4 వికెట్లతో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ 60 పరుగులు, ఇబ్రమీమ్ జర్దాన్ 51 పరుగులతో హాఫ్ సెంచరీలు కొట్టారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 15.5 ఓవర్లలో 118 పరుగులు జోడించారు. ఈ లెక్కన ఆఫ్గన్ స్కోర్ 170 పరుగులు దాటాల్సి ఉంది. కానీ చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు పుంజుకున్నారు. కమిన్స్ హ్యాట్రిక్‌తో ఆఫ్గన్‌ను దెబ్బకొట్టాడు. దీంతో 148 పరుగులకే పరిమితమైంది. కాగా సూపర్-8 తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన ఆఫ్ఘనిస్థాన్ ఈ మ్యాచ్‌తో సెమీ ఫైనల్ రేసులో నిలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఒకదాంట్లో ఓటమి, మరొకటి గెలుపుతో ఆఫ్గన్ 2 పాయింట్లతో ఉంది. ఇక బంగ్లాదేశ్ మ్యాచ్‌లో భారీ తేడాతో విజయం సాధించినా, భారత్‌పై ఆస్ట్రేలియా ఓడినా ఆఫ్ఘనిస్థాన్ సెమీస్‌కు దూసుకొచ్చింది. తాజా ఓటమితో ఆస్ట్రేలియా సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.






# వన్డేలో భారత్ క్లీన్ స్వీప్

## మూడో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విక్టరీ

## 3-0 ఆధిక్యంతో సిరీస్ కైవసం

## దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించిన టీమిండియా అమ్మాయిలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై రెచ్చిపోయి అదరగొట్టిన భారత మహిళా జట్టు మూడో వన్డేలో దక్షిణాఫ్రికాపై భారీ విజయం సాధించింది. దీంతో 3-0 ఆధిక్యంతో ఈ సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు వన్డేలలో క్లీన్ స్వీప్ చేసి దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించింది. బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో 40.4 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో హర్మన్ ప్రీత్ సేన గెలిచింది. సఫారీలు నిర్ధేశించిన 215 పరుగుల లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన 83 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా తన ఇన్నింగ్స్‌లో 48 బంతుల్లో 42 పరుగులు, 2 ఫోర్లు చేసి జట్టుకు మంచి స్కోరు అందించింది. అలాగే షఫాలీ వర్మ 39 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు, ప్రియా పుణాయ్ 40 బంతుల్లో 28 పరుగులు, జెమియా రెడ్రిగూస్ 31 బంతుల్లో 19 పరుగులు చేసి జట్టు స్కోరును భారీగా పెంచారు. చివరిగా రిచాఘోష్ 3 బంతుల్లోన 6 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో భారత్ 40.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబోంగా ఖాకా, తుమీ సెఖుఖునే, నోంకులులెకో మ్లాబా చెరో వికెట్ తమ ఖాతలో వేసుకున్నారు. టాస్ గెలిసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ బ్యాటింగ్ తీసుకుని జట్టుకు శుభారంభమిచ్చింది. భారత్ బౌలర్లను ఉతికేస్తూ తొలి వికెట్‌కు తజ్మిన్ 38 పరుగులతో కలిసి 101 పరుగులు జోడించింది. ఓపెనర్లు వొల్వార్డ్ 57 బంతుల్లో 61 పరుగులు,7 ఫోర్లు, తజ్మిన్ బ్రిట్స్ 66 బంతుల్లో 38 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. 20వ ఓవర్ ఆఖరి బంతికి ఈ జంటను అరుంధతీ విడదీసింది.

ఆ కాసేపటికే మరిజానే కాప్ 7 పరుగులతో సమన్వయ లోపంతో తజ్మిన్ రనౌట్ కావడంతో సఫారీ జట్టు స్కోరు నెమ్మదించింది. ఇదే సమయంలో దీప్తి శర్మ, పూజా వ్రస్తకర్‌లు వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు. ఒక దశలో 150 పరుగుల లోపు దక్షిణాఫ్రికా జట్టు ఆలౌట్ అవుతుందనిపించింది. భారత్ బౌలర్లు దీప్తి శర్మ 2/27, అరుంధతీరెడ్డి 2/36తో విజృంభణతో సఫారీలు చేతులెత్తేశారు. కానీ డె క్లెర్క్ 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, మ ఐకీ డి తరిడ్డర్ 31 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లతో క్రీజులో పాతుకుపోయి సింగిల్స్ తీస్తూ స్కోరు బోర్డును కదిలించారు. వీరిద్దరి పోరాటంతో దక్షిణాఫ్రికా టీమ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో ఈ చిట్కాలు..

**న్యూఢిల్లీ, జూన్ 23:** ఆన్‌లైన్ షాపింగ్ విధానం వచ్చాక ప్రజలందరూ చాలా సులభంగా, తొందరగా షాపింగ్ చేస్తున్నారు. ఇంటి దగ్గరే ఉండి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. దీని వల్ల సమయంతో పాటు డబ్బులు కూడా ఆదా అవుతున్నాయి. ఒకేసారి అనేక వస్తువులను పరిశీలించి, ధరల వివరాలు తెలుసుకుని తమకు నచ్చిన దానిని ఎంచుకునే సౌలభ్యం కూడా దీనిలో లభిస్తుంది. గతంలో షాపింగ్ చేయాలంటే పెద్ద పనిలా ఉండేది. ఏ వస్తువులను కొనుగోలు చేయాలో ముందు నిర్ణయించుకోవాలి. అవి దొరికే దుకాణాల వద్దకు



వెళ్లాలి. బస్సులు, లేదా ఆటోలలో అక్కడకు వెళ్లి కొనుగోలు చేయాలి. వాటిని మళ్లీ మన ఇంటికి తీసుకురావాలి. ఈ విధానంలో డబ్బులు కూడా ఎక్కువగా ఖర్చు అయ్యేవి. ఆన్‌లైన్ షాపింగ్ వల్ల అనేక లాభాలు ఉన్నప్పటికీ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. స్కామ్‌లు, మోసపూరిత కార్యకలాపాల నుంచి రక్షించుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. సైబర్ నేరగాళ్ల తరచూ ఇ-కామర్స్ ప్లాట్‌ఫాంలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, మన వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని దొంగిలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురి కాకుండా ఉండేందుకు వినియోగదారులకు కొన్ని సూచనలు.. విశ్వసనీయ వెబ్‌సైట్లలోనే ఆన్‌లైన్‌లో వస్తువులను కొనుగోలు చేయాలి. ప్రధాన రిటైలర్లు, ప్రముఖ బ్రాండ్లు తమ ఖాతాదారుల సమాచారాన్ని రక్షించడానికి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటాయి. మీరు మీ బ్యాంకు ఖాతాలన్నింటికీ ఒకే పాస్ వర్డ్ పెట్టుకోకూడదు. దానివల్ల అనేక నష్టాలు జరుగుతాయి. స్కామర్ మీ పాస్ వర్డ్‌ను హ్యాక్ చేస్తే మొత్తం ఖాతాలన్నీ హ్యాక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఆన్‌లైన్ ఖాతాకు ప్రత్యేక పాస్ వర్డ్ సెట్ చేసుకోండి. ఇ-కామర్స్ దుకాణాలు వస్తువుల కొనుగోలు చేయడానికి ఖాతాను తెరవమని మిమ్మల్ని ప్రోత్సహించడం సర్వ సాధారణం. దీని వల్ల మీ కొనుగోళ్ల సులభతర మవుతాయి. అయితే దానిలో మీ వ్యక్తిగత సమాచారం ఉన్నందున డేటా ఉల్లంఘనలకు సంబంధించిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైనప్పుడల్లా గెస్ట్‌గా షాపింగ్ చేయండి. సాధారణంగా ఓటిపిలు మీ ఫోన్‌కు ఎస్ఎంఎస్ రూపంలో లేదా ఇ-మెయిల్‌కు వస్తుంటాయి. వాటిని ఎవ్వరితోనూ షేర్ చేసుకో కూడదు. వాటిని బయటవారికి చెప్పడం వల్ల మీకు నష్టం జరిగే అవకాశంఉంది. ఉచితంగా లభించే వైఫైను వాడుకోవడం వల్ల మీ వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఉంది. మీ ఆన్‌లైన్ ఖాతాల లాగిన్‌లు, క్రెడిట్ కార్డు వంటి సమాచారం కోసం కొన్ని మోసపూరిత ఇమెయిల్‌లు, వెబ్‌సైట్‌లు ప్రయత్నిస్తాయి. లింక్‌లపై క్లిక్ చేయాలని, వ్యక్తిగత సమాచారం కావాలని అడుగుతాయి. వీటితో జాగ్రత్తగా ఉండాలి.

# బీమా పాలసీని మధ్యలో వదిలేస్తే..

**ముంబై, జూన్ 23:** భవిష్యత్తు అవసరాలు, అనుకోని ఆపద వచ్చినప్పుడు అండగాఉండడం కోసం ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీలు తీసుకుంటారు. వీటికి ప్రతినెలా, అర్థ సంవత్సరం, యేడాదికి ఒకసారి ప్రీమియం చెల్లిస్తూ ఉంటారు. పాలసీలు నిర్ణీత కాలానికి మెచ్యూర్‌అవుతాయి. అప్పుడు మనకు వడ్డీతోసహా మొత్తం అందుతుంది. సాధారణంగా ప్రతిఒక్కరూ ఉద్యోగం నుంచి రిటైర్ అయ్యే సమయానికి పాలసీసొమ్ము చేతికి వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుంటారు. పాలసీని నిర్ణీత కాలానికన్నా ముందుగానే వెనకకు ఇచ్చేయడాన్ని సరెండర్ చేయడం అంటారు. ఆ పాలసీ వల్ల లాభాలు, ప్రయోజనం లేదనుకున్నప్పుడు, మరే ఇతర కారణాల వల్లనైనా కొందరు నిలిపివేస్తారు. అప్పుడు పాలసీని బీమా కంపెనీకి సరెండర్ చేస్తారు. ఉద్యోగం పోయినప్పుడు, ప్రీమియం చెల్లించలేని పరిస్థితి ఎదురైనప్పుడు కూడా సరెండర్ చేస్తూ ఉంటారు. ఇలా మధ్యలో సరెండర్ చేసిన పాలసీదారులకు బీమా కంపెనీ అందించే మొత్తాన్నే సరెండర్ వాల్యూ అంటారు. దీనికి అనేక నిబంధనలు ఉంటాయి.ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్



ఇండియా (ఐఆర్‌డిఎఐ) జీవిత బీమా పాలసీదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. బీమాపాలసీని సరెండర్ చేసినా పాలసీదారుడికి డబ్బు తిరిగివచ్చేలా చర్యలు తీసుకుంది. ఇందుకోసం నిబంధనలను మార్చింది. సరెండర్ విలువ అధికంగా వచ్చేలా చర్యలు తీసుకుంది. గతలో ఐదేళ్లలోపు పాలసీ నుంచి బయటకు వెళ్లేవారికి ఎక్కువ డబ్బులు వచ్చేవి కాదు. అలాగే మొదటి సంవత్సరంలో మానేసే వారికి వాపసు పొందే అవకాశం లభించేది కాదు. పాలసీదారులకు మేలు జరిగేలా ఐఆర్‌డిఎఐ నిబంధనలను మార్పుచేసింది. అనేక చర్చలు, ప్రతిపాదనల తర్వాత ఎండోమెంట్ పాలసీల కోసం అధిక ప్రత్యేక సరెండర్ విలువను నిర్ణయించింది. పాలసీ నుంచి ముందుగానే నిష్క్రమించే వారికి లభించే మొత్తాన్నే ప్రత్యేక సరెండర్ విలువ అంటారు. దీనిని లెక్కించడానికి పెయిడ్ అప్ విలువలు ఫార్ములా ఉపయోగిస్తారు. చెల్లించిన ప్రీమియాల సంఖ్యను హామీ మొత్తంతో గుణిస్తారు. చెల్లించాల్సిన మొత్తం ప్రీమియాల సంఖ్యతో భాగిస్తారు. కొత్త నిబంధనలతో పాలసీదారులకు ఎంతో మేలు జరుగుతుంది. పాలసీని యేడాదిలోనే సరెండర్ చేసినా మీరు కట్టిన ప్రీమియాలలో కొంత మొత్తం తిరిగి వస్తుంది.

## వాణిజ్యం

# పెరుగుతున్న కస్టమ్స్ మోసాలు

**ముంబై, జూన్ 23:** భారతదేశంలో ఇటీవలి కాలంలో ప్రజలను మోసగించేందుకు మోసగాళ్ల సరికొత్త దారులను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా ఏదైనా అవసరం తో ఇతరులకు పార్శిల్స్ చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటీవలి కాలంలో కస్టమ్స్ పేరుతో ఫోన్ చేసేమోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ కస్టమ్స్ పేరుతో మోసం చేసే మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్(సిబిఐసి) కోరింది. ఈ మేరకు ఇటీవల సిబిఐసి ఓ ప్రకటక విడుదల చేసింది. భారతీయ కస్ట మర్స్ అధికారులుగా నటిస్తూ ప్రజల డబ్బును కొట్టేస్తున్నారని ఇటీవల కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చాయని కూడా తెలిపింది. కాబట్టి ఈ మోసాలను అరికట్టేం దుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని వివరిం చింది. ఈ నేపథ్యంలో కస్టమ్స్ పేరుతో చేసే మోసాల గురించి తెలుసుకుందాం. కస్టమ్స్ పేరుతో జరిగే మోసాలు ప్రధానంగా ఫోన్ కాల్‌లు లేదా ఎస్ఎంఎస్ వంటి డిజిటల్ మార్గాలను ఉపయోగించి జరుగుతాయి. ముఖ్యంగా మోసగాళ్ల కాల్ చేసి మీ పార్శిల్‌లో నిషేధిత వస్తువులు గుర్తించామని, ఈ తప్పుకు చట్టప్రకారం పడే శిక్షలను వివరిస్తూ భయపెడతారు. వీటి నుంచి తప్పించుకునేందుకు డబ్బు డిపాజిట్ చేయాలని మన ఖాతానుంచి సొమ్ము తస్కరిస్తూ ఉంటారు. ఈ మోసాలను అరికట్టేందుకు ప్రజల అవగాహన చాలా ముఖ్యమని సిబిఐసి ఒక మల్టీ మోడల్ అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మోసగాళ్ల ముఖ్యంగా కొరియర్ అధికారులు, సిబ్బందిగా నటిస్తూ మోసగాళ్ల కాల్‌లు, టెక్స్ట్ మెసేజ్‌లు లేదా ఇ-మెయిల్‌ల ద్వారా మోసానికి తెరలేపుతారు. ఆ తర్వాత ఈ మోసగాళ్ల కస్టమ్స్, సిబిఐ అధికారులుగా నటించి విదేశాల నుంచి వచ్చిన ప్యాకేజీలు, బహుమతుల కోసం కస్టమ్స్ డ్యూటీ, క్లియరెన్స్ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తారు. ముఖ్యంగా చెల్లింపులు చేయకపోతే కొరియర్ రిటర్న్ వెళ్లిపోతుందని, ఒక్కోసారి ఫైన్స్



చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటారు. చట్ట విరుద్ధమైన కంటెంట్‌లు లేదా కస్టమ్స్ నిబంధనల ఉల్లంఘనల కారణంగా తమ ప్యాకేజీని కస్టమ్స్ స్వాధీనం చేసుకున్నట్లు బాధితులు నమ్మి చెల్లింపులు చేస్తారు. మనభయమే పెట్టుబడిగా మోసగాళ్లు రెచ్చిపోతారు. ముఖ్యంగా చెల్లింపులు సిబిఐసి నేరుగా అడగదనే విషయంలో గమనించాలని అధికారులు కోరుతున్నారు. ప్రజల అవగాహన కల్పించుకుంటే మోసగాళ్లకు చెక్ పెట్టవచ్చని నిపుణులు వివరిస్తున్నారు.

# సునామీ సృష్టించిన లార్జ్ క్యాప్

**ముంబై, జూన్ 23:** మారుతున్న కాలానికి అనుగుణంగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. అందుబాటులో ఉన్న ఇతర ఇన్వెస్ట్‌మెంట్ మార్గాలతో పోలిస్తే వీటిలో రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, రిటర్న్లు కూడా భారీగా ఉండడంతో పెట్టుబడిదారులు అటువైపు దృష్టి సాధిస్తున్నారు. పలు మ్యూచువల్ ఫండ్స్ గత ఐదేళ్లలో సృష్టించిన సంపద చూస్తే ఎందుకు అందరూ వాటిలో ఇన్వెస్ట్ చేయడానికి ఆరాటపడుతున్నారో ఇట్టే అర్థం అవుతుంది. మ్యూచువల్ ఫండ్లలో ప్రధానంగా ఉండే లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్స్‌లో కాలానుగుణంగా పెట్టుబడులు పెట్టి భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే స్మాల్‌క్యాప్ బెస్ట్ ఫండ్స్‌లో వాలటాలిటీ ఎక్కువ ఉంటుండగా, రిటర్న్లు కూడా ఓ రేంజ్‌లో ఉన్నాయి. అయితే సేఫ్ ప్లేయర్స్‌కి మాత్రం లార్జ్‌క్యాప్‌ఫండ్స్ తిరిగిలేనివని చెప్పాలి. ఎందుకంటే వాటికి స్థిరత్వం ఎక్కువ. మార్కెట్లలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకుని మంచి రిటర్న్లు ఇచ్చే సత్తా వాటికుంది. గత 10యేళ్లలో టాప్ 5 లార్జ్ క్యాప్ ఫండ్స్ 20శాతానికిపైగా రిటర్న్లు ఇచ్చాయి. వాటిలో క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ ముందు వరుసలో ఉంది.



20శాతానికిపైగా బాహుబలి రిటర్న్లతో మతి పోగొట్టింది. ఇక తర్వాత స్థానంలో నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఇది 17శాతం సంపద వృద్ధితో పాటు 382శాతం అబ్సల్యూట్ రిటర్న్లు డెలివరీ చేసింది. అదే కంపెనీకి చెందిన మరో ఫండ్ నిప్పాన్ ఇండియా ఇటిఎఫ్ నిఫ్టీ నెక్స్ట్ 50బీస్ కూడా 17శాతం రిటర్న్లు జనరేట్ చేసింది.

# కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలివే!

**ముంబై, జూన్ 23:** నెలవారీ వేతనం ఇఎంఐలు, ఇంటి ఖర్చులు, ఇతర పెట్టుబడులు, పొదుపు ఇలా బ్యాంకులో జమైనా కొద్దిరోజులకే ఇట్టే ఖర్చయి పోతోంది. నెలాఖరు వరకు చాలా మంది చేతిలో డబ్బులేని పరిస్థితి ఏర్పడుతోంది. దాంతో క్రెడిట్ కార్డులకు ఆదరణ పెరుగుతోంది. ఒకప్పటిలా కాకుండా బ్యాంకులు కూడా వీటిని సులువుగా జారీ చేస్తున్నాయి. క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్స్, డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు ఉండడంతో వీటిని వినియోగించే వారి సంఖ్య ఎక్కువవుతోంది. ఈ క్రమంలో ఆర్థిక సంస్థలు తమ వ్యాపారానినఏన పెంచుకోవడానికి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, టాటా వంటి కొన్ని కార్పొరేట్ సంస్థలతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. వినియోగదారుల అవసరాలు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా కంపెనీలు తమ వ్యాపారాన్ని పెంచుకునేలా ఆర్థిక సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రత్యేకంగా కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. నిర్దిష్ట బ్రాండ్లు, వ్యాపారాలు, రిటైలర్లు, సర్వీస్




ప్రొవైడర్ల వంటి వాటితో అనుబంధంగా వీటిని ఇస్తున్నారు. అయితే ఈ కార్డుల ద్వారా సాధారణ క్రెడిట్ కార్డుల కంటే అదనపు ప్రయోజనాలు చేకూరుతాయి. ఇవి తమ అనుబంధ బ్రాండ్‌లతో చేసిన లావాదేవీల ఇఎంఐలపై తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ ఫీజు రాయితీ వంటి ప్రయోజనాలు కల్పిస్తాయి. కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఉపయోగించి లావాదేవీలు చేసేవారు నిబంధనల ప్రకారంటార్గెట్ చేరుకుంటే వార్షిక రుసుము మినహాయింపు పొందవచ్చు. ప్రతి లావాదేవీల రివార్డు పాయింట్లు అందుతాయి. కార్డు ఇస్తున్న సంస్థలు సూచించిన మర్చంట్స్ నుంచి నో-కాస్ట్ ఇఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేస్తే తక్కువ వడ్డీకి రుణాన్ని పొందవచ్చు. కొత్తగా ఈ కార్డులను తీసుకున్న వారికి వెల్‌కమ్ ఆఫర్ కింద షాపింగ్ కూపన్లు, డిస్కౌంట్లు ఉంటాయి. కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఎంచుకునే ముందు దేనిపై ఎక్కువగా డబ్బులు ఖర్చు పెడుతున్నారో తెలుసుకోవాలి. ఒకవేళ నిత్యం ఫ్లిప్‌కార్ట్‌లో ఎక్కువగా షాపింగ్ చేస్తే దానికి అనుబంధంగా ఉన్న సంస్థ కార్డును ఎంచుకోవాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.